# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 17 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 219 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:29 AM , సూర్యాస్తమయం : 05:54 PM. దిన ఆనందాది యోగము : ముసల యోగము, ఫలితము: దుఃఖదాయకమైనది.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నెహ్రూ లేఖలను మాకు అప్పగించండి

రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి): భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రాసిన లేఖల విషయంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ రాసింది. నెహ్రూ రాసిన లేఖలను తిరిగి

మిగతా1 2లో..

## జై శ్రీరామ్ నినాదాలు చేయడం ఎలా నేరపూరిత చర్య?

మసీదు లోపల నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారు?

ఫిర్యాదుదారున్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి): జై శ్రీరామ్ నినాదాలు చేయడం నేరపూరిత చర్య ఎలా అవుతుందని సుప్రీంకోర్టు సోమవారం ప్రశ్నించింది. మసీదు లోపల నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు

మిగతా 2లో..

# కుంటుపడ్డ అభివృద్ధి



## కాంగ్రెస్ నిర్లక్ష్యంతో కుంటుపడుతున్న గ్రామాలు, పట్టణాలు

- బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు, పట్టణాల అభివృద్ధి
- అభివృద్ధికి కోట్లాది రూపాయలు కేటాయింపు
- కాంగ్రెస్ పాలనలో ఒక్కరూపాయి కూడా ఇవ్వడం లేదు
- చిన్నచిన్న బిల్లులు చెల్లించటానికి కూడా కాంగ్రెస్ పేచీ
- మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- పంచాయితీపై వాడీవేడిగా చర్చ
- ప్రభుత్వం తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్
- బకాయిల రాష్ట్ర సమితి అంటూ సీతక్క కౌంటర్

హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ పాలనలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చామని మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు అన్నారు. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వడం లేదని విమర్శించారు. గ్రామపంచాయతీలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడంతో తెలంగాణ పల్లెలకు పోతే చికన్ గున్యా వంటి వ్యాధులు వస్తాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థాయికి పరిస్థితి వెళ్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనినిబట్టి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు తెలిసిపోతున్నదని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో భాగంగా

మిగతా 2లో..

## బీఏసీ లేకుండానే 2 బిల్లులు

- ఎన్ని రోజులు సభ నడుపుతారో స్పష్టతలేదు
- సభ కనీసం 15 రోజులు నడపాలి
- అసెంబ్లీలో ప్రభుత్వ ఆంక్షలపై హరీశ్‌రావు మండిపాటు
- శాసనసభలో విపక్ష సభ్యుల నినాదాలు
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డుల ప్రదర్శన
- సభా మర్యాదలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు
- ఆవేదన వ్యక్తం చేసిన శాసనసభ స్పీకర్
- సభా సంప్రదాయాలను విపక్షసభ్యులు పట్టించుకోవట్లేదు
- బీఆర్ఎస్ తీరును ఖండించిన మంత్రులు
- ఎలాంటి నిర్ణయాలు లేకుండానే ముగిసిన బీఏసీ సమావేశం
- 21వరకు అసెంబ్లీ సమావేశాలు
- బిఎంసిలో శాసనసభ స్పీకర్ నిర్ణయం
- బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం వాకౌట్



హైదరాబాద్,డిసెంబర్16(ప్రజాజ్యోతి): హరీశ్ రావు ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. బీఏసీ లేకుండానే 2 బిల్లులు ప్రవేశపెట్టి, చర్చ పెట్టడం సంప్రదాయ విరుద్ధమని, కనీసం బీఏసీ మీటింగ్ లో ఎన్ని రోజులు సభ నడుపుతారో కూడా స్పష్టంగా చెప్పడం లేదన్నారు. సభ కనీసం 15 రోజులు నడపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం మాత్రం 3, 4 రోజులు సభ నడుపుతామని చెబుతోందని ఇలా అయితే ప్రజా సమస్యలపై చర్చ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రభుత్వ ఆంక్షలపై కూడా హరీశ్ రావు మండి పడ్డారు. తొలిరోజు టీ షర్టులతో వస్తే ఎందుకు ఆపారని మీటింగ్‌లో నిలదీశామని

మిగతా 2లో..



## జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు

ఉద్యోగాల ఖాళీలు టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలు

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి): తెలంగాణలో ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు జాబ్ కేలండర్ ఆధారంగా ఉంటాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉద్యోగాల ఖాళీలు అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలను నిర్వహిస్తామన్నారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా పారదర్శకంగా పరీక్షల నిర్వహణ చేపడుతున్నామని తెలిపారు. శాసన మండలిలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల భర్తీ కోసమే జాబ్ క్యాలెండర్ ప్రకటించామని దశలవారీగా భర్తీ చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియామకాలు చేపడతామన్నారు. కాగా, 'అదిగో జాబ్ క్యాలెండర్.. ఇదిగో

మిగతా 2లో..

## కొత్తగా 10లక్షల రేషన్ కార్డులు

31 లక్షల మందికి ప్రయోజనం

శాసన మండలిలో మంత్రి ఉత్తమ్ ప్రకటన



హైదరాబాద్,డిసెంబర్16(ప్రజాజ్యోతి): ప్రభుత్వ అంచనా ప్రకారం.. కొత్తగా పది లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉండవచ్చని.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల మంజూరికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను కుడా ఆధారం చేసుకుంటామన్నారు. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీతో.. ప్రభుత్వంపై అదనంగా రూ.956 కోట్ల భారం పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను జారీ చెయ్యబోతున్నట్లు ఉత్తమ్ వెల్లడించారు ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు.. మీ సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేళ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం నియమించారని చెప్పారు.

మిగతా 2లో..

## రాజ్యాంగ పరిక్షణకు తీసుకున్న చర్యలేవీ?

నెహ్రూను విమర్శించడం ఎంతవరకు సబబు

రాజ్యసభలో చర్చలో ఏకిపారేసిన మల్లిఖార్జున ఖర్గే



న్యూఢిల్లీ,డిసెంబర్16(ప్రజాజ్యోతి): రాజ్యసభలో రాజ్యాంగంపై వాడీవేడి చర్చ కొనసాగింది. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై విమర్శలు చేసిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, భాజపాపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విరుచుకుపడ్డారు. నిర్మలా సీతారామన్ జేఎన్‌యూ నుంచి పట్టభద్రురాలు, ఆర్థిక నిపుణురాలు కావొచ్చు గానీ.. ఆమె చర్యలు మాత్రం బాగాలేవంటూ విమర్శించారు. 'భాజపా విభజన సూత్రాన్ని నమ్ముతోంది. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం కావాలి. భాజపా పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. నెహ్రూ, ఇందిరాగాంధీలను భాజపా కించపరుస్తోంది. దేశం కోసం భాజపా ఎప్పుడూ పోరాటం చేయలేదు. అలాంటి వ్యక్తులు నెహ్రూ గురించి మాట్లాడటం విడ్డూరం. రాజ్యాంగానికి భాజపా అనుకూలమా? వ్యతిరేకమా? ప్రాథమిక సమస్యల పరిష్కారానికి భాజపాకు ఆసక్తిలేదు అంటూ విమర్శలు చేశారు.. జాతీయ జెండా, రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించని వారు.. రాజ్యాంగంపై

మిగతా 12లో..

## మార్చి 5నుంచి ఇంటర్ పరీక్షలు

ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్

తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,డిసెంబర్16 (ప్రజాజ్యోతి): తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది మార్చి 5 నుంచి 25 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. జనవరి 29న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష, 30న పర్యావరణ పరీక్ష జరగనుంది. ఇంగ్లీష్ ప్రాక్టికల్

మిగతా 12లో..

## నేడు లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

సభలో ప్రవేశపెట్టనున్న న్యాయశాఖ మంత్రి

అనంతరం జెపిసికి పంపేందుకు సిద్ధం

దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. వాస్తవానికి రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల సవరణ బిల్లును సోమవారం సభలో ప్రవేశ పెట్టనున్నట్లు ముందుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా రివైజ్ చేసిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో వీటిని తొలగించారు. లోక్‌సభ కార్యదర్శి విడుదల చేసిన రివైజ్డ్ జాబితాలో సోమవారం ఈ రెండు బిల్లులకు సంబంధించిన అజెండాను పెట్టలేదు. దీంతో ఈ బిల్లులు నేడు సభ ముందుకు రాలేదు. మంగళవారం ఈ బిల్లులు లోక్‌షభ ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది.

న్యూఢిల్లీ,డిసెంబర్16(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను

మిగతా 12లో..



## హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు



## గతంల ఎన్నడూ లేనంతగా 7.1 డిగ్రీలుగా నమోదు

హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం 10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శ్‌నగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్

మిగతా 12లో..

## పురిటినొప్పులతో గ్రూప్-2 పరీక్ష

గర్భిణికి అండగా అధికార యంత్రాంగం

నాగర్‌కర్నూల్,డిసెంబర్16 (ప్రజాజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. పురిటి నొప్పులతోనే ఓ అభ్యర్థి గ్రూప్-2

మిగతా 12లో..



# సంపాదకీయం

## రక్షణ కవచం నిర్లక్ష్యం ఫలితం

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రయాణం ప్రమాదకరమైనదిగా మారింది. ఇటీవల కాలంలో పెరుగుతున్న ఘటనలు ..మన ముందున్న లెక్కలు ఈ విషయం చెబుతున్నాయి. ముఖ్యంగా టూవీలర్ ప్రమాదలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారు కూడా ద్విచక్ర వాహనదారులే అధికం. దీనికి వారి నిర్లక్ష్యం కూడా కారణమవుతోంది. బైక్ నడపడంలో తాము నేర్పరులమని, హెల్మెట్ అవసరం లేదని, ఇది శిరోభారమని భావించేవారు మనలో చాలా మందే ఉన్నారు. హెల్మెట్ భారం కాదు అది ఒక రక్షణ కవచం. యువత బైక్ ఎక్కితే చాలు రయ్ రయ్ మని దూసుకుపోతుంటారు. మితిమీరిన వేగం, మద్యం మత్తులో నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం పరిపాటిగా మారింది. ఇటీవల యువత సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌రూట్, ఓవర్‌టేక్ చేయడం, నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలు తీసుకుంటున్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న సంఘటనలు ఇటీవల ఎక్కువయ్యాయి. శరీరానికి తలకాయ ప్రధానం, ఇంద్రియాలలో నైనం ప్రధానం, షడ్రుచులలో ఉప్పు ప్రధానం, నదులకు నీరు ప్రధానం' అని సుభాషిత రత్నావళి చెబుతుంది. కానీ, శిరస్సుకు శిరస్త్రాణం ప్రధానం అని జీవితం చెబుతుంది. ఉరుకుల పరుగుల జీవితంలో వేగానికున్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. హెల్మెట్ లేకపోతే ఏమౌతుందిలే అన్న చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది యువకులు ప్రాణాలను కోల్పోతున్నారు. దేశంలో ఏడాదికి సగటున 1.78లక్షల మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, అందులో 60మంది 18నుంచి 34 ఏళ్లలోపు వారేనని సాక్షాత్తూ కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల లోక్‌సభలో వెల్లడించారు. దేశంలో ప్రతి గంటకూ దాదాపు 53 ప్రమాదాలు, 19 మరణాలు జరుగుతున్నాయి. దీనిలో 45శాతం ద్విచక్ర వాహన ప్రమాదాలే. దేశంలో ప్రస్తుతం యువ జనాభా ఎక్కువగా వుంది. అయితే, ప్రస్తుతం 15 ఏళ్ల లోపు వున్న బాలల శాతం 2036 నాటికి గణనీయంగా తగ్గనుందని 'భారతదేశంలో మహిళలు-పురుషులు 2023' నివేదిక వెల్లడిస్తోంది. దీనికంటే ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ద్విచక్ర వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారిలో ఎక్కువమంది యువతే కావడం. తెలుగు రాష్ట్రాలలో హెల్మెట్ ధరించకుండా బైక్‌లు నడుపేవారి సంఖ్య అధికంగా ఉంది. హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని ఎ.పి హైకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. తాజాగా 'హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నా యని, గత జూన్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఏపీలో 667 మంది చనిపోయారని' తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హెల్మెట్ వినియోగించేలా చేయడంలో పోలీసులు కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే అంతమంది చనిపోయారని, పోలీసుల అలసత్వం వల్లే ఈ పరిస్థితి నెలకొందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఒక పరిమితి వరకే బండి వేగం మన చేతుల్లో వుంటుంది. ఆ పరిమితి దాటితే ఆ వేగాన్ని కంట్రోల్ చేయడం కష్టం. వేగాన్ని నియంత్రించుకోలేకపోతే అది ప్రమాదానికి దారితీస్తుంది. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ పెట్టుకోవాలని 'మోటారు వాహనాల చట్టం 1998లోని 129, 177 సెక్షన్లు చెబుతున్నాయి. దీని ప్రకారం జరిమానా విధించడమే కాదు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశం కూడా వుంటుంది. మనం ప్రయాణించే రోడ్డు రేస్ ట్రాక్ కాదు. వాహనం ఎక్కగానే రేసింగ్ మూడ్‌లోకి వెళ్లిపోవడం వల్ల కోరి ప్రమాదాన్ని తెచ్చుకోవడమే అవుతుంది. టైర్లు, బ్రేకులు, బైక్ కండిషన్ పట్ల శ్రద్ధ పెట్టాలి. చాలావరకు రోడ్డు ప్రమాదాలు, టైర్లు, బ్రేకులు విఫలమవడం వల్లనే జరుగుతాయి. హెల్మెట్ ధరిస్తే? ప్రాణాలు కోల్పోకుండా కనీసం గాయాలతోనైనా బయటపడే అవకాశం వుంటుంది. హెల్మెట్లు ప్రమాదాలలో మరణాన్ని నివారించగలవు, నిరోధించగలవు. అయితే, అది మాత్రమే చాలదు. బైక్ నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మీకే కాదు, తోటి ప్రయాణీకులకు కూడా ప్రమాదమే నన్న విషయం గుర్తించాలి.

# జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు

మొదటిపేజీ తరువాయి..

జాబ్ క్యాలెండర్' అంటూ నిరుద్యోగులను ఊరించిన రేవంత్‌రెడ్డి సర్కారు, ఈ ఏడాది ఆగస్టు 3న గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఖాళీల వివరాల్లేని.. నోటిఫికేషన్, పరీక్షల తేదీల్లేని జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఉసూరుమనిపించింది. జాబ్ క్యాలెండర్‌లో మొత్తం 20 రకాల షెడ్యూళ్లను ప్రకటించగా వీటిలో అర్హత పరీక్ష అయిన టెట్ రెండు సార్లు ఉన్నది. మిగతా 18లో గ్రూప్-1, 2, 3 నోటిఫికేషన్లు గతంలో జారీ అయినవే కావడం గమనార్హం. పరీక్షలు మాత్రమే నిర్వహించాల్సి ఉన్న వీటిని కూడా కొత్త జాబ్ క్యాలెండర్‌లో ప్రకటించి కాంగ్రెస్ సర్కారు తన ఖాతాలో వేసుకున్నది. యూపీఎస్సీ ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తుంది. నోటిఫికేషన్ తేదీ, దరఖాస్తు గడువు, రాత పరీక్ష తేదీ లాంటి పూర్తి వివరాలు అందులో



పొందుపరుస్తుంది. కానీ రేవంత్ సర్కారు ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో ఇవేవీ లేవు. కేవలం ఫలానా నెలలో నోటిఫికేషన్ ఇస్తాం.. ఫలానా నెలలో పరీక్ష నిర్వహిస్తామన్న వివరాలు మాత్రమే ప్రకటించారు. గత పదేళ్లుగా యువత ఉద్యోగ నియామకాలు లేకపోవడంతో అసంతృప్తితో ఉన్నారని భట్టి విమర్శించారు. ఉద్యోగాల కోసం యువత ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు ఉద్యోగాల కోసం ఈ ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని.. నిరుద్యోగ యువత ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడేలా చూడడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే 55 నుంచి 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. గత పాలకులు గత పదేళ్లలో ఒక్క గ్రూప్-%×% పరీక్ష కూడా నిర్వహించలేకపోయారని విక్రమార్క విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయ పోస్టులను కూడా భర్తీ చేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చాక పాత, కొత్త ఖాళీలను కలిపి గ్రూప్-%×% నోటిఫికేషన్ విడుదల చేశామని వివరించారు. ఈ పరీక్షలను ఆపాలని కొంతమంది కోర్టుకు వెళ్లారని.. హామీ ఇచ్చినట్లుగానే 563 పోస్టులకు పరీక్ష నిర్వహించామని స్పష్టం చేశారు. 11 వేల 62 ఖాళీలతో డీఎస్సీ నిర్వహించామని, 10 వేల 600 మందికి నియామక పత్రాలు ఇచ్చామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఉద్యోగ నియామక పరీక్షలన్నీ పారదర్శకంగా జరిగాయని, ప్రశ్నాపత్రం లీక్ కాలేదని, ఖాళీలను భర్తీ చేస్తున్నామని వివరించారు.

ఉద్యోగ క్యాలెండర్ ప్రకారం ఖాళీ పోస్టులను దశలవారీగా భర్తీ చేస్తామని చెప్పారు. ఉర్దూ మాధ్యమంలో బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి డీ-రిజర్వేషన్ విధానాన్ని పరిశీలించాలని కొంతమంది సభ్యులు తనను కోరారని.. కానీ అది సాధ్యం కాలేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. 'అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై బీఏసీలో స్పష్టత లేదు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి. 27 అంశాలపై చర్చ జరగాలని స్పీకర్‌కు అందించాం. రైతు సమస్యలపై సభలో పూర్తిస్థాయి చర్చ జరగాలి. చర్చ జరిగేవరకు వదిలిపెట్టేది లేదు' అని పాయల్ శంకర్ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ నిబంధనల మేరకే బీఏసీ జరిగింది.. ఎన్ని రోజులు సభ జరపాలన్నది స్పీకర్ నిర్ణయం తీసుకుంటారు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# కుంటుపడ్డ అభివృద్ధి



మొదటిపేజీ తరువాయి..

సర్పంచులకు పెండింగ్ బిల్లులపై హరీశ్‌రావు ప్రశ్నలేవనెత్తారు. దీనికిగాను మంత్రి సీతక్క సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బిల్లులు రూ.691 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. దీనిపై హరీశ్‌రావు మాట్లాడుతూ.. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు, కానీ చిన్న కాంట్రాక్టర్లకు సంవత్సరకాలం నుంచి 691 కోట్లు నిధులు ఇవ్వకుండా సర్పంచులు, ఎంపీటీసీలను ప్రభుత్వం గోస పెడుతున్నదని విమర్శించారు. చివరికి వారు గవర్నర్, మంత్రులను కలిసి మొరపెట్టుకున్నారని అయినా లాభం లేదని చలో అసెంబ్లీకి పిలుపునిస్తే వారిని అరెస్టు చేస్తున్నారని చెప్పారు. 'బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ పల్లెలు అద్భుతంగా కేసీఆర్ నాయకత్వంలో తీర్చిదిద్దబడ్డాయి. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చాం. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వకపోవడంతో ఈ సమస్య వచ్చింది. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీయల అవార్డులను ప్రకటిస్తే వాటిలో టాప్ 20లో 19 తెలంగాణ గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ ఘనత కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఆ రకంగా పల్లెలలను చేశాం. ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టరు, ట్యాంకరు, ట్రాలీ, నర్సరీ, డంప్‌యార్డ్, వైకుంఠధామం పెట్టి తెలంగాణ పల్లెలను దేశానికి ఆదర్శంగా నిలిపాం. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్ఎఫ్‌సీ నిధులు విడుదల కావడం లేదు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈజీఎస్ నిధులు, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను దారిమళ్లించారు. జీపీ జనరల్ ఫండ్స్.. వాళ్ల డబ్బులు వాళు ఖర్చుపెట్టుకోవడానికి ఆర్థికశాఖ క్లియరెన్స్ ఇవ్వకపోవడంతో చెక్కులు పాసవకపోవడంతో నేడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. అప్పులు చేసి, బంగారం కుదవపెట్టి పనిచేస్తే బిల్లులు ఇవ్వరా?.ఒక్క నవంబర్ నెలలో బడా కాంట్రాక్టర్లకు రూ.1200 కోట్ల బిల్లులు ఇచ్చారు. రూ.5 లక్షలు, రూ.10 లక్షల పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల బిల్లులను చెల్లించకుండా పగబట్టి, కక్షతో వారిని ఇబ్బంది పెడుతున్నారు. గ్రామ పంచాయతీలకు క్రమంతప్పకుండా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో తెలంగాణకు పోతే చికన్‌గున్యా వ్యాధులు వస్తున్నాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థితికి పరిస్థితి తీసుకొచ్చారు. దీనిని బట్టి పల్లెలను కాంగ్రెస్ సర్కార్ ఏవిధంగా నిర్లక్ష్యం చేసిందో అర్థమవుతుంది. ఇది మన రాష్ట్రానికే కాదు, మన దేశానికే అవమానం. మీ పాలన ఈ విధంగా ఉన్నది. సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు దిగిపోయి తొమ్మిది నెలలైనా ఇంకా వారికి జీతాలు చెల్లించలేదు. ఒకటో తేదీన జీతాలిస్తున్నమని గొప్పగా చెబుతరు.. కానీ జెడ్పీ చైర్మెన్లకు జెడ్పీటీసీలు, ఎంపీటీలకు ఇంప్పటికీ వారికి మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. వారికి స్పష్టమైన తేదీ చెప్పాలి. పంచాయతీ ఎన్నికలలోపు వారికి జీతాలు చెల్లించాలి. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రాజీవ్‌గాంధీ తెచ్చిన 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం, గ్రామపంచాయతీలను బలోపేతం చేస్తామన్నరు. క్రమంతప్పకుండా నిధులు విడుదల చేస్తామన్నారు. మాజీ సర్పంచులు, జెడ్పీటీసీలకు పింఛన్లు ఇస్తామన్నరు. అవేమీ చేయకుండా కనీసం జీతాలు కూడా ఇస్తాలేరు. వారి జీతాలు, పెండింగ్ నిధులను ఎప్పటిలోగా క్లియర్ చేస్తరో స్పష్టంగా చెప్పాలని' హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాగా, సర్పంచుల పెండింగ్ బిలులపై ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య వాడి వేడిగా చర్చ జరిగింది. రాష్ట్రంలో బడా కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు విడుదల చేస్తున్నారని..కానీ సర్పంచులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. రూ.691 కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. దీనికి మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. గత ప్రభుత్వమే ఈ బకాయిలు చెల్లించాల్సి ఉంటే బాగుండేదని చురకలంటించారు. బిఆర్ఎస్ అంటే బకాయిల రాష్ట్ర సమితిగా మారిందని దుయ్యబట్టారు. సర్పంచ్ ల బకాయిలు తమ ప్రభుత్వానికి బిఆర్ఎస్ వారసత్వంగా ఇచ్చిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతి నెలా రూ.274 కోట్లు గ్రామ పంచాయతీలకు ఇచ్చామని హరీశ్ చెప్పారు. అయితే ప్రభుత్వ తీరునకు నిరసనగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. సోమవారం ఉదయం మళ్లీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు మాట్లాడుతూ.. సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ. 691 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని.. రాష్ట్రంలో బడా కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు వస్తున్నాయి విమర్శించారు. ఏడాదిగా బిల్లులు చెల్లించకుండా సర్పంచులను గోస పెడుతున్నారని నిలదీశారు. గవర్నర్, మంత్రులను కలిసి సర్పంచులు మొరపెట్టుకున్నారని.. చలో అసెంబ్లీ చేపడితే నిరసనకారులను అరెస్టు చేశారని చెప్పారు.

# బీఏసీ లేకుండానే 2 బిల్లులు

మొదటిపేజీ తరువాయి..

హరీశ్‌రావు తెలిపారు. టీషర్టుతో పార్లమెంటుకు రాహుల్ వెళ్లట్లేదా అని ప్రశ్నించారు. లగచర్ల రైతులకు బేడీలపై చర్చించాలంటే స్పందించట్లేదన్నారు. సభలో పర్యాటకం కంటే లగచర్ల రైతులపై చర్చే ముఖ్యమని చెప్పామన్నారు. ప్రతి రోజూ జీరో అవర్ ఉండాలని కోరినట్లు హరీశ్‌రావు తెలిపారు. అయితే ఈ ఆరోపణలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖండించారు. అసెంబ్లీ నిబంధనల మేరకే బీఏసీ జరిగిందని స్పష్టం చేశారు. బీఏసీలో బీఆర్ఎస్ వ్యవహరించిన తీరు సరిగ్గాలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అసెంబ్లీ లాబీలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అసెంబ్లీ ఎన్ని రోజులు నడుపాలన్నది స్పీకర్ నిర్ణయిస్తారని, ఈ విషయం పదేళ్లు పాలించిన వారికి ఇది తెలియదా అంటూ ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావు చెప్పినట్లు సభ పనిదినాలు ఉండాలంటే ఎలా అని ప్రశ్నించారు. తాను ఎల్‌వోపీగా ఉన్నప్పుడు గత ప్రభుత్వం ఇలాగే చేసిందన్న విషయం తనకు తెలియదా అన్నారు. ఇప్పుడు కూడా సభ ఎన్ని రోజులు జరపాలో స్పీకరే నిర్ణయిస్తారని తేల్చి చెప్పారు. శాసనసభలో విపక్ష సభ్యుల నినాదాల మధ్య సభ రేపటికి వాయిదా పడింది. సభా మర్యాదలు దెబ్బతీసేలా సభ్యులు వ్యవహరిస్తున్నారని స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశమైంది. అయితే బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు వాకౌట్ చేశారు. సభా పని దినాలు, సబ్జెక్ట్‌పై క్లారిటీ ఇవ్వనందుకు వాకౌట్ చేసిన బీఆర్ఎస్ ప్రకటించింది. మరోవైపు టీ షర్ట్స్‌పై బీఏసీలో వాడి వేడి చర్చ జరిగింది. టీ షర్ట్స్ వేసుకుని వస్తే తప్పేంటని బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించారు. పార్లమెంట్‌కు రాహుల్ గాంధీ టీ షర్ట్స్ వేసుకుని వెళ్లడం లేదా అని సమావేశంలో హరీష్ రావు ప్రశ్నించారు. బీఏసీ సమావేశంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. గంట సేపు సమావేశం జరిగినా సభ పనిదినాలపై స్పష్టత ఇవ్వడం లేదని ఆయన అన్నారు. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేసినట్ల మాజీ మంత్రి తెలిపారు. 'మేము 15రోజులు సభ పెట్టాలని అడిగాము. సభను నాలుగైదు రోజులే నడిపే మూడ్‌లో ఉన్నారు. మమ్మల్ని అడ్వయిజ్ మాత్రమే ఇవ్వాలని సీఎం అన్నారు. కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అంటున్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసింది. ప్రోటోకాల్ పాటించడం లేదని స్పీకర్‌కు చెప్పాం. బీఏసీ పెట్టకుండానే బిల్స్ ఎలా పెడతారు అని అడిగాము. పెళ్ళిళ్లు ఉన్నాయని సభ పెట్టకపోవడం ఏంటని అడిగాము. కనీసం 15 రోజులు ఈసారి సభ నడపాలని బీఆర్ఎస్ నుంచి అడిగాం. ప్రతిరోజూ జీరో అవర్ పెట్టాలని అడిగాం. టీషర్ట్‌లతో ఎందుకు రానియడం లేదని గట్టిగా అడిగాము. మీ నాయకుడు రాహుల్ గాంధీ టీ షర్ట్‌లతో వెళ్ళాడు కదా అని గుర్తు చేశాము. బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారు' అంటూ హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ లాగా చేశారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. స్పీకర్ ఛాంబర్ లో బీఏసీ భేటీ జరిగింది. ఈ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం హరీష్ రావు, ఎంఐఎం సభ్యులు హాజరయ్యారు. కాగా.. సభలో మీరు కేవలం సలహా మాత్రమే ఇవ్వాలని అనడంతో బీఆర్ఎస్ వాకౌట్ చేసిందన్నారు. ఇదే విషయంపై ఎంఐఎం కూడా వాక్ ఔట్ చేసిందని హరీష్ రావు తెలిపారు. సభ పని దినాలు అజెండా పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని నిరసన తెలిపామన్నారు. సభ గంటన్నర పాటు కొనసాగిందన్నారు. సభలో మంత్రి ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. దీంతో సభ్యుల వద్ద ప్లకార్డులను తీసుకురావాలని మార్షల్స్‌కు స్పీకర్ ఆదేశించారు. ప్లకార్డులను మార్షల్స్‌కు ఇస్తే మాట్లాడే అవకాశమిస్తామని స్పీకర్ సభ్యులకు సూచించారు. విపక్ష సభ్యుల నినాదాల మధ్య సభను రేపటికి వాయిదా వేశారు. శాసనసభలో బీఆర్ఎస్ నేతల తీరును ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబులు ఖండించారు. పర్యాటక అంశంపై మంత్రి మాట్లాడుతుంటే అడ్డుకున్నారని మండిపడ్డారు. సభా సంప్రదాయాలను విపక్షసభ్యులు పట్టించుకోవట్లేదని ఆక్షేపించారు. సభా మర్యాదకు భంగం కలిగించడం సరికాదని భట్టి విక్రమార్క హితవుపలికారు. సభాపతిపై విపక్ష సభ్యులకు గౌరవం ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు శాసనసభలో బీఆర్ఎస్ నాయకులు ప్లకార్డులు ప్రదర్శించడాన్ని మంత్రి శ్రీధర్‌బాబు తప్పుపట్టారు. సభా సంప్రదాయాలను విపక్షాలు గౌరవించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్ ఆదేశాలను సభ్యులు పక్కనపెట్టడం సరికాదన్నారు. విపక్షాలు లేవనెత్తిన ప్రతి అంశంలో ప్రభుత్వం జవాబిస్తుందన్నారు. బీఏసీ భేటీలో విపక్షాలు అభిప్రాయాలు తీసుకున్నారని తెలిపారు. విపక్షసభ్యులు సభా సమయం వృథా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మరో ఐదు రోజుల పాటు జరుగనున్నాయి. ఈ మేరకు బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 21 వరకు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు

### లోక్‌సభలో ఆందోళన వ్యక్తంచేసిన ప్రియాంక
### తక్షణ చర్యలకు ప్రభుత్వానికి డిమాండ్
### రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది
### ఇప్పుడేమో రాజ్యాంగం అంటూ కలవరిస్తోంది
### లోక్‌సభలో దుయ్యబట్టిన మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,డిసెంబర్16(ప్రజాజ్యోతి): బంగ్లాదేశ్ ఘటనలపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఆ దేశంలో మైనారిటీలు, హిందువులపై దాడులు జరుగుతున్న ఘటనలపై లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ మాట్లాడారు. ఆ దాడులపై భారత్ గళం విప్పాలని కోరారు. 'బంగ్లాదేశ్ లో మైనారిటీలైన హిందూ, క్రిస్టియన్‌లపై జరుగుతున్న దాడులపై భారత ప్రభుత్వం గళం విప్పాలి. ఆ దేశంతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దేందుకు అక్కడి ప్రభుత్వాన్ని కోరాలని అన్నారు. విజయ దివస్ సందర్భంగా 1971 యుద్ధంలో అమరులైన వారికి లోక్‌సభ వేదికగా సెల్యూట్ చేశారు. ఆనాటి తూర్పు పాకిస్థాన్ పరిస్థితిని ఇందిరాగాంధీ ధైర్యంగా చక్కదిద్దారని కొనియాడారు. ఇకపోతే ప్రియాంకా బ్యాగ్ అందరి దృష్టిని ఆకర్షించింది. దానిపై 'పాలస్తీనా' అని ఇంగ్లీష్‌లో రాసి ఉంది. ఇజ్రాయెల్ దాడులతో దుర్భర పరిస్థితులను అనుభవిస్తోన్న పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఆమె దానిని తీసుకువచ్చారు. ఇదిలా ఉంటే.. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనార్టీలపై దాడులు పెరిగి పోతున్నాయి. ముఖ్యంగా ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి. దీనిపై ఇటీవల విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడుతూ.. దాడులను నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈవిషయంపై ఇటీవల భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్‌కు వెళ్లి అక్కడి నేతలతో చర్చలు జరిపారన్నారు.



కుటుంబం కోసం రాజ్యాంగాన్నే మార్చివేశారని కాంగ్రెస్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దుయ్యబట్టారు. ఇప్పుడు మాత్రం రాజ్యాంగ పరిరక్షణ గురించి ప్రసంగాలు చేస్తోందని సీతారామన్ మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజ్యసభలో సోమవారం ప్రత్యేక చర్చ జరుగుతోంది. అధికార పక్షం తరఫున కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ చర్చను ప్రారంభించారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'రెండో ప్రపంచయుద్ధం తర్వాత దాదాపు 50 దేశాలకు స్వాతంత్య్రం లభించింది. అవి రాజ్యాంగాన్ని రచించుకున్నాయి. కాలక్రమంలో పలు దేశాలు తమ రాజ్యాంగం అసలు ఉద్దేశాన్ని మార్చివేశాయి. కానీ మన రాజ్యాంగం మాత్రం కాలపరీక్షలను తట్టుకొని నిలబడింది. వాక్ స్వాతంత్య్రాన్ని అణచివేసేందుకు కాంగ్రెస్ సవరణలు చేసింది.ఇందిర హయాంలో విధించిన ఎమర్జెన్సీ, 42వ రాజ్యాంగ సవరణ గురించి ఆమె ప్రస్తావించారు. 'కాంగ్రెస్ చేసిన సవరణలు రాజ్యాంగం బలోపేతానికి కాదు. అధికారంలో ఉన్నవారిని రక్షించుకోవడానికి.. కుటుంబం కోసం ఈ ప్రక్రియను ఉపయోగించారు' అని వ్యాఖ్యలు చేశారు.

## జై శ్రీరామ్ నినాదాలు చేయడం ఎలా నేరపూరిత చర్య?

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తులపై విచారణను కొట్టివేస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్‌ను సమీక్షిస్తూ న్యాయమూర్తులు పంకజ్ మిథాల్, సందీప్ మెహతా ఈ అంశాన్ని లేవనెత్తారు. మసీదు లోపల 'జై శ్రీరామ్' నినాదాలు చేసిన ఇద్దరు వ్యక్తులపై విచారణను రద్దు చేసిన కర్ణాటక హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన భారత అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. హైదర్ అలీ సిఎం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఒక నిర్దిష్ట మతపరమైన పదబంధాన్ని లేదా పేరును అరుస్తుంటే అది ఎలా నేరం అని బెంచ్ ప్రశ్నించింది. మసీదు లోపలికి వచ్చి నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారని సుప్రీంకోర్టు ఫిర్యాదుదారుని ప్రశ్నించింది. విచారణ సందర్భంగా, పిటిషనర్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ ప్రతివాదులను ఎలా గుర్తిస్తారు? అవన్నీ సీసీటీవీలో రికార్డయ్యాయని అంటున్నారు. లోపలికి వచ్చిన వ్యక్తులను ఎవరు గుర్తించారని బెంచ్ ప్రశ్నించింది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 లేదా సెక్షన్ 447లోని నిబంధనలను అభియోగాలు తాకడం లేదని హైకోర్టు గుర్తించిందని ధర్మాసనం పేర్కొంది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 క్రిమినల్ బెదిరింపులకు సంబంధించిందని, అయితే సెక్షన్ 447 నేరపూరిత అతిక్రమణకు శిక్షను సూచిస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫిర్యాదును ప్రస్తావిస్తూ, ఎఫ్ఐఆర్ నేరాల ఎన్‌సైక్లోపీడియా కాదని కామత్ అన్నారు. మసీదులోకి ప్రవేశించిన అసలు వ్యక్తులను మీరు గుర్తించగలిగారా? దీనిపై రాష్ట్ర పోలీసులు వివరణ ఇవ్వాల్సి ఉంటుందని కామత్ అన్నారు. దీనిపై ధర్మాసనం పిటిషన్ కాపీని రాష్ట్రానికి ఇవ్వాలని పిటిషనర్‌ను కోరగా, కేసు తదుపరి విచారణను 2025 జనవరికి వాయిదా వేసింది.అంతకుముందు సెప్టెంబర్ 13న, ఈ కేసులో ఇద్దరు వ్యక్తులపై క్రిమినల్ ప్రొసీడింగ్‌లను కర్ణాటక హైకోర్టు రద్దు చేసింది. ఎవరైనా 'జై శ్రీరామ్' అంటూ నినాదాలు చేస్తే ఏ వర్గానికి చెందిన వారి మనోభావాలను ఎలా దెబ్బతీస్తారన్నది అర్థం కావడం లేదని కర్ణాటక హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రజా విఘాతం లేదా ఎలాంటి చీలిక ఏర్పడినట్లు ఎలాంటి ఆరోపణలు లేవని వ్యాఖ్యానించింది. ఐపిసి సెక్షన్ 506 ప్రకారం నేరపూరిత బెదిరింపు నేరానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఎవరో కూడా ఫిర్యాదుదారు చూపలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. మసీదులోకి ప్రవేశించి మతపరమైన నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులు దాఖలు చేసిన పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్, ప్రొసీడింగ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన 2023 సెప్టెంబర్ 24న జరిగింది. పుత్తూరు సర్కిల్‌లోని కడప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మసీదులోకి ప్రవేశించి 'జై శ్రీరామ్' నినాదాలు చేయడంతో బెదిరింపులకు దిగారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఎలాంటి ఆరోపణ చేసిన నేరాలకు సంబంధించిన ఆధారాలు లేకుండా, పిటిషనర్‌లపై విచారణ కొనసాగించడం చట్టపరమైన దుర్వినియోగం అవుతుందని, న్యాయపరమైన అనుచితానికి దారి తీస్తుందని హైకోర్టు నిర్ధారించింది.

## నెహ్రూ లేఖలను మాకు అప్పగించండి

మొదటిపేజీ తరువాయి..

అప్పగించాలని ప్రధానమంత్రి సంగ్రహాలయం కోరింది. 2008లో ఆ లేఖలను సోనియా గాంధీ తీసుకెళ్లినట్లు పేర్కొంది. వాటిని తిరిగి అప్పగించే విషయంలో సహకరించాలని లేఖలో విజ్ఞప్తి చేసింది. చరిత్రక ప్రాముఖ్యత కలిగిన నెహ్రూ లేఖలను జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ 1971లో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీకి అప్పగించింది. అయితే 2008లో యూపీఏ ప్రభుత్వ హయాంలో ఆ లేఖలను సోనియా గాంధీకి పంపారు. అప్పటి నుంచి అవి సోనియా వద్దే ఉన్నాయి. ఆ లేఖలను తిరిగి అప్పగించాలని ఈ ఏడాది సెప్టెంబర్‌లోనే ప్రధాన మంత్రి లైబ్రరీ కోరింది. దీనిపై స్పందించకపోవడంతో రాహుల్ గాంధీకి డిసెంబర్ 10న మరోసారి లేఖ రాసింది. కనీసం ఫొటో కాపీలు లేదా డిజిటల్ కాపీలైనా అందజేయాలని అందులో కోరింది.

# కొత్తగా 10లక్షల రేషన్ కార్డులు

మొదటిపేజీ తరువాయి..

తనను ఛైర్మన్‌గా, సహచర మంత్రులు దామోదరం రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు సభ్యులుగా ఉన్నారని వెల్లడించారు.

ఈ ఉప సంఘం పలుమార్లు సమావేశమై.. సిఫారసులను కేబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు తెలిపారుతెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో సుప్రీంకోర్టుకు సక్సేనా కమిటీ సమర్పించిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్నట్లు ఉత్తమ్ చెప్పారు. అంతే గాకుండా రాష్ట్రంలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల నుండి సేకరించిన సూచనలను కుడా మంత్రివర్గ ఉప సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. వీటన్నింటినీ అధ్యయనం చేసిన ఉపసంఘం.. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి అర్హతా ప్రమాణాలు నిర్ణయిస్తూ చేసిన సిఫారసులు.. కేబినెట్ ముందుంచినట్లు ఆయన వివరించారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల డీలర్ల భర్తీ ప్రక్రియను చేబడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలతో పాటు తాండాలలో కుడా చౌక ధరల దుకాణాల ఏర్పాటు చేస్తామన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలెవ్వరు వినియోగించక పోవడంతో.. దారి మళ్లుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకే తెల్ల రేషన్ కార్డు దారులందరికి ఇకపై సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు.తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతంలో.. 91 లక్షల 68 వేల 231 రేషన్ కార్డులు ఉండేవన్నారు. వె ఖత్తం లబ్ధిదారుల సంఖ్య 3.38 కోట్లని ఆయన సభకు వివరించారు.

## అంబేద్కర్ వర్సిటీ విద్యార్థులు 'ఏ,బీ,సీ,ఐడీ' మ్యాపింగ్ చేసుకోవాలి

### ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.ఏకాంబరం

బెల్లంపల్లి, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి)
బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో బిఎ, బి.కామ్, బీఎస్సీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాలు చదువుతున్న విద్యార్థిని




విద్యార్థులు అకాడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ ,ఏ, బి, సి, ఐడి మ్యాపింగ్ ను ఈనెల 20వ తేదీలోపు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ ఏకాంబరం తెలిపారు. విశ్వవిద్యాలయ అధికారుల సూచన మేరకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదువుతున్న ప్రతి విద్యార్థి తమ యొక్క ఆధార్ కార్డు, అడ్మిషన్ నెంబర్, మొబైల్ నెంబర్ ద్వారా ఆన్లైన్లో ఈ మ్యాపింగ్ చేసుకోవాలని పేర్కొన్నారు. లేని పక్షంలో వారి యొక్క డిగ్రీ సర్టిఫికెట్ వాల్యూ కాదని యూనివర్సిటీ వారు తెలియజేసినట్లు వివరించారు. కావున విద్యార్థులు అందరూ ఈ విషయాన్ని గమనించి ఆన్లైన్లో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. లేదా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ అధ్యయన కేంద్రానికి వచ్చినట్లయితే వారి యొక్క ఏ, బి, సి, ఐడి మ్యాపింగ్ తమ సిబ్బంది ఆధ్వర్యంలో చేపిస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ ఏకాంబరం తెలిపారు.

## పెళ్లిరోజు సందర్భంగా విద్యార్థుల కి భోజనం ప్లేట్స్ పంపిణీ

బెల్లంపల్లి, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి)
లిజనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాత చంద్రవెల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీమతి శ్రీ ఆవుల సుచిత్ర–శ్రీకాంత్ దంపతుల ప్రథమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బ్రాంచి హై స్కూల్ , బెల్లంపల్లి విద్యార్థుల కి మధ్యాహ్న భోజనం కొరకు బ్రాంచి పాఠశాల విద్యార్థులు మరియు యాజమాన్యం కి 100 భోజనం ప్లేట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచి



పాఠశాల యాజమాన్యం మరియు జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ దాత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు ఆవుల పద్మ–శ్రీనివాస్ దంపతులు, లింగంపల్లి రవి కుమార్, తోటపల్లి మొండి మరియు జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల రమాదేవి, కార్యవర్గ సభ్యులు ఆడే సురేందర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి హెడ్ క్వార్టర్స్ ని సందర్శించిన సీపీ

బెల్లంపల్లి, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి)
రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి బెల్లంపల్లి హెడ్ క్వార్టర్స్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఐపిఎస్ ఐజి ఎం. శ్రీనివాస్ మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ ఐపిఎస్., తో కలిసి





సందర్శించి మొదట అర్మడ్ సిబ్బంది గౌరవ వదనం స్వీకరించి తరువాత బెల్లంపల్లి ఆర్మడ్ హెడ్ క్వార్టర్స్, ఆర్ఐ ఆఫీస్ లను పరిశీలించారు. ఆర్ఐ లతో మాట్లాడి సిబ్బంది యొక్క వివరాలు, డ్యూటీ ల వివరాలు, స్పెషల్ పార్టీ సిబ్బంది డ్యూటీ మరియు ప్రతి రోజు జరుగు ప్రోగ్రాం వివరాలు అడగి తెలుసుకున్నారు. హెడ్ క్వార్టర్ గ్రౌండ్ ను పరిశీలించి నూతనం గా వచ్చిన కానిస్టేబుల్ లకు స్పెషల్ పార్టీ విధులు సంబందించిన శిక్షణ కోసం గ్రౌండ్ మరియు బి ఓ ఎ సి అప్టికల్ శిక్షణ సంబందించిన ట్రాక్, అప్టీకల్స్ మరమ్మత్తు, ఫైరింగ్ రెంజ్ నందు టార్గెట్ ల ఏర్పాటు త్వరతగతి న పూర్తి చేయాలనీ ఎఆర్ అధికారులకు సూచించారు. హెడ్ క్వార్టర్స్ ఎప్పుడు పరిశీరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్,ఆర్ఐ శ్రీనివాస్ , సంపత్ లు పాల్గొన్నారు.

## చీఫ్ మినిస్టర్ కప్ అథ్లెటిక్స్ , గేమ్స్ విభాగంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

బెల్లంపల్లి, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా







నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలలో మండల స్థాయి క్రీడా పోటీలలో బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబర్చారు. అథ్లెటిక్స్ మరియు గేమ్స్ విభాగంలో ఏకంగా 16 మెడల్స్ ను సాధించారు. 7 గోల్డ్ మెడల్స్, 4 సిల్వర్ మెడల్స్, 5 బ్రాంజ్ మెడల్స్ ను సాధించారాని పాఠశాల డైరెక్టర్ ఈ రవి ప్రసాద్ మరియు ప్రిన్సిపల్ యం. రాజా రమేష్ లు తెలియజేశారు. ఇందులో సబ్ జూనియర్ (8 %–% 14 సం.) బాలుర ట్రయత్లన్ విభాగంలో దీక్షిత్ (6వ తరగతి) గోల్డ్ మెడల్ ను, యన్. సాయి శ్రీహిత్ (7వ తరగతి) సిల్వర్ మెడల్ ను, కే. సిద్దేశ్ బ్రాంజ్ మెడల్ ను, ఈ. రాణ కార్తికేయ (7వ తరగతి) కిడ్స్ జవలిన్ త్రోలో సిల్వర్ మెడల్ ను సాధించారు. జూనియర్ (14 %–% 20 సం.) బాలుర విభాగంలో మహి చరణ్ (9వ తరగతి) డిస్కస్ త్రోలో గోల్డ్ మెడల్ ను, జి. శేష్విక్ రాజ్ (9వ తరగతి) షాట్ పుట్ లో గోల్డ్ మెడల్ ను సాధించారు.సబ్ జూనియర్ (8 %–% 14 సం.) బాలికల ట్రయత్లన్ విభాగంలో కే. దీక్ష (7వ తరగతి) గోల్డ్ మెడల్ ను, కిడ్స్ జవలిన్ త్రోలో ఓ. నిత్య శ్రీ (9వ తరగతి) గోల్డ్ మెడల్ ను, యన్. సహస్య (5వ తరగతి) సిల్వర్ మెడల్ ను, నోవిత (9వ తరగతి) బ్రాంజ్ మెడల్ ను సాధించారు. జూనియర్ (14 %–% 20 సం.) బాలికల విభాగంలో యం. సింధూజ (9వ తరగతి) షాట్ పుట్ లో గోల్డ్ మెడల్ మరియు జవలిన్ త్రోలో సిల్వర్ మెడల్, ఇ. శ్రీ వినిల (9వ తరగతి) జవలిన్ త్రోలో గోల్డ్ మెడల్, షాట్ పుట్ లో సిల్వర్ మెడల్ ను మరియు 100 మీటర్ పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్ ను సాధించారు. యం. సుదీష్ణ (9వ తరగతి) 100 మీటర్ పరుగు పందెంలో గోల్డ్ మెడల్, 200 మీటర్ పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్ ను సాధించారు.మెడల్స్ సాధించిన క్రీడాకారులను మరియు వ్యాయామ ఉపాధ్యాయులు వి. మల్లేష్ యాదవ్, యస్. సంతోష్ యాదవ్ లను అభినందిస్తూ మన పాఠశాలకు 16 మెడల్స్ రావడంచాలా గర్వకారణం అని అన్నారు.

## ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన – పేద ప్రజల బ్రతుకులు మారడం లేదు

బెల్లంపల్లి, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి)
భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ( ఐక్య) యం సి పి ఐ యూ అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం (ఏ ఐ సి టి యూ) రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు ఆర్డీవో కార్యాలయంలో గిద్దవరి కమల కి ఎం సిపిఐ యూ పార్టీ నాయకులు మెమోరండం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా ఎం సిపిఐ యూ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ, కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు దాసోహం అంటున్నది, అందులో భాగంగానే ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరిస్తూ కార్మికుల సంఖ్యను దినం, దినం తగ్గించడం వలన లక్షలాది మంది సంఘటిత కార్మిక వర్గం అసంఘటిత రంగంలోకి నెట్టి వేయబడుతున్నారు, అనేక పోరాటాల ఫలితంగానే సాధించిన 44 కార్మిక చట్టాల ను 4 కొడులుగా మార్చి పెట్టుబడిదారీ కార్పొరేట్లకు రెడ్డు తివాచీ పరిచిందని కేంద్ర ప్రభుత్వం, మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వ రంగ పరిశ్రమల స్థాపన లేదని , మీరే నా ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు స్థాపించాలని కోరుతున్నాం అని అటు, దేశంలో, రాష్ట్రంలో అసంఘటిత కార్మిక వర్గం కోట్లాదిమంది ఉన్నారని, వారి శ్రమకు తగిన వేతనాలు, సంక్షేమం లేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ డిమాండ్లు పరిష్కరించాలని 1 సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించి ,కొడులను రద్దు చేయాలి,ప్రభుత్వ రంగంలో పరిశ్రమలను స్థాపించాలి ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలి,కనీస వేతనాలను నెలకు 36 వేలు ఇచ్చి చట్టాన్ని అమలు చేయాలి,అసంఘటిత కార్మికులకు సమగ్ర కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి,అన్ని రకాల పనులు చేసే కార్మికులకు కార్మిక చట్టాలను వర్తింప చేయాలి,వివిధ రంగాలలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు 50 సంవత్సరాలు నిండగానే నెలకు 5000 పెన్షన్ ఇవ్వాలి,దాన్యం కొనుగోలుకు ఉ




పయోగిస్తున్న 50కేజీల ప్లాస్టిక్ సంచులను నిషేధించాలి,వ్యవసాయ మార్కెట్లలో పనిచేస్తున్న కార్మిక సంఘంలో ఒకరికి డైరెక్టర్ పదవి ఇవ్వాలి,ప్రజల కొనుగోలుకు అనుకూలంగా విద్య, వైద్యం, నిత్యవసర ధరలను నియంత్రించాలిలి ఈ డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని లేకుంటే కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమస్తుందని ఎం సిపిఐ యూ బిఏ ఐ సి టి యూ నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కన్నె పెల్లి మండలం మహిళా కార్యదర్శి, దుర్గం లక్ష్మి, పోతరి రాహుల్, మంజిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించేలా పటిష్ట చర్యలు చేపట్టాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్16 (ప్రజాజ్యోతి).
జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో ప్రజావాణిలో భాగంగా



వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి అర్జీలను స్వీకరించారు. విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, రెవెన్యూ, భూ సంబంధిత తదితర సమస్యలపై ప్రజలు అర్జీలను సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న అర్జీలను వారంలోగా పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలను తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే సంక్షేమ వసతి గృహాలను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ మెరుగైన విద్య, భోజన వసతులు కల్పించాలని, గ్రామాలలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓ రత్నాకల్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు. పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పత్తి దగ్ధం

బోథ్, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):
బోథ్ మండలంలోని పిప్పల్ దారి గ్రామనికి చెందిన బండారి కమలాకర్ కి చెందిన నాలుగు క్వింటల పత్తి సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైందనీ తెలిపారు. అలాగే పత్తి తో పాటు నాలుగు స్ప్%శ్%క్లర్స్ వ్యవసాయ పనిముట్లు అగ్నికి ఆహుతి అయినట్లు చెప్పారు. సుమారు నలభై వేల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతు వేడుకుంటున్నారు.



## చలిగాలి.. జాగ్రత్తగా మెలగాలి

### రక్షణ చర్యలు తీసుకోకుంటే ముప్పే.. చలితో చిన్న పిల్లలు, వృద్ధులు ఎక్కువ ఇబ్బంది

### జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా

బెల్లంపల్ల, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి)
ఈ ఏడాది చలి తీవ్రత పెరిగి నవంబర్ నుంచే తన ప్రతాపాన్ని చూపెడుతోంది. చలి తీవ్రత పెరుగుతుండడంతో సాయంత్రం నుంచే ప్రజలు ఇళ్లకు చేరుకుంటున్నారు. రాత్రి వేళల్లో ప్రజలుకు జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ..బయటకు వేళ్లేందుకు వణికిపోతున్నారు. ఉదయం 9 గంటల వరకు కూడా చలి తీవ్రత తగ్గకపోవడం తో



ప్రజలు బయటకు వచ్చే పరిస్థితి లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లే వారు స్వెటర్లు, శాలువాలు ఇతర రక్షణ దుస్తులు ధరించి వెళ్తున్నారు. చలి తీవ్రత పెరుగుతున్నందున జాగ్రత్త చర్యలు తీసుకోకుంటే వ్యాధుల భారిన పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు,రక్తపోటు, జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత ఆస్తమా, సీఓపీడీ, హైపో థైరాయిడ్, ఎనీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వాళ్లు జాగ్రత్తలు పాటించాలి ,శరీరంలో ఉండే కొవ్వు చలి నుంచి మనల్ని రక్షిస్తుంది. ఎక్కువ బరువు ఉన్నవారికి తక్కువ చలి వేస్తుంది. దీనికి కారణం చెడు అలవాట్లు, డిహైడ్రేషన్, రక్త ప్రసరణ తగ్గిపోవడం, రక్తంలో ఎర్ర రక్త కణాలు తగ్గడం చలికాలంలో పాటించాల్సిన జాగ్రత్తలు..ప్రజలకు పలు సూచనలు తెలియజేస్తున్నాము.పిల్లలు, వృద్ధులు సూర్యోదయం కంటే ముందు బయటకు రాకూడదు.చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు స్వెటర్లు, హ్యాండ్ గ్లోవ్స్, మాస్కు, సాక్సు ధరించాలి.కూల్ డ్రింక్స్ తాగకూడదు. ఆహారం, నీరు గోరువెచ్చగా ఉండేలా చూసుకోవాలి.ఉదయం, సాయంత్రం గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల చలినుంచి కొంత ఉపశమనం కలుగుతుంది.గుండె జబ్బులు, శ్వాస సంబంధిత దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారు మార్నింగ్ వాకింగ్, జాగింగ్ మానేసి సాయంకాల సమయంలో 6 గంటల లోపు చేస్తే మంచిది.ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వాడకం తగ్గించాలి.చలిమంటలు కాగకూడదు. మంచుకురిసే సమయంలో బయట తిరగొద్దు.చర్మం, పెదవులు పగుళ్లకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.ఆరోగ్య సమస్యలు వస్తే వైద్యులను సంప్రదించి సలహాలు, సూచనలు, చికిత్స పొందాలి.

## అట్టహాసంగా ప్రారంభమైన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు.

నిర్మల్ అర్బన్ డిసెంబర్ 16 ( ప్రజా జ్యోతి )
క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు ప్రతిభను మెరుగుపరుచుకోవడానికి ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం సీఎం కప్ –2024 జిల్లా స్థాయి క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం క్రీడలు యువతకు క్రీడా ప్రాముఖ్యతను చాటి చెప్పే గొప్ప వేదిక అన్నారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు వారి ప్రతిభను మెరుగుపరచడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. సీఎం కప్ క్రీడా పోటీలలో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలో పాల్గొనేలా యువతను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. మండల స్థాయిలో విజయవంతంగా పోటీలను నిర్వహించడం జరిగిందని నేటి నుండి 4 రోజులపాటు జిల్లా స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడలలో పాల్గొంటారని తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొంటున్నా ప్రతి ఒక్కరికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. గెలుపోటములు సహజమని, కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసమే నిజమైన విజేతలుగా నిలబెడతాయి అన్నారు. యువత చదువుతోపాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా పతకాలు సాధించాలని అన్నారు. క్రీడా నైపుణ్యాన్ని పిల్లల్లో అభివృద్ధి చేయడానికి, నైపుణ్యం కలిగిన కోచ్ లను నియమించడానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతానని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల కొరకు నిర్మల్ జిల్లాలో స్పోర్ట్స్ పాఠశాల నిర్మించే విధంగా తమవంతు ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం విద్యా, ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని, క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. అనంతరం కలెక్టర్ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. జిల్లా స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో ఈ రోజు కబడ్డీ, ఖోఖో, బేస్ బాల్, సాఫ్ట్ బాల్, ఆర్చరీ, జూడో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లా వ్యాప్తంగా 18 మండలాల నుండి సుమారు 1700 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ కమార్ అహ్మద్, ఎఫ్.ఎ. సి.ఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ రవీందర్ గౌడ్, పేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూక్య రమేష్, భోజన్న, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సునీల్, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లాలోని వ్యాయమ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





## పోయిన ప్లాట్ డాక్యుమెంట్ ఇచ్చిన వారికి బహుమతి ఇవ్వబడును

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)డిసెంబర్ 16:

అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం పెద్దపోతులపాడు గ్రామానికి చెందిన రంజాబి.పీ.సర్దార్ ఇద్దరు భార్య భర్తలు కలిసి మానపాడు ఎస్బిఐ బ్యాంకుకి వెల్తుండగా పోతులపాడు గ్రామం చివర్లో రంజాబి కి సంబంధించిన ప్లాట్ డాక్యుమెంట్ ఓర్జినల్ కాగితాలు పడిపోవడం జరిగింది.అయితే మానవపాడు ఎస్బిఐ బ్యాంక్ దగ్గర డాక్యుమెంట్లు వెతకగా అవి కనపడడం లేదు వెంటనే మేము మళ్ళీ తిరిగి వెళ్లి వెతకగా ఏమాత్రం కనబడలేదు డాక్యుమెంట్ యొక్క నెంబర్ 804/1985 తేదీ 1-02-1985 దస్తావేజు నెంబర్ 52/2022 తేదీ 7-01-2022 ఈ నెంబర్ ప్లాట్ డాక్యుమెంట్ దొరికిన వారు మంచి మనసుతో ఇచ్చినట్లయితే వారికి నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుంది కావున ఎవరికైనా ఈ ప్లాట్ కు సంబంధించినటువంటి డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినట్లయితే ఇవ్వగలరని మనవి మరియు ఈ ఫోన్ నెంబర్ కి కాల్ చేయగలరు 78 933 59573.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్16:

నారాయణపేట జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా,పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్





నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామం హరిజన వాడలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా సర్వే కొనసాగుతోందని ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్ లైన్ విధానం ద్వారా పంపించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం సూచించిన ప్రకారం ఖచ్చితమైన సమాచారం క్షేత్రస్థాయిలో సేకరించాలని సిబ్బందికి సూచించారు.హరిజనవాడలోని రెండు నివాసాల వద్ద ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఎలా జరుగుతుందని ఇందిరమ్మ ఇళ్ల యాప్ ద్వారా కలెక్టర్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్, ఈడిఎం విజయ్, గ్రామపంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పూర్తి జాగ్రత్తలు పాటించాలి పద్మనళిని

కృష్ణ మండలం ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్16:

కృష్ణ మండలం పరిధిలో హిందూపూర్ కె.జీ.బి.వి. పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జి.సి.డి.ఓ. ఆఫీసర్: పద్మనళిని పర్యవేక్షణలో భాగంగా చేసిన తగు సూచనలు: మధ్యాహ్న భోజనంలో పూర్తి జాగ్రత్తలు పాటించాలి.బియ్యంలో పురుగులు,



రాళ్లు లేకుండా జాగ్రత్తగా చూసుకోవాలి.కూరగాయల తాజాగా ఉండేటట్లు చూసుకోవాలి. విద్యార్థులకు డిజిటల్ పాటలను బోధిస్తున్నట్లు తెలిపారు, సమగ్ర శిక్ష ఉద్యోగాలు తిరగ పనిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటుతో కూడిన చర్యలను చేపట్టామని ఆమె తెలిపారు, విద్యార్థినీయులకు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం పాఠశాలలోనే న్యాయమైన విద్య అందుతుందని అన్నారు. కె.జీ.బి.వి. సిబ్బందికి అకాడమిక్ సంబంధించిన తగు సూచనలు చేసి, రికార్డ్స్ లను పరిశీలించడం జరిగింది. ఇట్టి పర్యవేక్షణలో భాగంగా జిల్లా . జి.సి.డీ.ఓ.అధికారి పద్మనళిని మరియు కృష్ణ మండల విద్యాధికారి నిజాముద్దీన్ అదేవిధంగా కే.జి.బి.వి. ఉద్యోగినిలు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రైతు భరోసా ఐదు ఎకరాలకు మాత్రమే ఇవ్వాలి

కృష్ణ మండలం ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్ 16:

మండలంలోని రైతు భరోసా 5 ఎకరాలకు మాత్రమే ఇవ్వాలి తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా భూమి ఉన్న ప్రతి రైతుకు కేవలం ఐదు ఎకరాలకు మాత్రమే ఇవ్వాలని కృష్ణ మండల బీజేపీ అధ్యక్షుడు జి.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు.పింఛన్లు,రైతు భరోసా పథకాలను ఏ ప్రభుత్వం వచ్చిన కొనసాగించాలని



అన్నారు.అదే విధంగా రెండు లక్షపైన ఉన్న రుణమాఫీ పై అసెంబ్లీ సమావేశాలలో స్పష్టమైన తేదీ ప్రకటించి రైతులకు రుణమాఫీ చేయాలి విజ్ఞప్తి చేశారు.రైతు భరోసా మాత్రం సకాలంలో రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేయాలని అన్నారు.

# డీఎంహెచ్ ఓ,డిఆర్డిఓ కార్యాలయాలను తనిఖీ చేసేన జిల్లా కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్16:


నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం చౌరస్తా వద్ద గల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాన్ని,పక్కనే ఉన్న డి ఆర్ డి ఓ కార్యాలయాన్ని సోమవారం ఉదయం 11: 30 గంటలకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి వెళ్లిన కలెక్టర్ అక్కడి స్టాఫ్ హాల్ తో పాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారి గదిని చూశారు. గదిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని లేకపోవడంతో ఇంకా రాలేదా ? అని కలెక్టర్ అక్కడి సిబ్బందిని ప్రశ్నించగా మక్తల్ నియోజకవర్గంలోని కర్ని గ్రామానికి డీఎంఅండ్ హెచ్ ఓ విజిట్ కు వెళ్లిందని సిబ్బంది తెలిపారు. మిగతా స్టాఫ్ ఎవరెవరు వచ్చారని అడిగి తెలుసుకున్న కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ ను తీసుకుని ఎవరెవరు వచ్చారు? ఎవరెవరు రాలేదో పరిశీలించారు.కార్యాలయంలో కొందరూ ఉద్యోగులు డిప్యూటేషన్ పై వెళ్లారని,మరి కొందరు గ్రూప్ -2 పరీక్ష కు వెళ్లినట్లు అక్కడి సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. కార్యాలయానికి వచ్చిన వారందరితో ఎవరెవరు ఏ ఏ పని చేస్తున్నారని, వాళ్ళ డెజిగ్నేషన్ ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పక్కనే ఉన్న డిఆర్డిఏ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేయగా అక్కడ కూడా డిఆర్డిఓ, అడిషనల్ డిఆర్డిఓ గదులు మూసి ఉన్నాయి.కార్యాలయంలో చాలా కుర్చీలు ఖాళీగానే ఉండటంతో కార్యాలయ హాజరు రిజిస్టర్ ను చూసి, విధులకు హాజరైన సిబ్బందితో ఆమె మాట్లాడారు.చాలా మంది కార్యాలయానికి ఎందుకు రాలేదని సెలవు పెట్టారా అని కలెక్టర్ ప్రశ్నించారు. గ్రూప్ -2 పరీక్ష కు వెళ్లారని సిబ్బంది చెప్పడంతో అందరూ పరీక్ష కు వెళ్ళారా



అని నిలదీశారు.అలాగే సెర్ఫ్ విభాగాన్ని తనిఖీ చేసి అక్కడి ఉద్యోగుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. సెర్ఫ్ విభాగంలో ఇద్దరు డీపీఎంలు,ఒక సీసీ ఉండటంతో ఎవరెవరు ఏ ఏ విధులు నిర్వహిస్తారని అడిగి తెలుసుకున్నారు.

# బీచుపల్లిలోఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రవేట్ లాడ్జింగ్ లు

- ప్రభుత్వ ఆదాయాలకు గండి కొడుతున్న లాడ్జ్ యజమానులు
- అసాంఘిక కార్య క్రమాలకే అడ్డా



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 16:

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం పవిత్ర పుణ్యక్షేత్రం బీచుపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రభుత్వ లాడ్జిలు ఒక లాడ్జి నిర్వహించడానికి ఉండవలసిన సౌకర్యాలు ఏంటి.పర్మిషన్లు ఏమీ ఉండాలి ఇవి అన్ని ఏవి కూడా లెక్కచేయకుండా ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. యజమానులు అసాంఘిక కార్యకలాపాలకు మొగ్గు చూపుతూ ధనార్జితం చేసుకుంటున్నారు.వీటిని నివారించవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా మాకెందుకులే అని ఎవరు కూడా వీటి పైన చర్య తీసుకోవడానికి సాహసించడం లేదు. విద్యుత్ శాఖ వాళ్ళు కూడా వీరితో కుమ్మక్కై ఎన్ని రూములు ఉన్నాయి ఎన్ని మీటర్లు ఉన్నాయి ఎలాంటి ఛార్జీలు వసూలు చేస్తున్నారు కూడా వారికి అర్థం కావడం లేదు నెలనెలా వారితో కమిషన్లు తింటున్నారని ఆరోపణలు ఉన్నాయి. మరి అధికారాంగానికి తెలిసి చేస్తున్నారా తెలియక చేస్తున్నారో తెలియడం లేదు. ఇక్కడికి వచ్చిన భక్తులకు ప్రైవేట్ లాడ్జ్ కావడంతో వాళ్ల ఇష్టారాజ్యంగా ఎంత చెప్తే అంత ఇవ్వాలి ఒక నిబంధన అంటూ ఏమీ లేదు మినిమం ఇక్కడ నిర్వహించడానికి ఏమి ఉండాలి వచ్చిన వారితో మనం ఏంతీసుకోవాలి అని కూడా తెలియదు అలాంటి ఏవీ కూడా పాటించకుండ నేషనల్ హైవే పక్కనే ఉండడంతో అంతర్రాష్ట్ర దొంగల ముఠాలు కూడా ఇక్కడికి వచ్చి ఉండిపోయే అవకాశాలు ఉన్నాయి గతంలో జరిగాయి కూడా ఇక్కడ పర్యవేక్షణ చేయకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిపోయింది.వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని అనుమతులు లేకుండా నియమ నిబంధనలు పాటించని వారిపైన కఠిన చర్యలు తీసుకొని వాటిని రద్దు చేయాలని చెప్పేసి అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కోసం వైద్యారోగ్య మంత్రికి వినతి

### మఖ్తల్,ఆత్మకూరులలో ఏర్పాటు చేయాలని కోరిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):

మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంతో పాటు ఆత్మకూరులోనూ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి వినతిపత్రం అందించారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కార్యాలయంలో దామోదర్ రాజనర్సింహను కలిసి మక్తల్ నియోజవర్గంలో డయాలసిస్ సెంటర్ లేకపోవడంతో నియోజకవర్గ ప్రజలు సుమారు 100కు పైగా కిలోమీటర్లు ప్రయాణించి డయాలసిస్ సేవలు పొందాల్సి వస్తుందని, ఇది డయాలసిస్ రోగులకు చాలా ఇబ్బందిగా మారిందని తెలియజేశారు. వెంటనే మఖ్తల్ ఆత్మకూరులలో డయాలసిస్ సెంటర్లను ప్రారంభించి, డయాలసిస్ రోగులకు ఉపశమనం కలిగించాలని విన్నవించారు. స్పందించిన వైద్యాలకు శాఖ మంత్రి... వెంటనే అధికారులను పిలిపించే మక్తల్ నియోజకవర్గంలో డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు కోసం కావాల్సిన చర్యలను త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా డయాలసిస్ సెంటర్లు ప్రారంభిస్తామని



భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

### -తపస్ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వరి నాగార్జున

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):

సమగ్ర శిక్షలో పనిచేస్తున్న రాష్ట్రంలోని దాదాపు 20,000 మంది ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం%ూఖూ% (తపస్) నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వరి నాగార్జున పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. నిరంతర పోరాటాల ద్వారానే ఉద్యోగుల యొక్క సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకొని పరిష్కారం చేస్తాయని, ప్రతి ప్రభుత్వం ఉద్యోగులను ఏమార్చి మాయ చేసి ఎన్నికల ముందు మద్దతు పొంది అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల సమస్యలను విస్మరిస్తున్నాయని, గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వారికి రెగ్యులర్ ఉద్యోగులకు ఏ విధంగానైతే అన్ని రకాల అలవెన్సులతో కూడిన వేతన స్కేల్ ఇస్తున్నారో అదేవిధంగా వీరికి అందించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వెన్నంటు ఉండి రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటం కొనసాగిస్తూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి గారితో శాసనమండలిలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై గళం వినిపించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మఖ్తల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, రాకేష్ కుమార్




కోశాధికారి రవీందర్ రెడ్డి కాంప్లెక్స్ కన్వీనర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్నం నరేందర్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి.నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యేలు. ఆల,రాజేందర్ రెడ్డిలు

వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):

లగచర్ల కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు బనాయించడంతో చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే.పట్నం నరేందర్ రెడ్డి, రైతులను సోమవారం మాజీ



మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో పాటుగా దేవరకద్ర,నారాయణపేట మాజీ ఎమ్మెల్యేలు ఆలవెంకటేశ్వరరెడ్డి, రాజేందర్ రెడ్డిలు మూలకత్ సమయంలో కలిశారు.ఈ సందర్భంగా వారి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు.అధైర్య పడొద్దని, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రైతులకు భరోసా కల్పించినట్లు మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన జిల్లెల ఆదిత్య రెడ్డి

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):

అనారోగ్యానికి గురై సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా, సహాయనిధి నుంచి మంజురైనా చెక్కులను సోమవారం ఏఐపీసీ స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి బాధితులకు పంపిణి చేశారు.ఖిల్లా గణపురం మండల కేంద్రానికి చెందిన వినోద్, జి బాలమ్మ,జ్యోతి,సయ్యద్,అహ్మద్, కొత్తపల్లి.శ్రీనివాసులు,బాబు,లలితలకు సీఎం సహాయ నిధి నుంచి మంజురైనా రూ. 2,18,000ల చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్,జిల్లా డాక్టర్



సెల్ అధ్యక్షులు నరేందర్ గౌడ్,దేవన్న యాదవ్,బాల్ రెడ్డి, మున్నూరు జయకర్,యాదగిరి, నరేష్ యాదవ్, సయ్యద్ అహ్మద్,అజీమ్, వేణుగోపాల్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలపై అభిప్రాయ సేకరణ

అలంపూర్, డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం పరిషత్ కార్యాలయంలో సోమవారం పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఓటర్ల జాబితా పై ఆయా రాజకీయ పార్టీలతో పర్యవేక్షకులు ఎండి ఫయాజ్ పాషా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.



రాబోయే పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారుల ఆదేశం మేరకు సమావేశం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. అలంపూర్ మండలంలోని గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాల గురించి అలంపూర్ ఎంపీడీఓ పద్మావతి ఈరోజు ఏర్పాటు చేయడం జరిగింది.
ఈరోజు సమావేశంలో గ్రామ పంచాయతీల వారీగా పోలింగ్ కేంద్రాలను ప్రిపేర్ చేయడం జరిగింది. గ్రామ పంచాయతీ ల వారీగా తయారు చేసిన పోలింగ్ కేంద్రాలకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఆయా రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులను కోరడం జరిగింది. వారి అభిప్రాయాలను చెప్పడం జరిగింది అన్నారు.అలంపూర్ మండలం లోని 14 గ్రామ పంచాయతీలలో మొత్తం ఓటర్లు 17376 ఉన్నట్లు అధికారులు తెలిపారు. 14 గ్రామ పంచాయతీ లకు 120 వార్డ్ లు వున్నాయి.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

గద్వాల డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

ఆది,సోమవారాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని, పరీక్షల నిర్వహణ కొరకు 25 పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు 144 సెక్షన్ తొ పాటు అన్ని రకాల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలో 8722 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా,మొదటి రోజు ఆదివారం రెండు సెషన్లలో పరీక్షకు 49.48 శాతం మంది హాజరయ్యారు.ఇక రెండవ రోజు సోమవారం రెండు సెషన్లలో 48.06 శాతంమంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

## అనుమతుల పేరిట పక్కదారి పడుతున్న ఇసుక రవాణా

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్16:

నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి వాగు నుంచి అభివృద్ధి అనుమతుల పేరుట అక్రమంగా బయటికి ఇసుకని అమ్ముకుంటున్నారు.అధికారులు చూసి చూడనట్టుగా వ్యహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.రాత్రిపూట కూడా గుట్టుచప్పుడు కాకుండా అక్రమ ఇసుక రవాణా నడుస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# డబుల్ రోడ్డుగా మార్చండి

- పర్వతగిరి నుంచి రెడ్లవాడ వరకు ఆరు కిలోమీటర్ల మేర ఇరుకైన రోడ్డు
- ప్రమాదాల బారిన ప్రయాణికులు, బాటసారులు
- ఎమ్మెల్యే నాగరాజు చొరవ చూపాలని వేడుకుంటున్న గిరిజనులు




**పర్వతగిరి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)** మండలంలోని ఇస్లావత్ తండా మీదుగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామానికి వెళ్ళేందుకు ఆరు కిలోమీటర్ల రోడ్డు ఉంది. ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో భూక్యా తండా, ధరంసోత్ తండా, మూడు తండా , మంగలిబోడు తండా, మూడు బీచార్య తండాలు ఉన్నాయి.

దశాబ్దాల పాటు అభివృద్ధికి నోచుకోని గిరిజన తండాలు అవి.. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వారు గుర్తుకు వచ్చి అది చేస్తాం ఇది చేస్తాం అని చెప్పి గెలిచిన తరువాత ఏ నాయకుడు కూడా అటు వైపు కన్నెత్తి చూడరు. అయితే తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత సైతం గిరిజన తండాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. వానొస్తే కనీసం నడిచి వెళ్ళేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో తమ తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గత బీఆర్ఎస్ పార్టీ నాయకులను కలిసి గిరిజనులు విన్నవించారు. అనేక సందర్భాల్లో ప్రజా ప్రతినిధులను కలిసి మొర పెట్టుకున్నారు. చివరికి 2018-19 సంవత్సరంలో ప్రత్యేక అభివృద్ధి పథకం కింద గ్రామీణ రహదారుల నిర్మాణ పథకం కింద నిధులు విడుదల చేశారు. ఇందులో భాగంగా పర్వతగిరి మండలంలోని హిందూ శ్మశాన వాటిక మూల మలుపు నుంచి ఇస్లావత్ తండా గ్రామం మీదుగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం వరకు, అలాగే ఇస్లావత్ తండా నుంచి దౌలత్ నగర్ గ్రామం వరకు సింగిల్ రోడ్డు మంజూరు చేసి పనులు పూర్తి చేసి చేతులు దులుపుకున్నారు. కానీ ఇప్పుడు రవాణా వ్యవస్థ మెరుగుపడడంతో రోజు ప్రమాదాలు జరుగుతున్నాయి. లో లెవెల్ కాజ్ వే పూర్తిగా దెబ్బతినడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్ జిల్లా నుంచి మహబూబాబాద్ జిల్లాకు వెళ్లేందుకు తక్కువ దూరం ఉన్న రహదారి ఇది. రేయింబవళ్ళు కార్లు, ఆటోలు, లారీలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు ఈ రోడ్డు గుండా ప్రయాణం సాగిస్తున్నాయి. అయితే సింగిల్ రోడ్డు మూలంగా అనేక మంది ప్రమాదాల బారిన పడి గాయపడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకుండా ఉండడం, మూలమలుపులు తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అయ్యగారి కుంట, బంజరు దొడ్డి వద్ద మూలమలుపుతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. కుంట కట్ట ఇరుకుగా ఉండడం వల్ల గతంలో ఓ వీఆర్ఏను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిన రోడ్ల అభివృద్ధిని, ప్రస్తుత ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక దృష్టి సారించి సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు కృషి చేయాలని తండా వాసులు కోరుతున్నారు. అలాగే సంబంధిత శాఖ అధికారులు స్పందించి పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండా మీదుగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామానికి వెళ్ళే రోడ్డుపై ప్రమాదాల నివారణకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని గిరిజనులు వేడుకుంటున్నారు. అలాగే వరంగల్ నుంచి మహబూబాబాద్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఇరవై ఐదు వేల విలువగల స్కూల్ బ్యాగులను పంపిణీ చేసిన దాతలు



**పర్వతగిరి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం బూర్గు మళ్ల గ్రామం ఎంపియూపీఎస్ పాఠశాలలో (దాతలు) చందా శోభారాణి- రమేష్ దంపతులు, కుమారుడు రాహుల్ ఆధ్వర్యంలో 64 మంది విద్యార్థులకు 25 వేల విలువగల స్కూల్ బ్యాగులను డొనేట్ చేశారు. ముఖ్య ముఖ్యఅతిథిగా ఎంఈఓ గాయపు లింగారెడ్డి, పర్వతగిరి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పాక రమేష్ బాబు హాజరై విద్యార్థులకు బ్యాగులు అందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమాదేవి, జగదీష్ ,కళ్యాణి, మధుసూదన్, చంద్రబాను, రాజు, రజనీ దేవి, దివ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో, మోటార్ రంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి



**తొర్రూరు, డిసెంబర్ 16 ( ప్రజా జ్యోతి )**ఆటో, మోటార్ రంగాల కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని టియుసిఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం తొర్రూర్ లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటో మోటార్ రంగాల రెండవ మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా ఆటో మోటారు రంగాల కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో ఆటో మోటారు రంగాల కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇస్తానన్న 12 వేల జీవనభృతిని తక్షణమే అమలు చేయాలని ఉపాధి కరువై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా మోటార్ వాహన చట్టాన్ని సవరించి కార్మిక వర్గానికి తీవ్రని భారాన్ని మోపుతున్న మోడీ సర్కార్ విధానాలను కార్మిక వర్గం అర్థం చేసుకొని దాని వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు.అందులో భాగంగా తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటారు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండోవ మహాసభ డిసెంబర్ 22న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని అన్నారు.ఆటో మోటార్ క్యాబ్ లారీ ట్రాక్టర్ డీసీఎం తదితర వాహనాలు నడిపే డ్రైవర్స్ పెద్ద ఎత్తున హాజరై భవిష్యత్తు ఉద్యమకర్తవ్యాలను చేపట్టనున్నారని రవి తెలిపారు. మహబూబాబాద్ జిల్లా నుండి కార్మికుల పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు చిలక మల్లేష్,సంపత్ కృష్ణ యాకయ్య,కుమార్,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్మాన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..




**ఆత్మకూరు, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** అన్మాన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎన్పీడీసీల్ సీఎండీ కి వినతి పత్రం సమర్పించారు. సోమవారం టీజీ ఎన్పీడీసీల్ లో పనిచేస్తున్న అన్మాన్ కార్మికుల సమస్యల గురించి సిఐటియు, టీజీయు కంపెనీ గౌరవ అధ్యక్షులు ప్రభాకరరెడ్డి ఆధ్వర్యంలో సీఎండీ వరుణ్ రెడ్డి ని కలిసి వినతిపత్రం ఇచ్చారు. నూతనంగా పెరిగిన స్కిల్డ్ వేతనాలు, నేరుగా బ్యాంక్ ఖాతాలో వేయాలని ఎటువంటి కటింగులు లేకుండా ఇవ్వాలని కోరడం జరిగింది. అదేవిధంగా అన్మాన్ కార్మికులకు కూడా రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది. సీఎండి గారు సానుకూలంగా స్పందిస్తూ వచ్చే నెల నుండి ఇస్రో అకౌంట్ ద్వారా నేరుగా వేతనాలు అందిస్తామని చెప్తూ, అదేవిధంగా ప్రమాద బీమా సౌకర్యం గురించి పరిశీలిస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు బూర వరుణ్ గౌడ్, ఉపాధ్యక్షులు ఓదెల సంతోష్, వెంకటేష్, సందీప్, నరేష్, రఫీ, రంజిత్ ఉమ్మడి ఐదు జిల్లాల అన్మాన్ కార్మికులు పాల్గొన్నారు.

## ఒకే లక్ష్యంతో ముందుకు సాగండి

**- జిల్లా విద్యాశాఖాధికారి డా. రవీందర్ రెడ్డి**

**మరిపెడ,డిసెంబర్16(ప్రజాజ్యోతి)** విద్యార్థులుఒకలక్ష్యాన్ని ఏర్పరుచుకొని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని, జిల్లా విద్యాశాఖాధికారి డా. రవీందర్ రెడ్డి అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడలో పదవ తరగతివిదార్థులకు,మరిపెడ పాఠశాల ఉపాధ్యాయులే దాతలుగా అందించిన స్టడీమెటీరియల్ నువారుఅందించారు.ఈ సందర్భంగా జరిగినకార్యక్రమంలోవారుమాట్లాడుతూ విద్యార్థులు అకుంఠిత దీక్షతో కృషిచేసి ఉన్నత ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరుతీసుకురావాలని, ప్రతివిదార్థితనుతాను ఒకఉపాధ్యాయునిగా భావించి,లిటిల్ టీచర్ కాన్సెప్ట్ తో అభ్యసన కొనసాగించాలని అన్నారు.విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరవుతూ, ప్రతి ఛాప్టర్ వారిగా పరీక్షలు రాసినట్లయితే,అంతఃపరిశీలన శక్తి పెరిగి మెరుగైన ఫలితాలు సాధిస్తారని అన్నారు.తల్లి దండ్రులకు, సమాజానికి భారం కాకుండా, ఉన్నత విలువలతో కూడిన విద్యనువిద్యార్థులు పొందాలని, ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించి మెరుగైన ఫలితాలతో మహబూబాబాద్ జిల్లానుపదవతరగతి ఫలితాలలో రాష్ట్రంలోనే అగ్రస్థానం లోనిలపాలనివారుఆకాంక్షించారు.తదుపరి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందించి, వారితోముచ్చటించిపరీక్షలకు సంసిద్ధులను చేశారు. ఈకార్యక్రమంలో ఎ.సి.జి.ఈ. శ్రీరాములు, ఎం.ఈ.ఓ.అనితాదేవి,ప్రధానోపాధ్యాయులుఅనంతరావు,పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయబృందం, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని కేంద్ర బడ్జెట్లో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి




**మరిపెడ,డిసెంబర్16(ప్రజాజ్యోతి)** యుఎస్ఎఫ్ఐ ప్రథమ జాతీయ మహాసభలు డిసెంబర్14,15తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఆల్ ఇండియా అధ్యక్షులు ఉదయ్ అధ్యక్షతన నిర్వహించిన మహాసభ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు తొలిసారిగా జాతీయ మహాసభలో తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపునుండి ప్రసంగించడం జరిగిందని వారుఅన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ప్రైవేటుయూనివర్సిటీల కు అనుమతులు ఇవ్వకుండా ప్రభుత్వ యూనివర్సిటీల్ని తీసుకురావాలని ప్రభుత్వ యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని విద్యారంగానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేయాలని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని దేశంలో మెడికల్ కళాశాలలు ప్రత్యేకంగా కేటాయించాలని ఈ మహాసభలు కేంద్ర విశ్వవిద్యాలయాలు కు పెద్దపీట వేయాలని వారు మాట్లాడుతూ అనేక అంశాల పైన ప్రతి రాష్ట్రం నుంచి వచ్చినటువంటి డెలిగేట్స్ కు కేంద్ర ప్రభుత్వం ప్రవేటు విద్యాసంస్థల ను ప్రోత్సహించకుండా మన ఉద్యమాలు ఉండాలని ప్రభుత్వ విద్యా విద్యారంగాన్ని కాపాడడం కోసం ప్రతి పేద విద్యార్థికి విద్యఅనేది. అంగట్లో సరుకులాగా మారకుండా విద్య అనేది ప్రతి పేదవాడికి అందే విధంగా మన పోరాటం అన్ని రాష్ట్రాల్లో దేశవ్యాప్తంగా ఉండాలని వీరబాబు మాట్లాడుతూ ప్రతి రాష్ట్రంలో ఉన్నటువంటి మన సంఘ నాయకులు పేద విద్యార్థికి విద్య అనేది అందకపోతే మరెన్నో ఉద్యమాలకు సిద్ధము అవ్వాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అధ్యక్షులు ఆల్ ఇండియా కార్యదర్శి వివిధ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు,రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ముఖ్య నాయకులు కార్మిక సంఘ నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం సిపిఐ జాతీయ నాయకులు ఎం సిపిఐ వివిధ రాష్ట్రాల నాయకులలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- ✻ కేరళ తరహాలో ఇందిరమ్మ ఇంటికి 10 లక్షలు ఇవ్వాలి
- ✻ సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య

**మరిపెడ,డిసెంబర్16(ప్రజాజ్యోతి)** జమిలిఎన్నికలపేరుతోప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు.మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో సోమవారం సిపిఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం సీనియర్ నాయకులు నందిపాటి వెంకన్న అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అలవాల వీరయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజమిలి ఎన్నికలను 23 పార్టీలు 233 మంది ఎంపీలు వ్యతిరేకిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ మొండిగా వ్యవహరిస్తూ కేంద్ర ప్రభుత్వం బలవంతంగా బిల్లు పాస్ చేయాలని కుట్రలు చేస్తుందని వీరయ్య ధ్వజమెత్తారు. 2374 కోట్ల రూపాయలు దేశ సంపదను దోచుకోని దేశానికి మచ్చతెచ్చినపెట్టుబడిదారుడు.ఆదాని ని కేంద్ర ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని వీరయ్య కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.77 స్వతంత్ర భారతవాని లో బిజెపి అధికారంలోకి వచ్చినక పదేండ్ల కాలంలో 100 లక్షల కోట్లు అవినీతికి పాల్పడిందని ఆరోపించారు.ఈ దేశంలో సంపద సృష్టించిన కార్మికులు మరో పక్క అర్థాకళితో అలమటిస్తుంటే దేశాన్ని దోచుకున్న382మందిపెట్టుబడిదారులకు కేంద్ర ప్రభుత్వం రాయితీ ఇచ్చిందని ఇది ఎక్కడి నీతిఅని ఈ దేశం ఎటువైపు పోతుందని ప్రశ్నించారు.? 12 లక్షల రూపాయలు కేటాయిస్తే దేశంలో ఉన్న రైతులందరికీ అప్పులు మాపి చేయవచ్చని ప్రభుత్వానికి గుర్తు చేశారు.దేశంలో ఉన్న వ్యవసాయ కూలీలకు దినసరి కూలి 600 రూపాయలు చెల్లించిన రెండు లక్షల కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు. దేశాన్ని అధోగతి పాలు చేస్తూ ఆర్థిక సంక్షోభం వైపు పాలకులు మళ్ళిస్తున్నారని విమర్శించారు.77 సంవత్సరాల కాలంలో బిజెపి, కాంగ్రెస్ విధానాలపై ప్రజలు విసిగిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దీంతో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి ఉద్యోగ ఉపాధి దెబ్బతింటుందన్నారు. దేశంలో ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న కాలంలో మన దేశం మరో శ్రీలంక తరహాలో కమ్యూనిస్టులు వా మపక్ష ప్రభుత్వం అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎంతో దూరం లేవన్నారు. కార్మికులు ఉద్యోగ వర్గాలు కన్నెరచేస్తే ఈప్రభుత్వంకుప్పకూలిపోతుందన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చి ప్రథమవార్షికోత్సవంనిర్వహించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను ఆవిరి చేసే విధంగా చూస్తుందన్నారు. పేదలకు ఇస్తామన్న ఇండ్లు ఇవ్వకపోగా జాక్యం చేస్తుందన్నరు.కేరళ వామపక్ష ప్రభుత్వం తరహాలో ప్రతి ఇంటికి 10 లక్షల రూపాయలు గృహ నిర్మాణానికి ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా పేదోడి ఇంటి కోసం 10లక్షల రూపాయలు కేటాయించి చెల్లిస్తామని ప్రకటించిన కేరళవామపక్ష ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి విజయన్ కు ఆయన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) మండల కార్యదర్శి గుండాగానీ మధుసూదన్, మండల నాయకులు బాణాల రాజయ్య,జిన్నా లచ్చయ్య, కొండ ఉప్పలయ్య, గ్రామ సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న, కామీడ్ల వెంకన్న,జినక సైదులు,జామ్మూర్తి, జిన్నా మాధవి, నందిపాటి ఉప్పలమ్మ తదితరులు ఉన్నారు.

## సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో కలెక్టర్ తనిఖీ



**వరంగల్ తూర్పు ,16 డిసెంబర్ 2024 ప్రజాజ్యోతి:** వరంగల్ లోని సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఇన్ పేషంట్, ఔట్ పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతోపాటు ల్యాబ్,పరిపాలన విభాగం, ఆంటీనేటల్ వార్డ్, లేబర్ గది, పోస్ట్ నెటల్ వార్డ్, ఆపరేషన్ థియేటర్,ఫార్మసీ స్టోర్, కిచెన్ లను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ ఆరాతీశారు. సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. సమీకృత సలహా పరీక్ష(ఐసీటీసీ) కేంద్రాన్ని, అదేవిధంగా ఆసుపత్రిలోని హెచ్ఐవి టెస్ట్ సెంటర్ను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలు నవజాత శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. ఆసుపత్రిలో ఏవైన ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించే వివిధ జబ్బులకు సంబంధించిన వివరాలతో కూడిన జాబితాను ప్రదర్శించేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలతో అందుతున్న వైద్యం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రికి ప్రతి రోజు 300 మంది పేషంట్లు వస్తున్న దృష్ట్యా ప్రస్తుతమున్న రెండు ఓపి కౌంటర్లకు అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరుచుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వంటగదిను కలెక్టర్ స్వయంగా సందర్శించి సరుకుల నాణ్యతను, వండిన వంట పదార్థాలను పరిశీలించారు.ఆసుపత్రి డాక్టర్లతో పాటు సిబ్బంది అందరికీ బయోమెట్రిక్ అటెండెన్స్ తో పాటు ఐ డి కార్డులు అందజేయాలన్నారు.ఆస్పత్రి ఇరువైపులా వెంటనే సీసీ కెమెరాలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేషెంట్లకు ప్రతి ఔషధం ఆస్పత్రి నుండే అందజేయాలని బయట నుండి పేషెంట్ల ద్వారా తెప్పించినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఫార్మసీలో అధికంగా తక్కువగా వినియోగించే ఔషధాల వివరాలు ఫార్మసిస్టును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో మల్టీ ప్యారా మానిటర్ను ప్రారంభించారు.ఆసుపత్రిని, పరిసరాలను పరిశీలించి పనికిరాని వస్తువులను పరిసరాలలో పేరుకొని ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. పరిసరాలలో ఎలుకల నివారణ నిమిత్తం కాంక్రీట్ వేయాలని సూచించారు.పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా వారి సౌకర్యార్థం కావలసిన పరికరాలు, సిబ్బంది తదితర వివరాలను ఉన్నతాధికారులకు పంపుటకు గాను వెంటనే సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, ఆర్ ఎం ఓ లు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ సత్య జిత్ రే, ఏవో సాజిద్, వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.






## జి ఓ నెంబర్ 51వెంటనే రద్దు చేయాలి

**కొత్తగూడ డిసెంబర్ 16(ప్రజాజ్యోతి )** అనుబంధ తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ ఐ ఎఫ్ టీ యూ శివ బాబు ఈరోజు స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ యూనియన్ కొత్తగూడ మండల సభ గుగ్గిళ్ళ వెంకన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సభకు ముఖ్య అతిథులుగా శివబాబు తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ మరియు ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ లు హాజరై ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులకు ఎనిమిది గంటల పనిని అమలు చేయాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేసి మున్సిపల్ కార్మికుల లాగానే వేతనం ఇవ్వాలని వారు ప్రభుత్వాని డిమాండ్చేశారు.జీవో నెంబర్ 51 ని వెంటనే రద్దు చేయాలి. ఈ జీవో మూలంగా పంచాయతీ కార్మికులను అన్ని పనులు చేయించడం నీళ్లు వేయడం, కరెంటు పని, డ్రైవర్ సఫాయి పనులు చేపి స్తూన్నారు. కారోబార్/ బిల్లు కలెక్టరులకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని చలికాలంలో కార్మికులకు రెండు చలి కోట్లు ప్రభుత్వమే ఇవ్వాలని వారుడిమాండ్ చేశారు. అనంతరం ఐ ఎఫ్ టి యు అనుబంధ తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక యూనియన్ కొత్తగూడ మండల నూతన కార్యవర్గాన్ని 15 మందితో ఏకాగ్రీవంగా సభ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు: కల్తీ రమణయ్య. ఉపాధ్యక్షులు : కల్తీ సుమన్సహాయ కార్యదర్శి: ఐలబోయిన నరేష్,కోశాధికారి: చెన్నూరి వేణులను ఎన్నుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు కొత్తగూడ ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు, గ్రామపంచాయతీ కార్మికులుఆలూరి సాంబయ్య, ముసుకు రమేష్, సారక్క, కల్తీ రమణయ్య, ఇర్ప శ్రీను, సుమన్, కవిత, స్వరూప, బిక్షపతి, భద్రయ్య, ఎస్.కె నవీన్ సాబ్, వాసంపాపయ్య ,ధర్మయ్య, మురళి, అజయ్, సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

**- అయ్యప్ప సేవా పరపతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**

**వరంగల్ సిటీ, ప్రజాజ్యోతి:** నగరంలోని రంగశాయిపేటలో అయ్యప్ప స్వామి గ్రామ మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. రంగసాయిపేట అయ్యప్ప సేవ పరపతి సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు కొల్లూరి యోగానంద్ గురుస్వామి (23వ సారి) పర్యవేక్షణలో గ్రామ మహా పడిపూజను వైభవోపేతముగా నిర్వహించారు. స్థానిక బీరన్న స్వామి దేవాలయ ప్రాంగణంలో సుందరంగా అలంకరించిన వేదికపై అభిషేక ప్రియుడు అయ్యప్ప స్వామిని ప్రతిష్ఠించి పదునెట్టాంబడి పూజను ఘనంగా నిర్వహించారు. స్వామి శరణం.. అయ్యప్ప శరణం.. అంటూ మాలధారులు, భక్తులు శరణు ఘోషతో అయ్యప్ప స్వామి పడిపూజను కనులారా వీక్షించి తరించారు. పడిపూజకు గ్రామంలోని వందలాదిమంది అయ్యప్ప మాలధారులు, భక్తులు హాజరయ్యారు. గురుస్వాములు, వేద బ్రాహ్మణులైన వెలిదే నరసింహమూర్తి, వెలిదే ప్రదీప్ శాస్త్రీ ల మంత్రోచ్ఛారణలతో అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం కమనీయంగా కన్నుల పండగగా జరిగింది. అయ్యప్ప అభిషేకం వీక్షించిన భక్తులు, మాలాధారులు తన్మయత్వం చెందారు. వివిధ రకాల పంచామృతాలు, పండ్లతో అయ్యప్ప స్వామిని అభిషేకించారు. కొల్లూరి యోగానంద్ గురుస్వామి ఆలపించిన అయ్యప్ప కీర్తనలతో, భజనలతో బీరన్న దేవాలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు బిక్ష, భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమానికి బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కర్నె రవీందర్, కత్తి ఎల్లాగౌడ్, బజ్జూరి వీరేశం, అనుమాండ్ల రమేష్, గంద్రాతి కుమార్, పాల రంజిత్, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, కుంట శ్రీధర్, అడుప వేణు, కంచ మల్లయ్య, సుధాకర్, దయాకర్, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు, మహిళలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుండి ఉపాధిహామీ పనులు ప్రారంభం

కూలీలకు అవగాహనా కల్పించినా: టి.ఏ ఫకీరా

**చింతపల్లి డిసెంబర్ 16( ప్రజాజ్యోతి)** గ్రామీణ నిరుపేదలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పిస్తున్నారు.100 రోజుల పనులను కూలీలు పని కోరినప్పుడల్లా పని చూపించే విధంగా ప్రభుత్వాలు ఈ పథకాన్ని రూపొందించాయి.ఉపాధిహామీ పథకం కింద చింతపల్లి మండలంలోని ఇప్పటికే



కొన్ని పనులు కొనసాగుతున్నాయి.చింతపల్లి మండలం తీర్మలాపురం గ్రామంలోని ఉపాధిహామీ పనులను పున ప్రారంభిస్తున్నట్లు టెక్నికల్ అసిస్టెంట్ ఫకీరా తెలిపారు.గ్రామంలోని ఉపాధి కూలీలకు ఉపాధి పనులపై అవగాహనా కలిపించారు. ఉపాధిహామీ పనుల సహాయంతో వరద కట్టలు వేస్తె భూగర్భ జలాలు పెంచుకోవచ్చున్నారు.దీంతో పాటు పంటపొలాల్లల్లో సారవంమైన నేల కొట్టుకుపోవడంతో పంట దిగుబడి తగ్గుతుందని అందుకే పంట పొలాల్లో కూడా భూగర్భ జలాలతో సారవంతమైన నేల పెంచుకోవడం కోసం ఉపాధి పనులు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని కూలీలతో పాటు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా ఉపాధి పనులు చేయాలనుకుంటే ఉపాధి హామీ కార్డు లేకున్నా,, నూతనంగా కార్డులో పేరు నమోదు చేసుకోవాలన్నా ఆధార్ కార్డు,బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ తో జాతపర్చి ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ఫకీరా. సీనియర్ మేట్ జోగు జ్యోతి. గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గాదరి జన్మదిన వేడుకలు

**తుంగతుర్తి, డిసెంబర్ 16, (ప్రజా జ్యోతి):**
తుంగతుర్తి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి చౌరస్తా



పార్టీ శ్రేణులు, మహిళా కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుండగాని కవితా రాములు గౌడ్, మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మి, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు, దొంగరి శ్రీను, గుడిపాటి వీరయ్య, మల్యాల రాములు, తాటికొండ సోమ లక్మి, రెగటి మంజుల,అకారపు మంజుల. బొంకూరి విమల,కలకొట్ల నర్సమ్మ,ప్రేమలత,మాచర్ల బొందమ్మ,చింతకుంట్ల ముత్తమ్మ, గుగులోతు వీరోజీ,పోలేపాక సోమయ్య, గోపగాని శ్రీనివాస్, దాసు, తడకమల్ల రవికుమార్, ఉప్పుల నాగమల్లు, వెంకటేష్, పరమేష్ తో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాలకు క్విజ్ దోహదం

మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్

**తుంగతుర్తి, డిసెంబర్ 16, (ప్రజా జ్యోతి):**
పోటీ ప్రపంచంలో రాణించేందుకు, విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు క్విజ్ పోటీలు దోహదపడతాయని తుంగతుర్తి మాజీ ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్ అన్నారు.సోమవారం మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని మండల కేంద్రంలోని డి ఆర్ ఆర్ ఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఏర్పాటుచేసిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 12 పాఠశాలల నుండి 12 టీంలు పాల్గొనగా మొదటి బహుమతి జెడ్ పి హెచ్ ఎస్



గోట్టిపర్తి 3016, ద్వితీయ బహుమతి తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు 2016, తృతీయ బహుమతి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల తుంగతుర్తి 1016 లను గెలుపొందారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి టీంను అభినందిస్తూ గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్విజ్ మాస్టర్ గా గోపగాని లింగమూర్తి,మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, మాజీ సర్పంచ్ తునికి సాయిలు నాయకులు గునిగంటి సంతోష్, గోపగాని శ్రీనివాస్, నాగమల్లు, వెంకన్న, రవికుమార్,వెంకటేష్, మల్లికార్జున్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరులో ఘనంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ జన్మదిన వేడుకలు

### కేకును కట్ చేసిన పట్టణశాఖ అధ్యక్షులు నాగులపెవల్లి దేవగిరి

**అడ్డగూడూర్ డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)**
అడ్డగూడూర్ మండల కేంద్రంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం రోజున అడ్డగూడూర్ పట్టణశాఖ అధ్యక్షులు నాగులపెల్లి దేవగిరి ఆధ్వర్యంలో ఘనంగా కేకును కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ఎంతోమంది పేద విద్యార్థులకు తోడ్పాటు కల్పించి ఉన్నత ఉద్యోగాలకు తోడ్పాటు అందించిన యువ నాయకుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య,మాజీ ఉప సర్పంచ్ వడకాల రణధీర్ రెడ్డి మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్,బిఆర్ఎస్వీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్, బిఆర్ఎస్ పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి ,బిఆర్ఎస్ వై పట్టణ అధ్యక్షులు గూడెపు నరేష్ బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు,బాలెంల బాబు మహాజన్ వార్డు మెంబర్లు పురుషోత్తం రెడ్డి,పూజారి సైదులు,గూడెపు రేవతిపరమేష్,బిఆర్ఎస్ మండల పట్టణ నాయకులు బాలెంల అయోధ్య,వరిగడ్డి లోకేష్,బాలెంల పరుశురాములు,బాలెంల రామక్రిష్ణ,బాలెంల నర్సింహ, పయ్యావుల మత్స్యగిరి, పయ్యావుల మహేష్,బాలెంల మల్లయ్య,బాలెంల బాబు,గూడెపు మహేష్,బాలెంల సోమయ్య,బాలెంల మల్లిస్వామి, గజ్జెల్లి బాబు,బోడ చింటు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాసుపత్రిలో కావలసిన అన్ని వైద్య సౌకర్యాలను కల్పించాలి

### ఫిజీషియన్ తో పాటు, ఆంకాలజిస్ట్, గుండె వైద్య నిపుణులు, స్పెషలిస్ట్ లను ఏర్పాటు చేయాలని

### అవసరమైన నిధులను మంజూరు చేస్తాం

### ఐసియు, ఎమర్జెన్సీ వార్డుల్లో 24 గంటల వైద్యులు అందుబాటులో ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ.. ప్రతి వార్డు పరిశీలన

**నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన జాతీయ క్యాన్సర్,





మధుమేహ,గుండె నియంత్రణ కేంద్రంలో అవసరమైన అన్ని వైద్య సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం ఆమె జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేయనున్న జాతీయ క్యాన్సర్, మధుమేహ,గుండె నియంత్రణ కేంద్రాన్ని తనిఖీ చేసి సౌకర్యాలను పరిశీలించారు. ఈ కేంద్రంలో ఫిజీషియన్ తో పాటు, ఆంకాలజిస్ట్, గుండె వైద్య నిపుణులు,అవసరమైన అన్ని మౌలిక వసతులను, స్పెషలిస్ట్ ను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇందుకు అవసరమైతే నిధులను మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రి లోని క్యాజువాలిటీ, సిటి స్కాన్, ఎస్ఎన్సియు, ఎమర్జెన్సీ, ఐసీయు వార్డులను పరిశీలించారు. ఐసియు, ఎమర్జెన్సీ వార్డుల్లో 24 గంటల సేవలందించే విధంగా వైద్యులు అందుబాటులో ఉండాలని, ఆసుపత్రి ద్వారా మెరుగైనసేవలు అందించే విధంగా చూడాలని చెప్పారు.ఆస్పత్రికి వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు,ఐసియు, ఎస్ ఎన్ సియు ద్వారా అనందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. డయాగ్నిస్టిక్, ల్యాబ్ పరీక్షల ను పరిశీలించారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ అరుణకుమారి, డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్, డిప్యుటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ప్రభుత్వాసుపత్రి డాక్టర్లు, తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

### నియోజకవర్గాలలో క్రిస్మస్ వేడుకల విందు ఏర్పాటు చేయాలి

### ఆర్డీవోలు, తహసిల్దారులు అందుకు చర్యలు తీసుకోవాలి

### నూతన ఇందిరమ్మ దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రాల్లో తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ప్రజావాణి ఫిర్యాదులపై ఆమె సమీక్షించారు. రెవిన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యుత్ , వ్యవసాయ తదితర శాఖల వద్ద ఫిర్యాదులు ఎక్కువగా పెండింగ్లో ఉన్నాయని, ఈ శాఖల అధికారులు ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పరిష్కరించాలని చెప్పారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, ముఖ్యంగా ఫిర్యాదుల పరిష్కారం వేగంగా ఉండాలని అన్నారు. వచ్చే వారం నాటికి అన్ని శాఖలు సాధ్యమైనంత ఎక్కువ ఫిర్యాదులను పరిష్కరించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సంవత్సరం క్రిస్మస్ వేడుకలలో భాగంగా అన్ని నియోజకవర్గాలలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా విందు ఏర్పాటు చేయాలని, ఇందుకు





సంబంధించి ఆర్డీవోలు, తహసిల్దారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇస్తే ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల్లో తీసుకోవాలని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారు తిరిగి దరఖాస్తు చేసుకోకూడదని ఆమె కోరారు.కాగా ఈ సోమవారం 50 మంది ఫిర్యాదు దారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ అమరేందర్, జెడ్పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

## మభ్యపెట్టి, మాయ చేసి అధికారంలోకి..

### వృద్ధులను మహిళలను వికలాంగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### తుంగతుర్తిలో కాంగ్రెస్ పార్టీని దుయ్యబట్టిన మహిళ లోకం



**తుంగతుర్తి, డిసెంబర్ 16, (ప్రజా జ్యోతి):**
మాయమాటలతో మభ్యపెట్టి అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మాజీ ఎంపీపీ, గుండగాని కవితా రాములు గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మహిళా



మండల కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మమ్మ విమర్శించారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటకొండ సీతయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలపై బీఆర్ఎస్ పార్టీ మహిళల కార్యకర్తలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీలు కవితా రాములు గౌడ్, తాటికొండ సీతయ్య లు మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా పూర్తి స్థాయిలో హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నదని ఆరోపించారు.అబద్ధపు, అసత్య ప్రచారాలతో మహిళలు, వృద్ధులు వికలాంగుల తో పాటు రైతులను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మళ్లీ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు పెరుగుతున్నాయని, వేసవికాలం నాట్లు మొదలైన ఇప్పటికే ఎస్సార్ ఎస్పీ కాలువల ద్వారా నీరు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. మండల వ్యాప్తంగా జనం నుంచి ఒకటే మాట వినిపిస్తుందని తప్పుదారి కాంగ్రెస్ కు ఎన్నికల్లో ఓటేశామని ఈరోజు ప్రజలు బాధపడుతున్నారని ఎద్దేవ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీలను చూసి మోసపోయామని పలువురు మహిళలు చెబుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి కల్లబొల్లి కబుర్లు కట్టిపెట్టి జనం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు, దొంగరి శ్రీను,దుర్గయ్య, గుడిపాటి వీరయ్య, మల్యాల రాములు, గుగ్గులోతు వీరోజి, మహిళా నాయకురాలు లు తాటికొండ సోమలక్మి, రెగటి మంజుల,అకారపు మంజుల, బొంకూరి విమల,కలకొట్ల నర్సమ్మ,ప్రేమలత,మాచర్ల బొందమ్మ,చింతకుంట్ల ముత్తమ్మ, మండల నాయకులు పొలేపాక సోమయ్య, గోపగాని శ్రీనివాస్, దాసు,తడకమల్ల రవికుమార్, ఉప్పుల నాగమల్లు, కొండగడుపుల వెంకటేష్, పరమేష్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని రైతు చైతన్య యాత్ర

**నడిగూడెం, డిసెంబర్ 16, ప్రజా జ్యోతి:**
మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య కోరారు. సోమవారం నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, నారాయణపురం, సిరిపురం గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించిన రైతు చైతన్య



యాత్రలో ఆయన రైతులతో మాట్లాడారు. రోజు రోజుకు వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగు మందుల వినియేగం పెరుగుతుందని దీంతో మనుషులకు మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ తో పాటు అనేక రకాల జబ్బులు సోకుతున్నాయాన్నారు. భవిష్యత్లో మానవుల మనుగడ కారువుతుందన్నారు. కాబట్టి ఇప్పటి నుండే ప్రతి రైతు ఎలాంటి రసాయన మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. నేలసారం పెరగాలంటే పచ్చిర్త పంటలతో పాటు పశువుల పెంట, జీవామృతం, ఘన జీవామృతం వాడాలన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. పంటపై ఆశించే చీడ, పీడల నివారణకు ఇంటి వద్దనే సహజ సిద్ధంగా ద్రావణాలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు బెడ్ షీట్లు పంపిణీ

**తుంగతుర్తి, డిసెంబర్ 16, (ప్రజా జ్యోతి):**
తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తడకమళ్ళ రవికుమార్ ఆర్థిక సహాయంతో తుంగతుర్తి మండల కేంద్రంలోని సోమవారం 10 మంది పేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య, మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, తునికి సాయిలు, కొండగడుపుల నాగయ్య, గునిగంటి సంతోష్, గోపగాని శ్రీను, బొజ్జ సాయి కిరణ్, గోపగాని వెంకన్న, బొంకురి మధు,అంజయ్య, శ్రీకాంత్,కొండగడుపుల వెంకటేష్, నాగమల్లు,మల్లికార్జున్, రాజశేఖర్, పొడేటి లతీఫ్,మధు, గోపి, ఏపూరి మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో హక్కులకు భంగం కలిగిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

**నడిగూడెం, డిసెంబర్ 16, ప్రజా జ్యోతి:**
తెలంగాణ ప్రభుత్వం ప్రజల హక్కులను ముందస్తు అరెస్టులతో కాలరాస్తూ భంగం కలిగిస్తుందని మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.పెండింగ్ బిల్లుల సాధనకై చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న



తాజా మాజీ సర్పంచులను నడిగూడెం పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని బిల్లుల చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న వారిని అరెస్టు చేయడం సోషనీయమన్నారు.

## 108 అడుగుల జాతీయ జెండా ట్రైల్ రన్ విజయవంతం

**నడిగూడెం, డిసెంబర్ 16, ప్రజా జ్యోతి:**
మండల కేంద్రంలోని రాజా వారి కోట నందు దక్కన్ ఆర్కియాలజికల్





రీసెర్చ్ అండ్ కల్చరల్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 108 అడుగుల జాతీయ జెండా ట్రైల్ రన్ విజయవంతమైనట్లు డాక్రి సంస్థ చైర్మన్ కుర్రా జితేంద్రబాబు తెలిపారు.పింగళి వెంకయ్య నడిగూడెం కోటలో రూపొందించిన జాతీయ జెండాను నడిగూడెం కోటలో ఏర్పాటు చేయటం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.జనవరి మొదటి వారంలో జాతీయ జెండా ను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆవిష్కరింప చేసి జాతి అంకితం చేయనన్నట్లు డాక్రి ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ హిమబిందు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధురాలు లక్ష్మీతులసమ్మ, సామినేని రమేష్, వంశీ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి జూనియర్ కళాశాల మైదానాన్ని అభివృద్ధి చేయాలి

**భువనగిరి,డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి క్రీడాకారులకు వాకర్స్ కు,అందుబాటులో తేవాలని బి ఆర్ ఎస్ పట్టణ శాఖ,ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఏవి,కిరణ్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ,జూనియర్ కళాశాల మైదానంను గత ప్రభుత్వం హయంలో,మాజీ ఎమ్మెల్యే పైళ్ల,శేఖర్ రెడ్డి,చొరవతో ఏ జి ఐ వారి సహకారం తో సి ఎస్ ఆర్,ఫండ్స్ నుండి గుట్టను తొలగించి,మైదానం లో మట్టిని నింపి చదును చేయడం జరిగిందని దానితో పాటు మినీఫుట్ బాల్ గ్రౌండ్ ను నిర్మించడం జరిగిందని తెలిపారు.క్రీడాకారులకు ఉపయోగ పడే గ్రౌండ్ ను వెంటనే అందు బాటులోకి తేవాలని డిమాండ్ చేసారు.



అలాగే గత ప్రభుత్వం లో అన్ని క్రీడల కోసం మరియూ వాకింగ్ రన్నింగ్, ట్రకులకు సంబధించిన ఎస్టిమేషన్లను, గతంలో ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని అన్నారు.సీఎం కప్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో నిర్వహించకుండ ఊరి అవతల నిర్వహించడం ప్రస్తుత ఎమ్మెల్యే పరాకాష్ట కు నిదర్శనమని అన్నారు.ప్రస్తుత పెండింగ్ పనులను కాంగ్రెస్, ప్రభుత్వం చొరవ తీసుకొని భువనగిరి పట్టణంలోని క్రీడాకారులకు మరియు వాకర్స్ కు వెంటనే అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని లేని యెడల క్రీడాకారుల తో కలిసి పెద్దయెత్తున ధర్నా చేసి ఎమ్మెల్యే ను అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో,పట్టణ మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ బాధితులు పోగొట్టుకున్న నగదును స్వాధీనం

## ఎస్పీ సింధు శర్మ



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)** లోక్ అదాలత్ ద్వారా సైబర్ బాధితులు పోగొట్టుకున్న నగదును రికవరీ చేసినట్లు కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ తెలిపారు.జనవరి 2024లో 1930 హెల్ప్‌లైన్‌ని సైబర్ నేరాల రిపోర్టింగ్ కొరకు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలో సైబర్ యోధులను కూడా ఏర్పాటుచేసుకోడవడం జరిగిందన్నారు.. మన రాష్ట్రం యందు టీజీ సి ఎస్ బి (తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో)జిల్లాల్లో డిస్ట్రిక్ట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలను ఏర్పాటు చేసి వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ ద్వారా గాని వెబ్సైట్ ద్వారా సైబర్ నేరాల రిపోర్టింగ్ చేయడం జరుగుతున్నదని బాదితులు పోగొట్టుకున్న నగదు భద్రపరిచే అవకాశం కలదు అన్నారు. ఈ నెల 14 న జరిగిన లోక్ అదాలత్ ద్వారా మన జిల్లాలో సైబర్ నేరస్తుల మోసలకు గురి అయిన 64 మంది బాదితులవెల కట్టలేని విలువైన రూ. 9, 14,599/- బాదితులు తిరిగి పొందే విధముగా కోర్ట్ ద్వారా వివిద బ్యాంక్ అధికారులకు ఉత్తర్వులు జారి చేయడం జరిగిందని గత లోక్ ఆధాలత్ నందు కూడా 62 కేసులలో 12 లక్షలు బాదితులకు తిరిగి ఇవ్వడం జరిగిందన్నారు. లో క్ అదాలత్ ద్వారా పరిష్కరించబడిన సైబర్ కేసుల వివరాలు 25 వేల లోపు నగదు మోసపోయిన కేసులు-(32), 25 వేల పై బడిన నగదు మోసపోయిన కేసులు-(32), మొత్తం కేసులు (64) మొత్తం నగదు-9,14,599.సైబర్ మోసాలలో ముఖ్యంగా క్రెడిట్/డెబిట్ కార్డ్ మోసాలు, ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ మోసాలు, ఎఫ్ ఈ డి ఈ ఈ , బ్లూ డార్ట్, కంపెనీల వలె నకిలీ కస్టమర్ కేర్ సర్వీస్ మోసాలు, ఆదాయపు పన్ను మోసాలు, ఏటీఎం కార్డ్‌ని బ్లాక్ చేయడం, పరిమితి పెంపుదల కె వై సి, అప్‌డేషన్, పాన్ కార్డ్ లింకేజీ, కార్డ్ రీప్లేస్‌మెంట్ రివార్డ్ పాయింట్ల పేరుతో మోసగాళ్లు అమాయక ప్రజలను మభ్యపెట్టి మోసలకు గురిచేయుచున్నారని, ప్రజలందరూ ఎప్పటికప్పుడు సైబర్ మోసాగాళ్ల మోసాల తీరులు తెలుసుకొని వాటి బారీనా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్తుతులలో కూడా ఏటీఎం పిన్ నంబర్ కానీ మన సెల్ ఫోన్ లకు వచ్చిన ఓటిపి లను ఎవరికి చెప్పొద్దని ఆమె అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించండి

*జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 16( ప్రజా జ్యోతి):** ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూ జీ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, అంగన్ వాడీ భవనాలు, తదితర సమస్యలపై అర్జీలను దరఖాస్తు దారులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల పై సమీక్షిస్తూ, ఆయా అధికారులు చర్యలు తీసుకోవాలని, పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిశీలించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలనీ, మండల అధికారులు సూపర్ చెక్ చేయాలని అన్నారు. అవసరమైన లాగిన్ లు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఇంటింటి సమగ్ర సర్వే ఆన్లైన్ లో పొందుపరచాలని తెలిపారు.ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

**కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి పట్టణం లోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. గ్రూప్ 2 రెండవ రోజున జరిగిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం రోజున తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటుచేసిన మౌలిక సదుపాయాలు త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, మెడికల్ సేవలు పై చీఫ్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. తొలుత సి.ఎస్. రూం లో ఏర్పాటుచేసిన సి.సి. కెమరా, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్, కేంద్రం లోని గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.కిష్టయ్య , డిపార్టుమెంటల్ అధికారిణి రజిత, తదితరులు ఉన్నారు.

## బాపూజీ వచనాలయ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన మీసాల సుధాకర్ రావు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నగరం లోని బాపూజీ వచనలయ కార్యదర్శి గా సోమవారం మీసాల సుధాకర్ రావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా వచనాలయ అధ్యక్షులు గడ్డం భక్తవత్సలం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం నికి ముఖ్య అతిధిగా ఉర్దూ అకాడమి చేర్మెన్ తాహేర్ బిన్ హందన్ హాజరై మాట్లాడుతూ మీసాల సుధాకర్ రావుది చిన్నపాటి నుంచి కష్టపడే తత్వం అన్నారు. రాజకీయాల కు అతితంగా అందరితో కల్పుకొని వెళ్లే మనసత్వం అన్నారు. ఈ యొక్క వచనాలయం లో అనేక సంవత్సరాల నుండి సభ్యుడిగా సేవ చేయడం జరిగుతుంది అన్నారు. కార్యదర్శి గా బాధ్యత లు స్వీకరించడం మాకు ఆనందంగా ఉందన్నారు. సుధాకర్ తో మేము ఎపుడు మాట్లాడిన ఈ సంస్థ కు మీ సహకారం ఉండాలని కోరేవాడని అన్నారు. అదే విదంగా కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు కష్టపడి నూతన భవనన్ని పూర్తి చేయాలనీ అన్నారు. తెలంగాణ లో నే నిజామాబాదు నగరానికి ఈ లైబ్రరీతో పేరు తీసుకోని రావాలని అకాడమీ చెర్మన్ తాహేర్ బిన్ హందన్ కోరారు. అదే విదంగా నూడా చైర్మెన్ కేశవేణు,రైతు సంక్షేమ కమిటీ సభ్యులు గడుగు గంగాధర్,జిల్లా గ్రంధాలయ చేర్మెన్ అంత రెడ్డి రాజా రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో కోశాధికారి బి గంగాధర్ రావు, ఉపాధ్యక్షులు భవంతి దేవిదాస్,బోగ అశోక్,మాజీ అధ్యక్షులు బంటు రాజేశ్వర్,మాజీ కార్యదర్శి బద్దూరి బాలకృష్ణ,దిగంబర్ పవర్,గంగా రెడ్డి,సంయుక్త కార్యదర్శిలు సాంబయ్య,పెంట దత్తాత్రి,సభ్యులు లక్కం రెడ్డి,అరేట్టి లక్ష్మి నారాయణ,మహమ్మద్ ఖాయ్యిమ్,ప్రతాప్ రుద్ర, ఆమంద్ విజయ్,పాటి అనిల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, డిసెంబర్ 16 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 94 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో పాల్గొని రాణించాలి



**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి బ్యూరో,డిసెంబర్16 (ప్రజాజ్యోతి);** జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 జిల్లా స్థాయి పోటీలను కలెక్టరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 సందర్భంగా జిల్లాలో గ్రామీణ, మండల స్థాయిల్లో క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని, ఈ రోజు నుండి ఈ నెల 21 వరకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుచున్నదనీ తెలిపారు. 16 ఈవెంట్స్ లో 323 క్రీడాకారులు జిల్లా స్థాయిలో పాల్గొంటున్నారని తెలిపారు. సి.ఎం. కప్ 2024 క్రీడల్లో 8000 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, ఇందులో 2000 మంది క్రీడాకారులు సెలెక్ట్ కావడం జరిగిందని తెలిపారు. గెలుపు ఓటమి లు కాకుండా పాల్గొనడం అనేది ముఖ్యం అని అన్నారు. జిల్లా స్థాయి క్రీడా కారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ ను కనబరచాలనీ తెలిపారు. జాతీయ స్థాయి క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఆటలతో పాటు చదువులో రాణించాలని అన్నారు. క్రీడల పట్ల ముఖ్యమంత్రి సానుకూలం అని, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ, జిల్లాలోని 25 మండలాల్లో 8 వేల మంది క్రీడాకారులు పాల్గొన్నారని, చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడల ల్లో రాణించాలని తెలిపారు. క్రీడల్లో ఆడి ఓడిన చింతించకూడదని , జిల్లా స్థాయి వరకు రావడం అభినందనీయమన్నారు. జిల్లాకు సి.ఎం. కప్ తీసుకు రావాలని కోరారు. జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జగన్నాథన్ మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిల్లో గెలుపొందిన క్రీడాకారులు 323 మంది జిల్లా స్థాయిలో ఆడుతున్నారని తెలిపారు. అనంతరం జిల్లా స్థాయి క్రీడలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, వార్డ్ కౌన్సిలర్ వనిత రాం మోహన్, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్, పి.ఈ.టీ.లు, పలు అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడా కారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డు అందుకున్న ఏకార్ పాషా



**రెంజల్, డిసెంబర్ 15(ప్రజాజ్యోతి ):** ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డు 2024 సంవత్సరమునకు గాను నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం సాటాపూర్ గ్రామ సర్పంచ్ ఏకార్ పాషా అవార్డును అందుకున్నారు. దేశ రాజధాని అయినా న్యూ ఢిల్లీ లో ఆంధ్ర అసోసియేషన్ ఆడిటోరియంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 17 వ నేషనల్ కన్ఫారెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధా కృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డా. యు సుభ్రమనియన్ చేతులమీదిగా ఏకార్ పాషా అవార్డు అందుకున్నారు. ఈ సందర్బంగా నల్ల రాధా కృష్ణ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, బి సీ, మరియు మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి యేటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఇండియాలోని 27 రాష్టాల నుండి సుమారుగా వెయ్యి మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ లో హాజరైనరాని తెలియజేశారు. ఈ అవార్డు అందజేసిన వారితొ పాటు ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షులు మన్వీర్ సింగ్ పర్సియ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యమ్. యమ్. గౌతమ్ తదితరులు ఉన్నారు.ఈ అవార్డును అందుకున్న ఏకార్ పాషా ను రెంజల్ మండల మేధావులు, రాజకీయవేత్తలు, నాయకులు తదితరులు అభినందించారు.

# క్రికెట్‌లో సత్తా చాటుతున్న ఆముద మణికంఠ



**రాజంపేట, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఆముద మణికంఠ క్రికెట్‌లో తన ప్రతిభను చాటుకుంటూ అందరినీ ఆకట్టుకుంటున్నాడు. ఇటీవల జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో అసాధారణమైన ప్రదర్శనతో తనదైన ముద్రవేసిన మణికంఠ, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై మరింత గుర్తింపు తెచ్చుకున్నాడు.తాజా మాజీ సర్పంచ్ ఆముద సౌమ్య నాగరాజుల కుమారుడైన మణికంఠ, ఉప్పల్ స్టేడియం వేదికగా జరుగుతున్న క్రికెట్ పోటీల్లో నిజామాబాదు ఉమ్మడి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ వారం జరిగిన తొలి మ్యాచ్‌లో 7 ఓవర్ల లో కేవలం 22 పరుగులు మాత్రమే ఇచ్చి 5 కీలక వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టును పూర్తిగా కట్టడి చేశాడు. తొలి మ్యాచ్ నుంచే తన శక్తివంతమైన బౌలింగ్ ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించి పలువురి ప్రశంసలను అందుకున్నాడు. మణికంఠ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రదర్శన ఇవ్వడానికి కృషి చేస్తున్నాను. నా లక్ష్యం జాతీయ స్థాయికి చేరుకొని దేశానికి ప్రాతినిధ్యం వహించడం అని తెలిపారు. అతని ఈ ప్రతిభను గుర్తించి కోచ్‌లు, క్రికెట్ విశ్లేషకులు ప్రశంసలతో మన్ననలు అందజేస్తున్నారు. భవి ష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పేదలకు ఎంపిక చేయాలి

-మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య



**నాగిరెడ్డిపేట్, డిసెంబర్16(ప్రజాజ్యోతి):** తెలంగాణలో ఇండ్లు లేని పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేసిన సంగతి విదితమే .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన వారికీ ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పంచాయితీ కార్యదర్శులు,అధికారులు పారదర్శకంగా చేపట్టాలని అన్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో మండల నాయకులతోపాటు, ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు పాల్గొని ఎలాంటి అవకతవకలకు తావు ఇవ్వకుండా పకడ్బందీగా సర్వే చేసి పేదవారిని అర్హులను ఎంపిక అయ్యేటట్లు చూడాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశించారని ఆయన తెలిపారు.అర్హులైన పేదలకే ఇళ్లను అందించేందుకు వీలుగా ప్రతి గ్రామం,వార్డుల వారీగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీ'లను ఏర్పాటు చేసిందని .దేశంలో ఏ రాష్ట్రం లోనూ లేనివిధంగా ఒక్కో ఇంటికీ రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు.

# మాల సంపన్నులకు అండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఎమ్మార్పిఎస్ కామారెడ్డి జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యెల్ మాదిగ

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):** మాల సంపన్నులకు అండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటను తప్పిపుచ్చే ప్రయత్నం చేస్తూ వర్గీకరణ విషయంలో కాలయాపన చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి మంథని సామెల్ మాదిగ ఆరోపించారు.సోమవారం నాగిరెడ్డిపేట మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం మాదిగలు ఉప కులాలు మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఆసన్నమైందని గుర్తు చేశారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వర్గీకరణ అమలు చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాల సంపన్నుల కొమ్ముకాస్తున్నాడని వర్గీకరణ అమలు చేసేంతవరకు మాదిగలు ఇతర ఎస్సీ కులాలు రేవంత్ రెడ్డిని నమ్మే పరిస్థితిలేదని గుర్తు చేశారు.సామాజిక ఉద్యమ నేత గౌ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముప్పై ఏళ్ల మాదిగల పోరాటం సుప్రీంకోర్టు తీర్పు ద్వారా విజయం సాధిస్తే దాని అమలుకు అడ్డు పడుతూ కొంతమంది స్వార్థపర సంపన్న మాల వర్గాలు కుట్రలు చేస్తున్నారని ఎంతమంది అడ్డు వచ్చినా వర్గీకరణ ఆగదని అందుకు యావత్తు మాదిగ జాతి సిద్ధం కావాలని అన్నారు. వేయి గొంతులు లక్ష డప్పులతో జనవరి 27 న హైదరాబాద్ లో మాదిగ కళాకారుల మహాప్రదర్శన ఉంటుందని దానిని విజయవంతం చేయాలని అన్నారు.దేశంలో ప్రపంచంలో తమ హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు జరిగాయి, జరుగుతున్నాయి.కానీ సోదర కులాలకు హక్కులు వద్దు అనే ఉద్యమాన్ని మాల సంపన్నులు చేస్తున్నారని దీనిని యావత్తు సమాజం గమనిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి పేట మండల అధ్యక్షులు తొంట సాయిలు మాదిగ, సీనియర్ నాయకులు కంతి పద్మారావు మాదిగ, కుంటోళ్ల యాదయ్య, బట్టు వెంకటరాములు మాదిగ, జిల్లా మహిళా అధ్యక్షులు సట్టిగారి లక్ష్మి మాదిగ,బానాపురం లావణ్యమాదిగ,కుంటోళ్ళనాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శబరిమాత ఊరేగింపు

--- శబరిమాత పాదుక పూజ లో పాల్గొన్న భక్తులు

-- పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**తాడ్వాయి డిసెంబర్ 16( ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని శబరిమాత మూడవరోజు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం శబరిమాత అమ్మవారి రథయాత్ర, ఊరేగింపు ప్రధాన వీధుల గుండా అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారి పాదుక పూజ నిర్వహించారు. భక్తులు మహారాష్ట్ర తెలంగాణ ఇతర జిల్లాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శబరిమాత పాదుక పూజోత్సవంలో పాల్గొని దర్శనం చేసుకున్నారు. భజనలతో సంకీర్తనలతో శబరిమాత నామస్మరణ చేస్తూ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సాంస్కృతిక కళాకారులు కళాజాత కార్యక్రమం నిర్వహించారు. జాతర చివరి రోజు కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శబరిమాత దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్న ప్రసాదం స్వీకరించారు.



# నేడు అయ్యప్ప స్వామి మహా పడి పూజ



**రాజంపేట, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవ స్థానం వద్ద అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం మహా పడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతుంది. కార్యక్రమ వివరాలు: ఉదయం 11:00 గంటలకు: అయ్యప్ప మహా పడి పూజ మధ్యాహ్నం 2:00 గంటలకు: అన్నప్రసాదం పంపిణీ సాయంత్రం 6:00 గంటలకు: అయ్యప్ప స్వామి ఊరేగింపు మరియు భజన కార్యక్రమం ఈ కార్యక్రమానికి భక్తు లు అధిక సంఖ్యలో హాజరై శభరిగిరీశుని కృపా కటాక్షాలను పొందాలని అయ్యప్ప సేవ సమితి సభ్యులు కోరుతున్నారు. భక్తులకు సూచన: సమయానికి ఆలయానికి చేరుకుని పూజా కార్యక్ర మాలలో పాల్గొని భక్తిభావంతో స్వామి కృపను పొందగలరు.

## జన్మదిన శుభాకాంక్షలు

**బిక్కనూర్ డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)** బిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన పట్లూరి ప్రశాంత్ రెడ్డి కూతురు బర్త్డే సెలబ్రేషన్ కి హాజరైన శ్రీ తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి, పెద్దమల్లారెడ్డి సొసైటీ చైర్మన్ రాజా గౌడ్, ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# యువకుడి ఆత్మహత్యాయత్నం.. కాపాడిన పోలీసులు

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్16(ప్రజాజ్యోతి):** కుటుంబ సభ్యులతో గొడవపడి ఆత్మహత్యకు యత్నించిన ఓ యువకుడిని పోలీసులు కాపాడిన ఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రాజెక్ట్ వద్ద చోటుచేసుకుంది.నాగిరెడ్డిపేట్ ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ లోని సుచిత్ర ప్రాంతానికి చెందిన అన ఫోజు వినయ్ తేజ(28) కుటుంబ సభ్యులతో గొడవపడి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రాజెక్టు వద్దకు సోమవారం వచ్చి ప్రాజెక్టులో దూకి ఆత్మహత్యకు పాల్పడుతుండగా స్థానికులు నాగిరెడ్డిపేట్ పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ప్రాజెక్టుకు చేరుకున్న కానిస్టేబుల్ చంద్రయ్య, హోంగార్డ్ కాశయ్య లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న అన పోజు వినయ్ తేజాను కాపాడి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.



# మహిళలు అందరు స్వశక్తితో ఎదగాలి



**చిన్నకోడూర్,డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** మండల పరిధి రాముని పట్ల గ్రామంలోని మహిళలందరూ స్వశక్తితో ఎదిగేందుకు కృషి చెయ్యాలి. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నాక్ సంస్థ సహకారంతో 30 రోజులు మహిళలకు కుట్లు నేర్చుకునే విధానంపై శిక్షణ కల్పించి. కుట్టుమిషన్లు అందజేయడం సంతోషకరమన్నారు. ఇలాంటి అవకాశంను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి ఇతరుల పైన ఆధారపడకుండా ఆర్థికంగా ఎదగాలి సమాజంలో అందరం నిత్య విద్యార్థులమేనని ఎంత నేర్చుకున్న. ఎంత తెలుసుకున్న. తక్కువే నాని గుర్తు చేశారు. మహిళలకు సౌకర్యార్థం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాక్ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ రాము, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీనివాస్, రజిత , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి కలలు నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

* సిద్దిపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వాసరే మల్లేశం



**చిన్నకోడూర్ ,డిసెంబర్16(ప్రజాజ్యోతి ):** మండల పరిధి రామునిపట్ల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా ఎల్లవేళలా నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటుందని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వాసరి మల్లేశం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి కలలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరు పేదలకు ఒక వరం అందించడం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. గతబి.ఆర్.ఎస్ ప్రభుత్వం అర్హులకు కాకుండా అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంద్రమ్మ గ్రామ కమిటీల మెంబర్లు బోల్లం కుమార్, పంతం రాజశేఖర్, కట్కూరి బాబు ,పంచాయతీ కార్యదర్శి కవిత, కారోబరి నారాయణ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నితిన్ గాడ్కరితో ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, బీదర్ ఎంపీ సాగర్ కాంద్రే



**జహీరాబాద్, డిసెంబర్ 16( ప్రజా జ్యోతి న్యూస్ )** సోమవారం ఢిల్లీలో పార్లమెంట్ ఆవరణంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, బీదర్ ఎంపీ సాగర్ కాంద్రే కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గాడ్కరితో సమావేశం ఐ రాష్ట్ర రహదారుల అప్గ్రేడ్ చేయమని ప్రతిపాదించరు. ఈ చొరవ మన రాష్ట్ర అవసరాలను మరింత మెరుగు పరచటానికి, కనెక్టివిటీని పెంపొందించేందు కు, మరియు రవాణా అవస్థాపనను మెరుగుపర్చడానికి జరుగుతుంది. మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోని గుర్తించ బడిన రాష్ట్ర రహదారులు (2 నోస్) వారి వ్యూహాత్మక ప్రాముఖ్యత, ట్రాఫిక్ ప్రవాహం, ప్రధాన ఆర్థిక కేంద్రాల్లో సామీప్యత మరియు భవిష్యత్ అభివృద్ధికి తోడ్పాడుతుంది.పరిశ్రమల కేంద్రంగానూ, సంగారెడ్డిల కేంద్రం గా వికారాబాద్ జిల్లా ప్రసిద్ధి చెందినది, మెదక్ కేంద్రంగా ఆటోమొబైల్ తయారీ కేంద్రాలు, సందర్శించడానికి అనేక పర్యాటక కేంద్రాలు కూడా ఉన్నాయి. ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ (ఐసిఎల్), సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ), పెన్నా సిమెంట్స్, చెట్టినాడ్ సిమెంట్స్, మరియు వికాట్ సాగర్ వంటి ప్రధాన సిమెంటు సంస్థలు తాండూర్ వద్ద స్థాపించబడ్డాయి. సమయోజనీయ, యంయస్ఎన్, ఆప్టిమస్, హానర్ మొదలైనవి, ఔషధ పరిశ్రమలు రవాణా కోసం ప్రధాన ఉపాధి వనరులు ఉన్నాయి. జాతీయ రహదారుల కోసం అప్గ్రేడ్ చేయడానికి ప్రధాన రహదారి విభాగాలు ఉపయోగం పడతాయి అని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు వరం

*సిద్దిపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వాసరి మల్లేశం

**చిన్నకోడూర్, డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):** మండల పరిధి రామునిపట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు సర్వేలో భాగంగా ముఖ్యఅతిథిగా సిద్దిపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వాసరి మలేశం పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదలకు ఒక వరము లాంటిది అని అన్నారు. గత బిఆర్ఎస్ అర్హులకు కాకుండా అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేశారు.ఆ ప్రభుత్వం లెక్కల కాకుండా. అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం పేదలకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ మెంబర్లు బొల్లం కుమార్, పంతం రాజశేఖర్, కట్కూరి బాబు ,పంచాయతీ కార్యదర్శి కవిత ,కరోబరి నారాయణ సింగ్ పాల్గొన్నారు.



# ఏడాది పూర్తైనా ఇచ్చిన హామీలు అమలు కాలే

* టీచర్లకు ఇచ్చిన హామీలు విస్మరించిన సర్కార్
* హామీలు అమలు చేయకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తాం
* టిఫిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి డిమాండ్
* హామీలు అమలుచేయాలనీ అడిషనల్ కలెక్టర్‌కు వినతి



**మెదక్ ( ప్రజాజ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయినా విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ( టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగోటి యాదగిరి, వెంకట్రామి రెడ్డి లు విమర్శించారు. టీచర్లకు ఇచ్చిన హామీలు అమలుచేయాలనీ డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీచర్ల కు ఇచ్చిన హామీలు నేటికీ నెరవేర్చకపోవడం దారుణమన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు హామీ ఇచ్చిన ప్రకారం రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న అన్ని రకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇకనుంచి ఎప్పటి బిల్లులు అప్పుడే చెల్లించాలన్నారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి ఇవ్వాల్సిన చెల్లింపులు వెంటనే అందజేయాలని వారు డిమాండ్ చేశారు.జి.ఓ.317 వల్ల స్థానికత కోల్పోయిన అందరిని బేషరతుగా సొంత జిల్లాలకు పంపాలన్నారు. పెండింగులో ఉన్న డి.ఏ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పిఆర్సి అమలు చేస్తామని మోసం చేసిందన్నారు.సీపీఎస్ ను రద్దు చేస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సంగయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాయుద్ధనౌక గద్దర్ పుస్తకాలను మాజీ మంత్రివర్యులు



* హరీష్ రావు చేతుల మీదుగా అందుకున్న బ్యాగరి వేణు.
* డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

**రాయపోల్ డిసెంబర్ 16 ప్రజా జ్యోతి:** సిద్దిపేటలో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీపుల్స్ కాన్ఫరెన్స్ ప్రజా యుద్ధ నౌక గద్దర్ సాహిత్యం,సామాజిక,ఆర్థిక,రాజకీయ, నేపథ్యం, ప్రజాయుద్ధనౌక గద్దర్ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో గద్దర్ రాసిన పుస్తకాలను మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ,గద్దర్ కుమారుడు సూర్య కిరణ్ చేతుల మీదగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగారి వేణు కు అందించారు.ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, గద్దర్ కుమారుడు సూర్యకిరణ్, డిబిఎఫ్ జాతీయ నేత శంకర్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, రిటైర్డ్ ప్రిన్సిపల్ పాపయ్య ,సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు,శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ చైర్మన్ తెలంగాణ సాహిత్య అకాడమీ సిద్దార్థ రెడ్డి,యాదవ సంఘం అధ్యక్షులు శ్రీ హరి యాదవ్, సీనియర్ దళిత నాయకులు భీమసేన వివిధ ప్రజా సంఘాల నాయకులు పెద్దల చేతుల మీదుగా గద్దర్ రాసిన పాటల జీవనకణం, తరగని గని,లష్కర్, అండర్ గ్రౌండ్ పుస్తకాలను అందుకోవడం చాలా సంతోషకరమైన అవకాశం అన్నాడు.అందించిన పెద్దలందరికీ జై భీమ్ ల అన్నాడు.ప్రజా యుద్ధనౌక గద్దర్ గారి పుస్తకాలను అందుకోవడమే కాదు తన ఆశయాలలో ముందుంటానని అన్నాడు.తన చివరగా చెప్పిన మాట బుల్లెట్ తో కాదు, బ్యాలెట్ తో రాజ్యాధికారాన్ని సాధించాలన్న తన మార్గంలో నిరంతరం ఉంటానని అన్నాడు. ఈ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి గద్దర్ ఫౌండేషన్ తరపున దళిత బహుజన ఫ్రంట్ తరుపున కృతజ్ఞతలు తెలిపాడు,

# ఎమ్మెల్యే రోహిత్ ఆకస్మిక తనిఖీలు

* అభివృద్ధి పై అవినీతి చీడపురుగులు వాళ్ళద్దు
* జిల్లా యంత్రాంగం
* కదలికలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తా
* ఇందిరా మహిళాశక్తి పథకం క్రింద క్యాంటిన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే
* పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గాన్ని భ్రష్టుపట్టించారు
* ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



**మెదక్ (ప్రజాజ్యోతి )** పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో మెదక్ నియోజక వర్గాన్ని అన్ని రకాలుగా పూర్తిగా భ్రష్టుపట్టించారని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆరోపించారు. సోమవారం మెదక్ పట్టణంలోని పిల్లికొట్టాల్ లోని మెడికల్ కళశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం విద్యార్థినులకు ఇబ్బందులు లేకుండా... అన్ని వసతులతో తరగతుల ప్రారంభం కావాలనే లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకం క్రింద క్యాంటిన్ ను ప్రారంభించారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ శివదయాల్, కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ లు ఉన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో మెడికల్ కళాశాలకు కేవలం కొబ్బరికాయలతో సరిపెట్టారని ఆయన ఎద్దేవ చేశారు. అంతే కాకుండా నియోజక వర్గాన్నికి ఏ మాత్రం కూడా ఒరగబెట్టింది ఏమి లేదని ఆయన పేర్కొన్నారు.

**విద్యా, వైద్య రంగంలో మెదక్ ను ముందుంచుతా....**

మెదక్ నియోజక వర్గాన్ని దశల వారీగా అభివృద్ధి పర్చడమే కాకుండా విద్యా, వైద్య రంగంలో మెదక్ ను ముందుస్థానంలో ఉంచుతానని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. సోవారం మెడికల్ కళాశాల్లో ఆకస్మిక తనిఖీలో భాగంగా ఇందిరామహిళా శక్తి పథకం క్రింద క్యాంటిన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, కౌన్సిలర్ లు దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, ఆవారి శేఖర్, లక్ష్మి నారాయణ గౌడ్, రాగి అశక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, గాడి రమేశ్, ఉమర్, శంకర్, రమేశ్ గౌడ్, లింగోజి, దేవుల, సాదిక్, ఎస్.డి. క్రిష్ణ, బాని, మాయ శ్రీను, సూఫి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మాలలను కించపరిచే మాటలు సహించం



- చరిత్ర మరిచి మాట్లాడుతున్న మందకృష్ణ జాగ్రత్త
- తప్పుడు మాటలు మాట్లాడితే లక్ష గొంతులై గర్జిస్తాం
- యావత్ సమాజాన్ని చైతన్యం చేసింది మాలలే
- భీమ్ మిషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు మందాల భాస్కర్

**రాయపోల్ డిసెంబర్ 16 ప్రజా జ్యోతి:** మాలలను కించపరిచే మాటలు మాట్లాడితే సహించబోమని భీమ్ మిషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మందాల భాస్కర్ అన్నారు. ఇప్పటికైనా మంద కృష్ణ మాదిగ తన వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు. లేనిపక్షంలో తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భాస్కర్ మాట్లాడారు. యావత్ సమాజాన్ని చైతన్యం చేసింది మాలలేనని అన్నారు. తెలుగు నేలపై జరిగిన సామాజిక, సాంస్కృతిక, విప్లవ, ప్రజాస్వామిక, రాజకీయ ఉద్యమాల్లో మాలలది త్యాగం చేసిన చరిత్ర గుర్తులేదా అని ఆయన ప్రశ్నించారు. నాటి కారంచేడు సంఘటనలో మాదిగలకు అండగా నిలిచింది మాలలేనని, మాదిగలకు న్యాయం కోసం ముందుండి పోరాడింది మాలలు కాదా అని ప్రశ్నించారు. చరిత్ర మరిచిన మందకృష్ణ నోటికొచ్చినట్లు మాట్లాడితే లక్ష గొంతులై తిరగబడతామని హెచ్చరించారు. ఈనెల 27న లక్ష డప్పులతో మాలలకు చావు డప్పు కొడతామని మంద కృష్ణ అహంకార పూరితంగా మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించారు. మాలలకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తానని వ్యాఖ్యానించారని, ఆయన తాత, ముత్తాతలు దిగి వచ్చినా త్యాగాల చరిత్ర గలిగిన మాలలను ఏమీ చేయలేరని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రులు కిరణ్‌కుమార్‌రెడ్డి, చం ద్రబాబునాయుడుతో లాబీయింగ్ చేసి తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చడానికి మందకృష్ణ ప్రయత్నం చేశారని తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో తమ పాటల ద్వారా చైతన్యం చేసిన కవులు, రచయితలను గుర్తించడాన్ని స్వాగతిస్తున్నట్లు భాస్కర్ చెప్పారు. అందులో ఆరుగురు దళితులు ఉండడాన్ని తెలంగాణ సమాజం గౌరవిస్తోందని వివరించారు. జయ జయహే తెలంగాణ రాసిన అందెశ్రీని ఎంపికచేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గాయకులుగా, కవులుగా తెలంగాణ రాష్ట్ర సాధనలో వారి సాహిత్యంతో ప్రజలను చైతన్య వంతులను చేశారని గుర్తు చేశారు. వారు ఏనాడూ మాలమహానాడు, ఎమ్మార్పీఎస్ లాంటి సంస్థల్లో పనిచేయలేదని అన్నారు. వారు కులానికి దళితులు కావచ్చేమో కానీ, వారి సాహిత్యం తెలంగాణ ప్రజలదని అభిప్రాయపడ్డారు. మాలలు మాత్రమే ఒంటరిగా ఉన్నారని, 57 ఉపకులాలు తమతో ఉన్నాయని చెప్పిన మందకృష్ణ మూడుసార్లు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి డిపాజిట్ కూడా రాకుండా ఓడిపోయిన విషయంతో ఎవరు ఎవరితోని ఉన్నారో తేటతెల్లం అయిందని గుర్తు చేశారు. మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, మంత్రి దామోదర్ రాజనర్సింహలను అవమానించిన చరిత్ర మంద కృష్ణది కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మాలలపై విషం చిమ్మే మాటలు మానుకోవాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగిరి ప్రదీప్, నాయకులు మాదాసు రాహుల్, పండుగ భానుతేజ, ప్రదీప్, మల్లికార్జున్, యశ్వంత్, అభిషేక్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదు

* కాంగ్రెస్ దుబ్బాక మండల ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఎం.కనకరాజు

**దుబ్బాక, ప్రజాజ్యోతి** గతంలో ఎంపీగా దుబ్బాక నియోజకవర్గ ప్రజల కష్టాలు, రోడ్ల మరమ్మత్తుల గురించి పట్టని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి ఇప్పుడు గుర్తుకొస్తున్నాయా అంటూ కాంగ్రెస్ దుబ్బాక మండల ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఎం.కనకరాజు విమర్శించారు సర్పంచ్ ల పెండింగ్ బిల్లులను చెల్లించకుండా ఎగ్గొట్టిన మీకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల్ని చెల్లిస్తూనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.





# భక్తిశ్రద్ధలతో దత్తాత్రేయ స్వామి పల్లకి సేవ

* ఆకట్టుకున్న నృత్యాలు స్వాగతం పలికిన మహిళ భక్తులు

**జహీరాబాద్,డిసెంబర్ 16( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝురాసంగం మండలంలోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో సోమవారం ఉదయం దత్తాత్రేయ స్వామి వారి పల్లకి సేవ భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఉదయం 10: 15 నిమిషాలకు ప్రారంభమైన పల్లకి సేవ మధ్యాహ్నం 2 గంటల వరకు శోభాయాత్ర కొనసాగింది.బర్దిపూర్, పరిసరా లకు చెందిన మహిళా భక్తులు నిండు కలశములతో పల్లకి సేవకు స్వాగతం పలికారు. పల్లకి సేవకు దత్తాత్రేయ స్వామి వారికి దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. భజన సంకీర్తనలు, మంగళ వాయిద్యాల మధ్య సాగిన పల్లకి సేవ కార్యక్రమంలో కర్ణాటక చాంగులేర్ కు చెందిన కళాకారులు చేసిన దండకాలు, ఖడ్గాలు, భజన కీర్తనలు భక్తులను ఆకట్టు కున్నాయి. ఆదివారం రాత్రి 12 గంటల వరకు భజన సంకీర్తనలు కొనసాగాయి. కర్ణాటక బీదర్ కు చెందిన విద్యార్థులు నృత్యాలు భక్తులను మంత్ర ముగ్ధులు చేశాయి. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధి పతులు అవధూతగిరి మహారాజ్, సిద్దేశ్వరా నందగిరి మహారాజ్, గ్రామస్తులు బి.కృష్ణ, రమేష్ పాటిల్, కోట శ్రీనివాస్, దత్తు స్వామి, నాగన్న పాటిల్, బోయిని ఎల్లన్న, వడ్ల సంగమేశ్వర్, న్యాల కాంతి దత్తు, వైదిక పాఠశాల విద్యార్థులు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# శబరిమలకు బయలుదేరిన ఝురసంఘం అయ్యప్ప స్వాములు



**జహీరాబాద్, డిసెంబర్ 16( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝురాసంగం గ్రామానికి చెందిన పలువురు అయ్యప్ప స్వాములు గత 41 రోజులుగా అయ్యప్ప దీక్షను తీసుకొని సోమవారము నాడు శబరిమల అయ్యప్ప దర్శనం నిమిత్తం ఇరుముడి కట్టి యాత్రకు బయలు దేరారు. 41 రోజుల దీక్షల పూర్తి అనంతరం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు ఇరుముడి కట్టారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర్ స్వామి గ్రామ ప్రజలు భక్తులు హాజరై అయ్యప్ప స్వాములకి పూలమాలతో ఘనంగా సన్మానించి యాత్ర సుఖపదంగా సాగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకలు ఇచ్చారు. అనంతరం ప్రత్యేక బస్సులలో శబరికి తరలివెళ్లారు.

# ఘనంగా బేతెస్థ మందిరంలో క్రిస్మస్ సంబరాల వేడుకలు



**జహీరాబాద్, డిసెంబర్ 16( ప్రజా జ్యోతి న్యూస్)** బేతెస్థ పరిశుద్ధాత్మ ప్రార్థన మినిస్ట్రీస్ వారు నిర్వహించిన క్రిస్మస్ వేడుకల సంబరాలు బహు ఘనంగా ముగిశాయి. క్రీస్తు పురం పులిలొంకా రేజింతల్ శివార్ నాల్కల్ మండలం బేతెస్థ పరిశుద్ధాత్మ ప్రార్థన మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ ఆధ్వర్యంలో గత రెండు రోజులు గా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు బహు ఘనంగా ముగిశాయి. శనివారం రాత్రి జరిగిన ప్రార్థన కూడికలో రెవరెండ్ పాస్టర్ మూర్తి రాజు కాకినాడ వాక్యోపదేశం చేశారు. ఆదివారం సాయంత్రం జరిగిన క్రిస్మస్ సంబరాలలో రెవరెండ్ డాక్టర్ పాస్టర్ దివెన్ కుమార్ రాక్ చర్చ్ హైదరాబాద్ వాక్యోపదేశం చేస్తూ ఏసుక్రీస్తు జన్మించిన బెత్లహేము ప్రాంతం గురించి యేసుప్రభు జనన వృత్తాంతం క్లుప్తంగా బోధించారు. ఆయన మాట్లాడుతూ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్ పాస్టర్ తో తనకు చాలా కాలం నుండి స్నేహం ఉందని ఇంతటి అరణ్య ప్రాంతంలో ఆలయాన్ని నిర్మించి దేవుని సేవ చేస్తూ వేలాది ఆత్మలను రక్షణ వైపు నడి పిస్తున్న ప్రశాంత్ పాస్టర్ ను అభినంది స్తున్నానన్నారు. దేవుని పిలుపు లేనిదే ఇది సాధ్యం కాదని ఈ సేవ ఇంకా ఎంత గానో అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు అదే విధంగా బెతిస్తా ప్రార్థన మందిరం ఈ యొక్క ప్రాంతానికి లైట్ హౌస్ గా దేవుడు ఏర్పాటు చేసి ఉన్నాడని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రేజింతల్ శ్రీనివాస్ రెడ్డి, రాయికోడ్ మార్కెట్ కమిటీ మాజీ చేర్మెన్ యేసయ్య, డాక్టర్ సుమన్ ప్రవీణ్ తది తరులు మాట్లాడుతూ క్రిస్మస్ సంబరాలలో పాల్గొనడం ఆనందంగా ఉందని క్రిస్మస్ సంబరాలలో చేరి వచ్చిన భక్తులకు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేశారు. రెవరెండ్ పాస్టర్ సాలోమొన్ రాక్ చర్చ్ వారి బృందంతో గంభీరమైన స్తుతి ఆరాధన జరిగించారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు.చిన్న పిల్లల క్రిస్మస్ కిట్, క్రిస్మస్ సంగీ తాలుపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రమేష్ బాబు, రజినీకాంత్, బ్రదర్ జార్జ్, జాన్, ప్రసన్న కుమార్, ఎఫ్రాయిమ్, సంపత్ కుమార్, యోహాన్,జైపాల్ పోలీస్, జైపాల్ మహీంద్రా, శాంసన్, అశోక్ డాక్టర్, వినోద్, నర్సింలు, రంజిత్, రాజు, దేవయ్య, జాన్ డాక్టర్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోమిన్ పేటలో ఎంఎం డైరీ ప్రొడక్ట్స్ దుకాణం ఓపెనింగ్

## ఏఎంసి చైర్మన్ మహేందర్ రెడ్డి

**మోమిన్ పెట్ డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)**
గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఎం ఎం డైరీ ప్రొడక్ట్స్ దుకాణం ఓపెనింగ్ చేయడం జరిగిందని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు సోమవారం



మోమిన్ పెట్ మండల కేంద్రంలో హెూటల్ ముజిబ్ కుమారుడుముజాహి ద్ ఎం ఎం డైరీ ప్రొడక్ట్స్ దుకాణం నిమార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎం ఎం డైరీ ప్రొడక్ట్స్ దుకాణం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు పాలు పెరుగు ఐస్ క్రీమ్ కోవా పన్నీరు వంటివి దుకాణంలో లభిస్తాయని అన్నారు గ్రామీణ ప్రాంత ప్రజలకు పెళ్లిళ్లు లకు డిన్నర్ కు చిన్నచిన్న ఫంక్షన్కు లభిస్తాయని ఆయన అన్నారు సదాశివ్పేట్ వికారాబాద్ జహీరాబాద్ సంగారెడ్డి పోయే అవసరం లేవని మన కేంద్రంలో దొరుకుతాయని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి శ్రీనివాస్ రెడ్డి ఏ రాజ్ ముజిబ్ పాషా బాబా షఫీద్దీన్ షానావాజ్ హుస్సేన్ వడ్ల శ్రీనివాస్ సోయల్ తదితరులు పాల్గొన్నారు,.

## గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై కలెక్టర్ పరిశీలన

**తాండూర్, డిసెంబర్ 16 ప్రజా జ్యోతి :-** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరీక్ష కేంద్రాలను సోమవారం రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో కొనసాగుతున్న గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ రెండవ రోజు ప్రశాంతంగా జరిగాయని






పేర్కొన్నారు . తాండూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలు భాష్యం జూనియర్ కళాశాల, సేయింట్ మార్ఫ్స ఉన్నత పాఠశాల, సేయింట్ మార్ఫ్స జూబ్లీ పాఠశాలలోని పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రూప్ 2 పరీక్షలకు హాజరు కావాల్సిన అభ్యర్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షకు హాజరు కావలసిన అభ్యర్థుల శాతంపై ఆరా తీశారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఏర్పాటు చేయాల్సిన మౌలిక సదుపాయాలతో పాటు వైద్య సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు . పరీక్షలకు హాజరు అయ్యే అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అక్కడి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తో పాటు అధికారులు తదితరులు ఉన్నారు.

## తాండూర్ పట్టణంలో అండర్ డ్రైనేజ్ వ్యవస్థకు రూపకల్పన

-రూ 480 కోట్ల రూపాయల ప్రతిపాదనలు
-అధికారులకు సూచనలు చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి


**తాండూర్ డిసెంబర్ 16 ప్రజా జ్యోతి:-** జిల్లాలోనే అతి పెద్దదైనా తాండూరు మున్సిపల్



లోని డ్రైనేజీ వ్యవస్థను అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగిస్తూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు.
సోమవారం రోజు హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహరెడ్డి తో పాటు పలు విభాలకు చెందిన అధికారులతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమీక్షించారు. తాండూరు మున్సిపల్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం రూ 480 కోట్ల రూపాయల నిధులు అవసరం ఉందని దీనికి సంబంధించిన అంచనా విలువతో ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ద్వారా నిధులు విడుదలైతే తాండూర్ మున్సిపల్ రూపురేఖలే మారిపోతాయనేది స్పష్టంగా కనిపిస్తుంది.

## శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంను వెంటనే పునర్నిర్మించాలి

**పరిగి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి):**
పరిగి మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో గల శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం ను వెంటనే పునర్నిర్మించాలి పరిగి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఏవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, దేవాలయంను పునర్నిర్మాణం చేయకుండా దశాబ్దాలుగా



కాలయాపన చేస్తూ ధార్మిక కార్యక్రమాలకు, పూజా కార్యక్రమాలకు అలాగే ఉత్సవాలకు దూరంగా ఉండడం చాలాబాధాకరం అని పరిగి హిందూ ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, మార్కెట్ కమిటీ పరిగి మాజీ చైర్మన్ సైదుపల్లి బాబయ్య, హిందూ ఉత్సవ సమితి పరిగి ప్రధాన కార్యదర్శి ముకుంద నాగేశ్వర్, గ్రీన్ మర్చంట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఆకారపు రాజు, శ్రీశైలం ఆకారపు శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

# యెన్కెపల్లి కావలి దర్శన్ ముదిరాజ్ నివాసంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం

## ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత లభిస్తుంది వీరభద్ర స్వామి అన్నారు

**మొయినాబాద్ డిసెంబర్,16 (ప్రజా జ్యోతి):**
స్వామి శరణం అయ్యప్ప శరణం శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప నామ స్మరణతో యెన్కెపల్లి గ్రామం మార్మోగింది సోమవారం మండల పరిధిలోని యెన్కెపల్లి లో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామికి పూజ నిర్వహించి పూలు పండ్లు నూతన వస్త్రాలు నైవేద్యాన్ని సమర్పించారు .అనంతరం అయ్యప్ప పాటలు మాల ధరించిన అయ్యప్ప స్వాములను నృత్యాలతో ఆడుతూ పాడుతూ భక్తిశ్రద్ధలతో యెన్కెపల్లి గ్రామంలో అయ్యప్ప





అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరభద్ర స్వామి పాల్గొన్నారు . ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత లభిస్తుందని ఆయన కోరారు .అయ్యప్ప మహా పడిపూజను కావలి దర్శన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి మహా పడిపూజనుహెూరు స్వామితో మంత్రో చరణాల మధ్య అయ్యప్ప మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ పూజతో పాటు నామస్మరణతో మారు మోగింది.హెూప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఆధ్యాత్మిక చింతనతో మనిషికి ప్రశాంతత దొరుకుతుందనిహా భక్తులకు స్వామివారి దర్శనంతో పాటు తీర్థప్రసాదాలు అందించారు.దర్శన్ ముదిరాజ్. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యెన్కెపల్లిహాసన్నిధానం అయ్యప్ప స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద పలువురు నాయకులు

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 16(ప్రజా జ్యోతి)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి, వివిధ కాలనీలలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం, ఆయా కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యే పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.గాజులరామారం విలేజ్ లో సీసీ రోడ్ సాంక్షన్ చేయించినందుకు సోమవారం స్థానిక విలేజ్ వారు శ్రీశైలం గౌడ్ సన్మానించారు. అనంతరం శ్రీశైలం గౌడ్ సిసి రోడ్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కిష్టారెడ్డి, సంజీవరెడ్డి, ఎల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, యాం సాగర్, టైసన్, యశ్వంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుజిత్ రెడ్డి, ఋషి కుమార్ లక్ష్మారెడ్డి, వెంకట్ స్వామి, లక్ష్మయ్య, సురేష్ పాల్గొన్నారు



# రాష్ట్రంలో జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడానికి సీఎం కప్ క్రీడా పోటీలు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు,టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

**పండుగ వాతావరణంలో సీఎం కప్ క్రీడా పోటీలు : టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

సంగారెడ్డ,డిసెంబర్ 16 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :
రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ అంతర్జాతీయ పోటీలకు సిద్ధం చేయడం కోసం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా స్టేడియంలో జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను, %చీఎఎ% విద్యార్థుల, క్రీడాకారుల కవాతు, తోడ్పడుతాయన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు చదువులో కూడా ప్రతిభ కనబరుస్తారన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు వారికి ఇష్టమైన ఏదో ఒక క్రీడలు రాణించాలని కలెక్టర్ సూచించారు. తాను సైతం బాస్కెట్బాల్ , జిల్లా స్థాయి టోర్నమెంట్లు పాల్గొన్నట్లు అనంతరం కాలేజీ స్థాయిలో బ్యాడ్మింటన్ , టెన్నిస్ పోటీల్లో పాల్గొన్నట్లు కలెక్టర్ తెలిపారు . గెలుపు







గౌరవ వందనం స్వీకరించిన అనంతరం టార్చ్ వెలిగించి సీఎం కప్ క్రీడలను క్రాంతి వల్లూరు లాంఛనంగా ప్రారంభించారు. టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టాస్ వేసి కబడ్డీ పోటీలను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, వాలీబాల్ ఆటను టాస్ వేసి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు 27 మండలాలు ,8 మునిసిపాలిటీలు క్రీడలలో పాల్గొనడం జరిగిందన్నారు .వాటిలో ఖో ఖో ,కబడ్డీ ,యోగా ,చెస్ లలో 1000 మంది క్రీడా కారులు పాల్గొనడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని వారికి అవకాశాలు లేక వారి ప్రతిభ ప్రపంచానికి తెలియకుండా పోయిందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు రూపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్రీడలు మానసికల్లాసానికి శరీర దృఢత్వానికి క్రమశిక్షణకు ఓటములను సమంగా స్వీకరించాలన్నారు. గెలుపుతో పొంగిపోవద్దని ఓటమితో కూంగిపోవద్దని గెలుపు కోసం ప్రయత్నించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జాతీయస్థాయి క్రీడలలో పాల్గొని ఎక్కువ పథకాలు తేవడమే ముఖ్యఉద్దేశమని అన్నారు . టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశం గ్రామీణ యువతలోని ప్రతిభను వెలికితీయడం. ప్రతిభావంతులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా దేశానికి పతకాలు సాధించడమే ప్రభుత్వ లక్ష్యం అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జిల్లా లైజనింగ్ ఆఫీసర్ ఫర్ స్టేట్ లెవెల్ ,%చీ+ూ%'%ూ% జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, స్కూల్ గేమ్స్ జిల్లా సెక్రెటరీ అమూల్యమ్మ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పీడీలు, పీఈటీలు, %ఋూా% సిబ్బంది, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిఓ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా

- కళాశాల బాలికలకు నూతన వసతి గృహం నిర్మించాలని ఆర్డీవోకు వినతిపత్రం
- నూతన వసతి గృహం ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి చేయాలి
- చేవెళ్ల ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస అరుణ్ కుమార్

**చేవెళ్ల డిసెంబర్ 16( ప్రజా జ్యోతి):**
చేవెళ్లలో కళాశాల బాలికలకు నూతన వసతి గృహం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ అరుణ్ కుమార్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అరుణ్ కుమార్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. 2018లో చేవెళ్లకు ఎస్సీ బాలికల బాలుర వసతి గృహాలు మంజూరు అయ్యాయని అప్పటినుంచి ఇప్పటివరకు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు నూతన ఎంపీడీవో కార్యాలయం నిర్మించుకున్నారు, నూతన గ్రంథాలయానికి శంకుస్థాపన కూడా చేశారు కానీ ఎస్సీ బాలికలు బాలురకు సంబంధించి వసతి గృహాలకు పక్కాభవనాలు నిర్మించకపోవడం సరైంది కాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే కు చిత్తశుద్ధి ఉంటే పేద విద్యార్థులపై ప్రేమ ఉంటే వెంటనే పక్కా భవనాలు నిర్మించాలని ఎమ్మెల్యేని డిమాండ్ చేశారు. 2018లో వసతిగృహాలు మంజూరు అయితే ఇప్పటికీ పక్కా భవనాలు నిర్మించకపోవడం ఎమ్మెల్యే చేతగాని తనానికి నిదర్శనం అని అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు చేవెళ్ల నుంచి రెండు హాస్టలను వేరే ప్రాంతాలకు తరలించాలని చూస్తున్నారని మండిపడ్డారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు వెంటనే స్పందించి వచ్చే విద్యా సంవత్సరం నాటికి నూతన వసతిగృహాలు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాట నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్షులు సమీర్, కార్యదర్శి చందు, మొయినాబాద్ మండల అధ్యక్షులు చరణ్ గౌడ్, ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్ కుమార్, నవీన్, సందీప్ ,ఆసిఫ్, శివ యాదవ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసిన యువ నాయకుడు వేణు పట్వారి

**బషీరాబాద్ డిసెంబర్ 16 ప్రజా జ్యోతి**
బషీరాబాద్ మండల నవంద్గి గ్రామానికి చెందిన చెట్టుకింది సాయప్ప చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజు ఉదయం



మరణించారు విషయం తెలుసుకున్న యువ నాయకుడు వేణు పట్వారీ అంత్యక్రియల కోసం 5000 రూపాయలు ఆర్థిక సహాయం మృతుని కుటుంబ సభ్యులకు అందించారు ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**బొంరాస్ పేట్ డిసెంబర్ 16 ప్రజా జ్యోతి:**
బొంరాస్ పేట్ సై అబ్దుల్ రహ్యాఫ్ తెలిపిన వరల్డ్ ప్రకారం దుద్యల్ మండలం మరియు గ్రామానికి చెందిన నేరటి రుక్కమ్మ %ఎ/శీ% చిన్న మొగులయ్య కులం ఎస్సీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దూద్యాల్ శివారు పరిధిలోని జాఫర్ సావు పొలం వద్ద సోమవారం రోజు తన కుమారుడైనటువంటి బుగ్గప కు అందజ మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఆక్సిడెంట్ అయినట్లు శ్రీనివాస్ తెలపడంతో ప్రదేశానికి వెళ్లి చూడగా తన కుమారునికి తలపై గాయం తగిలి అక్కడికక్కడే చనిపోవడం గుర్తించడం జరిగింది. సుద్దాల గ్రామానికి చెందిన గుండ్లపల్లి నరసింహులు నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా ద్విచక్ర వాహనం టిఎస్ 34 %ఎ% 6972 నడపడం చేత ప్రమాదం జరిగిందని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# భూదేవి హిల్స్ భూముల సర్వే చెయ్యించండి

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 16(ప్రజా జ్యోతి)**
గాజులరామారం రెవిన్యూ పరిది భూదేవిహిల్స్ లో ప్రభుత్వ,ప్రైవేట్ భూములు ఓవర్లాపింగ్ సమస్య ఉందని దానిని అసారా చేసుకొని భూకబ్జాదారులు ప్రభుత్వ



భూమిని కూడా తన భూమే అని చెప్పి ప్లాట్లుగా చేసి సుమారు 15 నుండి 20లక్షలకు అమ్ముతు ప్రజలను మోసం చేస్తున్నారని కావున వెంటనే సర్వే నిర్వహించి ఎంత ప్రభుత్వ భూమి,ప్రైవేట్ భూమి ఉందో తేల్చాలని నేడు కలెక్టరేట్లో ప్రజావాణి సందర్భంగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా వరు మాట్లాడుతూ 2018లొ కోర్టు సర్వే చెయ్యాలని ఆదేశాలు ఇచ్చినప్పటికి నేటికీ కూడా సర్వే చెయ్యకపోవడం అధికారుల పనితీరు ఎలా ఉందొ తెలియచేస్తుందని,అధికారుల నిర్లక్ష్యానికి కారణం అలసత్వమా లేక భూకబ్జాదారులతో ఏమైనా లాలూచి పద్దారా అని ఆలోచించాల్సి వస్తుందని వెంటనే సర్వే చెయ్యకపోతే అదే కోర్టుకు అధికారులను పిలిపించాల్సి వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి వెంటనే డీ ఐ పిలిపించి సర్వే కోసం ఏర్పాట్లు చేసుకొని హద్దులు తేల్చాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ పాల్గొనడం జరిగింది.

# కంగ్రాట్స్ డా. ఎల్లంపల్లి నర్సింలు

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 16(ప్రజా జ్యోతి)**
ఈ నెల ఒకటో తారీఖున ముంబైలోని సోఫియా భాభా ఆడిటోరియం లో జరిగిన



కాన్వకేషన్ లో సీనియర్ జర్నలిస్ట్ ఎల్లంపల్లి నర్సింలు కు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా టీఎస్ ఓయూ జేఏసీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు దరువు అంజన్న శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి మరోజు సుధాకర్, సీనియర్ జర్నలిస్ట్ జుట్టు సాయిలు, నాగుల సాయిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఎంపీటీసీ అవార్డుకు సత్యనారాయణ చారి ఎంపిక

**- ఢిల్లీలో ఉత్తమ ఎంపీటీసీ అవార్డు అందుకున్న సత్యనారాయణ చారి**

**చేవెళ్ల డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):**
బహుజన సాహిత్య అకాడమీ 17 నేషనల్ కాన్ఫరెన్స్ ఉత్తమ ఎంపీటీసీలకు జాతీయ అవార్డులను ప్రదానం చేసింది. ఢిల్లీలో జరిగిన అవార్డు మహెూత్సవంలో చేవెళ్ల మండలం అల్లవాడ గ్రామం మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారికి జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ ఉత్తమ ఎంపీటీసీ జాతీయ అవార్డు ను అందజేశారు. సమాజ సేవకు అంకితమై సేవలో ప్రతిభ కనబరిచిన 27 రాష్ట్రాల చెందిన ప్రజా ప్రతినిధులకు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చారి మాట్లాడుతూ... గ్రామంలో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ ఉత్తమ ఎంపీటీసీ అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేస్తానని అన్నారు. సత్యనారాయణ చారికి ఎంపీటీసీ నేషనల్ ఉత్తమ అవార్డు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ గౌతం మల్లేష్ వివిధ రాష్ట్రాల ప్రముఖులు పాల్గొన్నారు.



## ఏపూరి బ్రహ్మంను పరామర్శించిన సిపిఐ నేతలు

**ఇల్లందు టౌన్/ డిసెంబర్ 16( ప్రజాజ్యోతి) :** సిపిఐ అనుబంధ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి బ్రహ్మం ఆరోగ్యం వల్ల



విజయవాడలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా సోమవారం సిపిఐ 21 ఫీట్ శాఖ నేతలు వెళ్లి పరామర్శించారు. ఏపూరి బ్రహ్మం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర సమితి సభ్యులు గుగులోత్ కృష్ణ, ఇల్లందు మండల సిపిఐ సహాయ కార్యదర్శి వడ్ల శ్రీనివాస్, 23వ వార్డు కౌన్సిలర్ మచ్చ రవీందర్, నాయకులు మంచాల వెంకటేశ్వర్లు, బొప్పిశెట్టి సత్యనారాయణ, గుడిపల్లి భాస్కర్, బంటు యాదగి, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం, క్రీడా స్ఫూర్తితో సాగాలి

**పాల్వంచ/ డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):** క్రీడల్లో గెలుపు ఓటములు సహజం, క్రీడా స్ఫూర్తితో సాగాలని, తిరిగి విజయం కోసం ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ అన్నారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్,ఎస్పీ రోహిత్ రాజ్ జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించారు. కొత్తగూడెంలో సి.ఎం. కప్ జిల్లా స్థాయి క్రీడల ప్రారంభోత్సవానికి ఎస్పీ రోహిత్ రాజ్ లతో పాటు కొత్వాల హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కప్ - 2024 జిల్లా స్థాయి క్రీడలు నేటి నుండి 20 తేది వరకు కొనసాగనున్నాయని తెలిపారు. మానవ జీవితంలో క్రీడలు ఎంతో అవసరమనీ, శరీర ధృఢత్వానికి మానసికోల్లాసానికి ఎంతగానో ఉపకరిస్తాయని కొత్వాల అన్నారు. క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసి,వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేలా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్, ఎస్. పి.రోహిత్ రాజ్ ఎంతగానో



ప్రోత్సహిస్తున్నారని, వారు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ ఎం.పరంధామరెడ్డి, ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి.యుగంధర్ రెడ్డి,కె. మహిధర్,వై. వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, జిల్లా కు చెందిన ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే మెచ్చా...

**దమ్మపేట/ డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని తొట్టిపంపు పంచాయితీ తాటి మల్లమ్మ గుంపు గ్రామస్థుడైన తాటి కన్నారావు అనారోగ్యానికి గురై ఇటీవల కన్నుమూసారు. సోమవారం కన్నారావు దశ దిన కార్యక్రమానికి బీఆర్ఎస్



నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరయ్యారు. అనంతరం చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి తీవ్ర సానుభూతిని ప్రకటించారు. మెచ్చా, వారి కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమం లో తొట్టిపంపు మాజీ సర్పంచ్ దారా నరసింహారావు, వడ్లగూడెం మాజీ సర్పంచ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిఎంకు ఘన సన్మానం

**ఇల్లందు/ డిసెంబర్ 16 ( ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన వీసం



కృష్ణయ్యను సోమవారం పిఎస్ఆర్ యువసేన ఉమ్మడి జిల్లా నాయకుడు ఆవునూరి గణేష్ ఆధ్వర్యంలో పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు భవిష్యత్ కోసం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, పిఎస్ఆర్ సభ్యులు అశోక్, రామకృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

## నిరాధారమైన వార్తలు రాయడం సరికాదు

**బ్లాక్ మెయిల్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.**
**సింగరేణి తహసిల్దార్ సంపత్ కుమార్.**

**కారేపల్లి, డిసెంబర్ 16, ప్రజా జ్యోతి:** నిరాధారమైన వార్తలు రాసి అధికారుల మనోభావాలను దెబ్బతీయాలనుకోవడం సరికాదని సింగరేణి తాసిల్దార్ఎస్. సంపత్ కుమా ర్ అన్నారు. గత రెండు రోజుల నుంచి కొన్ని సోషల్ మీడియా పత్రికల్లో వస్తున్న నిరాధారమైన వార్తలను ఖండిస్తూ తహసిల్దార్ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సింగరేణి తాసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మికి సంబంధించి ఎటువంటి పొరపాట్లు జరగలేదు. జరగని వాటిని జరిగినట్లుగా చిత్రీకరించి బ్లాక్ మెయిల్ కి పాల్పడటం సరికాదన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా వార్తలు రాసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఏ ప్రభుత్వ పథకమైన వివిధ దశలో పరిశీలన జరిగిన తర్వాతనే తమ వద్దకు వస్తాయని, నిబంధనల మేరకు ఉన్న వాటిని ఫార్వర్డ్ చేస్తామని తెలిపారు. తాసిల్దార్ కార్యాలయం పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న వారి పై చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని పేర్కొన్నారు.

## రైల్వే స్టేషన్ ను సందర్శించిన సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్

### రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని రాజీవ్ పార్క్ వద్ద వాకార్స్, ప్రజలకు కోసం దారి సౌకర్యం కల్పించాలి

### సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస రెడ్డి

**లక్ష్మీదేవిపల్లి / డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** సికింద్రాబాద్ డివిజన్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ గా నామినేటెడ్ అయిన వై. శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం రైల్వే స్టేషన్ ని సోమవారం సందర్శించి అధికారులతో పలు అంశాల పై చర్చించారు. రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించి మాట్లాడారు. కొత్తగూడెం నుండి పుణ్యక్షేత్రమైన తిరుపతికి ప్రత్యేక స్పెషల్ ట్రైన్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. మణుగూరు నుండి డోర్నకల్ వరకు మంజూరైన డబుల్ రైల్వే ట్రాక్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నరు. కొత్తగూడెం నుండి బలార్షా వరకు వెళ్లే సింగరేణి ట్రైన్ లో కూర్చోవడానికి సీట్లు,టాయిలెట్స్ తదితర సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని తక్షణం పుష్పుల్ ట్రైన్ మార్చి పాత ట్రైన్ ని ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కొత్తగూడెం నడి ఒడ్డులో ఉన్న రాజీవ్ పార్క్, ప్రగతి మైదాన్ కు వెళ్లే వాకర్సు ప్రజల కోసం దారి సౌకర్యం కల్పించాలని రైల్వే అధికారులను కోరారు. భద్రాచలం రైల్వే లైన్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని కొత్తగూడెం కేంద్రంగా కొవ్వూరు రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏరియా ఆఫీసర్ మీనా మాట్లాడుతూ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ గా నామినేట్ అయిన వై. శ్రీనివాస రెడ్డి ని రైల్వే అధికారులు



యూనియన్ నాయకులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆఫీసర్ మీనా, ఏరియా ఇన్స్పెక్టర్ పాషా, స్టేషన్ సివిల్ ఇంజనీర్ జావేద్, సికింద్రాబాద్ డివిజన్ యూనియన్ ప్రెసిడెంట్ కాజా బాబా తో పాటు కాంగ్రెస్ నాయకులు బాల ప్రసాద్ రాజేష్, శ్యామ్, మాజీ స్టేషన్ మాస్టర్ చలం, నాయకులు రామారావు రవితేజ, సైదులు, శ్రీనివాస్, వెంకటేష్, సత్యనారాయణ ,శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి అయిన మోటార్ రంగాన్ని కాపాడుకుందాం

### పాయంవెంకన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**టేకులపల్లి/ డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్, రిజిస్ట్రేషన్ నంబర్, బి 2540, టియుసిఐ అనుబంధం రాష్ట్ర 2 జరిమానులతో పాటు జైలు శిక్షలు కూడా విధిస్తున్నారు డ్రైవర్లను ఖూనీకోరులుగా మార్చి జైల్లో నిర్బంధించే విధంగా చట్టం రూపొందించారు. రాష్ట్రంలో పది సంవత్సరాల కేసీఆర్



వ, మహాసభను జయప్రదం చేయాలని మహాసభకు ముద్రించిన ప్రచార వాల్ పోస్టర్లను టేకులపల్లి సెంటర్లో సోమవారం ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం టేకులపల్లి లో జరగాల్సిన ఆటో మోటార్ నిర్మాణ జనరల్ బాడీని వాయిదా వేయడం జరిగిందన్నారు. నేడు రాష్ట్రంలో లక్షలాదిమంది ఆటో మోటార్ కార్మికులు ప్రభుత్వంమీద ఆధారపడకుండా స్వయం ఉపాధితో జీవిస్తున్నారు. వీరికి ఎటువంటి ప్రభుత్వ సహాయం అందడం లేదు. పైగా పన్నుల రూపాన ప్రభుత్వానికి వందలకోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం మాత్రం రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లే కారణమని జరిమానాల రూపంలో వందల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు. జై జవాన్ జై కిసాన్ జై డ్రైవర్ అన్న ప్రకటించాల్సింది పోయి, కేంద్ర ప్రభుత్వం 2019 మోటర్, రవాణా సవరణ చట్టం తెచ్చింది. ఈ సవరణ చట్టంలో 200 సెక్షన్లో ఏర్పాటు చేశారు. భారీ జరిమానాలు విధించే విధంగా రూపొందించారు. ప్రభుత్వం మోటార్ కార్మికులకు ఒరిగిపెట్టింది ఏమీ లేదు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలుచేయడానికి కాలయాపన చేస్తున్నది. ఎన్నికల మేనిఫెస్టోలో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఇస్తామని హామీని ఇచ్చారు. కానీ నేటికీ సంవత్సరకాలం అవుతున్న అమలుకు నోచుకోవడంలేదు. ఈ తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రెండో మహాసభను ఈనెల 22న హైదరాబాదులో జరుపుకుంటున్నది. ఈ మహాసభలో కాంగ్రెస్ ఇచ్చిన, ఆటో డ్రైవర్లకు, లారీ తదితర డ్రైవర్లకు ఇచ్చిన హామీలపై పోరాడేందుకు పోరాట కర్తవ్యాలను రూపొందించుకొనుటకు, ఆటో, లారీ, డీసీఎం , ట్రాలీ, టాక్సీ, మ్యాజిక్ తదితర రంగాల డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్, జి మదార్, జె రవీందర్, బి లింగ, బి రఘు, ఎస్ శ్రీను, ఏ శంకర్, టి శ్యామ్, రవితేజ, పి కృష్ణ, డి రాజేష్, సిహెచ్ సునీల్ పాల్గొన్నారు .

## ఇల్లందు ఏరియాలో ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ పర్యటన

**ఇల్లందు/ డిసెంబర్ 16 ( ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జెకె కాలనీలో గల సింగరేణి హైస్కూల్ లో సోమవారం ఎడ్యుకేషన్ సొసైటీ

చేయడం జరిగిందని, దీనికి డా. దివెల్లిడి నరసింహ స్వామి సమన్వయ కర్తగా నియమించడం జరిగిందన్నారు. సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ఎంసి అగ్రికేట్ కోసం కొన్ని





సెక్రటరీ గుండా శ్రీనివాస్ సందర్శించారు. స్కూల్ లోని తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాలయాలు పవిత్ర దేవాలయాలని సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్ చూపెట్టిన మార్గదర్శకంలో కుటుంబ స్ఫూర్తితో సింగరేణి విద్యాసంస్థలు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా తీర్చిదిద్దాలని, దానికి సంబంధించిన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ కళాశాలలో ఎంపీటీసీఎల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎంపిటిసి అనేది దేశంలో అతి పెద్ద విద్యా విధానాన్ని విద్యార్థులకు అభ్యసించడం కోసం ఏర్పాటు

విషయాలపై సిబ్బందితో చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. సెక్యూరిటీగా చార్జి తీసుకున్నప్పటినుంచి ప్రతి ఒక్క విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీలు చేసి ప్రధానోపాధ్యాయులు, బోధన బోధనేతర సిబ్బందికి సూచనలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఇల్లందు ఏరియా జిఎం వీసం కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు విష్ణు ప్రియ, నరసమ్మ, రవీందర్, బొద్దుల శ్రీనివాసరావు, ఏ. శ్రీనివాసరావు, పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ధనుర్మాస వ్రతం ప్రారంభం

**సత్తుపల్లి డిసెంబర్16 ప్రజా జ్యోతి.** ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఉపన్యాస రత్న,శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి ఆధ్వర్యంలో మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో ,శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం, బేతుపల్లి శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో, ధనుర్మాస వ్రత ప్రయుక్త



శ్రీకృష్ణ దీక్ష సోమవారం ప్రారంభించారు. సుమారుగా 80 మంది దీక్ష స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,శ్రీకృష్ణ పరమాత్మ జగద్గురు అని, లోకంలో మనిషి ఈ సంసార బంధం నుంచి విముక్తుడు కావడానికి,మార్గాన్ని చూపిన టువంటి ఏకైక దేవుడు శ్రీకృష్ణుడని, ఎక్కడైనా ఒకడు బాధపడుతుంటే ఓదార్చేవాడు దొరకడం కష్టమని,కానీ కృష్ణుడు నువ్వు ఏడవకు నా మీద బాధ్యత వదిలిపెడితే నీ భారాన్ని కూడా నేను మోస్తా, నీ బాగోగులు నేను చూస్తా అని భగవద్గీతలో స్పష్టంగా చెప్పాడని,అట్లా ఈ లోకంలోని జీవుల కోసం ఆరాటపడేటువంటి దైవం శ్రీకృష్ణ పరమాత్మ అని ఆ పరమాత్మకు ఇష్టమైనటువంటి మాసం ఈ మార్గశీర్ష మాసం అని ఆయనకిష్టమైనటువంటి మాసంలో మనిషి మంచి మార్గం వైపు నడవడం, ఎట్లాగో ఆచరించి చూపించినటువంటి తల్లి గోదాదేవి అని అన్నారు.ఆమె చూపిన మార్గం ఈ ధనుర్మాసం అని, ఈ రెండు కలిపి ధనుర్మాస వ్రత సహిత శ్రీకృష్ణ దీక్ష శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి గారు ప్రారంభం చేశారని ఆయన తెలిపారు. ఇంకా 5 రోజుల వరకు ధనుర్మాస మాల ప్రారంభం చేసుకోవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ధర్మకర్త శ్రీ మందపాటి కేశవరెడ్డి, నున్న రాంబాబు, గజేంద్రరావు, ఎల్లయ్య, ఒగ్గు పుల్లారెడ్డి భీమిరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటరామిరెడ్డి,వసంత లక్ష్మి,గొర్ల శ్రీనివాసరెడ్డి,కృష్ణ స్వామి, రామారావు, శ్రీను, భక్తులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డ తండాలో అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**పాలేరు డిసెంబర్16 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో పరిధిలోని ఎర్రగడ్డ తండా గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ



మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషి తో మంజూరైన ఎన్నారై ఈజీఎస్ అంతర్గత సీసీ రోడ్లకు 25 లక్షల రూపాయలతో మంజూరైన సిసి రోడ్లకు సోమవారం కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, బానోతు రామ్ కుమార్ ,జర్పుల శ్రీనివాస్ నాయక్, మాదాసు ఉపేందర్, నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వూరు కుటుంబానికి కూసంపూడి నివాళి

**సత్తుపల్లి డిసెంబర్16 ప్రజా జ్యోతి.** పట్టణంలోని 17వ వార్డు లో గల కొవ్వూరు పెద్ద గోపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. సోమవారం ఆయన దిశ దినకర్మ కావడంతో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ వారి స్వగృహానికి వెళ్లి,ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మరికంటి శ్రీనివాసరావు, కోట సత్యనారాయణ, మిద్దె శ్రీను,రామారాము తదితరులున్నారు.



## ప్రేక్షకుల ప్రాణాలు అంటే అంత అలుసా!

**థియేటర్లలోని క్యాంటిన్ లలో తినుబండారాల తయారి తేదీ ఎక్కడ?**
**20 రోజుల కాలపరిమితి అని ముద్రణ!**
**ఆ తినుబండారాలు నాణ్యతయేనా?**
**కొన్ని సందర్భాల్లో దుర్వాసన వస్తున్న వైనం?**
**పట్టించుకొని క్యాంటీన్ నిర్వహకులు!**
**జిల్లా అధికారులు జర దృష్టి సారించరూ!**

**ఇల్లందు/ డిసెంబర్ 16 ( ప్రజాజ్యోతి) :** థియేటర్ కు కుటుంబంతో కలిసి ఆహ్లాదం కోసం సినిమాకు వెళ్తే అనారోగ్య పాలయ్యే ప్రమాదం లేకపోలేదు. సాధారణంగా ఎక్కడైనా సినిమా థియేటర్ లలోని క్యాంటీన్ లలో సినిమా చూసేందుకు వచ్చే ప్రేక్షకుల కోసం తినుబండారాలను విక్రయిస్తూ ఉ ంటారు. ఆ తినుబండారాలు ఎప్పుడు తయారయ్యాయో వాటిని ప్యాక్ చేసే దానిలో తప్పనిసరిగా పొందుపరిచి ఉండాలనే నిబంధనలు ఉన్నాయి. కానీ థియేటర్లో నుండి క్యాంటీన్ నిర్వహకులు విక్రయాలు జరిపే తినుబండారాల ప్యాకింగ్ లో ఎలాంటి తయారుచేసిన తేదీ పొందుపరచకపోవడం విశేషం. దీంతో ప్రేక్షకుల ప్రాణాలు అంటే అంత అలుసా అని సినిమాలు వీక్షించేందుకు వచ్చిన ప్రేక్షకులు ప్రశ్నిస్తున్నారు. పైగా ఆ తినుబండారాల తయారీ తేదీ పొందుపరచకపోవడంతో పాటు 20 రోజుల కాలపరిమితి అని ముద్రించడం ఏమిటో అర్థం కాని



పరిస్థితి నెలకొంది. అసలు ఆ తినుబండారాలు ఎప్పుడు తయారు చేశారో తెలియకుండా 20 రోజుల కాలపరిమితి అని ముద్రించడం ఏమిటని క్యాంటీన్ నిర్వహకులను ప్రేక్షకులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇలా క్యాంటీన్ నిర్వహకులు ఇష్టానుసారంగా అసలు ఆ తినుబండారాలు నాణ్యతయేనా అనే ఆరోపణలు ఉ న్నాయి. అంతేకాకుండా కొన్ని సందర్భాలలో ఆ




తినుబండారాలు చాలా రోజుల పాటు నిల్వ ఉ ంచడంతో దుర్వాసన వచ్చిన సంఘటనలు అనేకం. తినుబండారాల నుంచి దుర్వాసన వస్తుందని సదరు క్యాంటీన్ నిర్వహకుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ వారు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ప్రేక్షకులు పేర్కొంటున్నారు. సినిమా థియేటర్ కు వచ్చే ప్రేక్షకులకు పూర్తి నాణ్యతతో కూడిన తినుబండారాలను విక్రయించకుండా అందులో తయారైన తేదీని పొందుపరచకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రేక్షకులకు ఏమి జరిగితే మాకేంటి మా క్యాంటీన్లో ఉన్న తినుబండారాలు మాత్రం అమ్మితే చాలు అన్న విధంగా క్యాంటీన్ నిర్వహకులు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు చొరవ చూపి సినిమా థియేటర్లలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా తినుబండావురాల విక్రయాలపై దిష్టిసారించి, ప్రేక్షకుల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రేక్షకులు కోరుతున్నారు. ఈ విషయంపై జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్ ను వివరణ కోరగా జిల్లావ్యాప్తంగా అన్ని సినిమా థియేటర్లలోని క్యాంటీన్లలో ఇదే తంతు కొనసాగుతుందని తమ దృష్టికి వచ్చిందన్నారు. త్వరలోనే జిల్లావ్యాప్తంగా ఉన్న సినిమా థియేటర్లలో తనిఖీలు నిర్వహించి తినుబండారాలు కాలం చెల్లిన, తయారు తేదీ పొందుపరచని క్యాంటీన్ నిర్వహకులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# కరెంట్ షాక్‌తో గేదె మృతి

అల్లాదుర్గం డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం.. ట్రాన్స్ఫారం పరిసరాల్లో కరెంట్ వైరు తెగిపడి షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. బాధితుని కథనం ప్రకారం అల్లాదుర్గం గ్రామానికి చెందిన మేకల కాడి మల్లయ్య తన గేదెలను తోలుకొని మేత



మేపడానికి అల్లాదుర్గం శివారులోని రేణుక మాత దేవాలయం సమీపంలో మేత మేపి సాయంకాలం తిరిగి వస్తుండగా ట్రాన్స్ఫారం పరిసరాలలో విద్యుత్ వైరు తెగి పడడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితుడు కన్నీరు మున్నీరయ్యారు. గుడి దగ్గరకు వచ్చే భక్తులు ఎవరూ ఆ సమయంలో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.గేదె పాలు అమ్ముకొని జీవిస్తున్న తనకు తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన చెందారు. సుమారు లక్ష విలువగల గేదె మృతి చెందడంతో ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తనకు న్యాయం చేయమని సంబంధిత అధికారులను విన్నవించిన పట్టించుకోవడంలేదని తనకు తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాడు.

## ఈనెల 20 నుండి ఎస్బిఐ మెగా ప్రాపర్టీ షో

ప్రజాజ్యోతి, హైదరాబాద్ :

గృహ రుణాలలో మార్కెట్ లీడర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైటెక్స్‌లో డిసెంబర్ 20 నుండి 22 వరకు మెగా ప్రాపర్టీ ఎక్స్‌పోను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా 22.500 కి పైగా శాఖలతో తన ఉనికిని కలిగి రూ. 7.95 ట్రిలియన్ మార్కును







అధిగమించిందిని వివరించారు. హైదరాబాద్ సర్కిల్ రూ. సంవత్సరంలో 10.000 కోట్ల హౌసింగ్ లోన్ పంపిణీలు, గృహ రుణాల ప్రాసెసింగ్ మరియు మంజూరు కోసం తెలంగాణ రాష్ట్రం అంతటా బ్యాంక్ 27 ప్రత్యేక గృహ రుణ కేంద్రాలను కలిగి ఉందని పేర్కొన్నారు. బ్యాంక్ యోనో యాప్‌లో వివిధ డిజిటల్ ఎనేబుల్‌లను ఏర్పాటు చేసిందని దీని ద్వారా కస్టమర్‌లు బ్యాంక్ శాఖను సందర్శించకుండానే హోమ్ లోన్‌లను దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. బ్యాంక్ బలమైన సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫారమ్‌ను కలిగి ఉందని మరియు కస్టమర్ల సౌలభ్యం కోసం దాని సోర్సింగ్, పూచీకత్తు మరియు డాక్యుమెంటేషన్ ప్రక్రియలను డిజిటలైజ్ చేసిందని వివరించారు.. ఈ మెగా ప్రాపర్టీ ఎక్స్‌పోలో, హైదరాబాద్ నగరంలోని 50 మందికి పైగా పెద్ద బిల్డర్లు తమ కొనసాగుతున్న మరియు రాబోయే ప్రాజెక్ట్‌లను ప్రదర్శిస్తారు. ఈ ప్రాపర్టీ షోలో తమ ఇంటిని బుక్ చేసుకునే వారికి ప్రాసెసింగ్ ఫీజు మరియు వడ్డీ రేట్లలో రాయితీలు అందించబడతాయని అన్నారు. హైదరాబాద్‌లో ప్రాపర్టీని కొనుగోలు చేయాలనే ఆసక్తి ఉన్న వ్యక్తులు ప్రాపర్టీ ఎక్స్‌పోను సందర్శించి, వారి డ్రీమ్ హోమ్‌ను ఎంచుకుని, ప్రాపర్టీ షోను గ్రాండ్‌గా విజయవంతం చేయాలని కోరారు.

## రాయల్ బ్రిటిష్ స్టైల్ థీమ్‌తో కె పార్టీ ఫ్యాషన్ షో

- లయన్ కిరణ్ ఆధ్వర్యంలో బ్రిటిష్ థీమ్‌తో కె పార్టీ
- ఫ్యాషన్, గ్లామర్, ఎలిగెన్స్‌తో మెరిసిన ప్రత్యేక వేడుక

బంజారాహిల్స్, డిసెంబర్16(ప్రజాజ్యోతి) :

హైదరాబాదులో ప్రతి సంవత్సరం కొత్త కొత్త థీమ్ లతో జరుగుతున్న కె స్టైల్ పార్టీ ఈ సంవత్సరం కూడా అత్యంత ఆసక్తికరంగా కె పార్టీ ప్రియులకు తన కొత్త ఆలోచన తో లయన్ డాక్టర్ కిరణ్, సుచిరిండియా గ్రూప్ సీఈఓ, తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లకు బల్గేరియా గౌరవ కన్సల్, తన ప్రతిష్టాత్మక కె పార్టీని రాయల్ బ్రిటిష్ స్టైల్లో ఘనంగా నిర్వహించారు. ఈ అద్భుత వేడుక, ఫ్యాషన్ షో తో పాటు సొగసుతో కూడిన వినోదాన్ని అందించారు. అతని అనుపమమైన శైలి, ఆకర్షణీయమైన వ్యక్తిత్వానికి ప్రసిద్ధుడైన డాక్టర్ కిరణ్, తన కీర్తి దృక్పథం ఎందుకు ప్రశంసనీయం అనే విషయాన్ని మరోసారి నిరూపించారని తెలిపారు. చాలా వినూత్నమగా ఆలోచించి సరికొత్త థీమ్ సర్‌ప్రైజ్‌లు ఈ ఈవెంట్‌ను మరిచిపోలేని ఓ గొప్ప అనుభవంగా మార్చాయని నిర్వాహకులు పేర్కొన్నారు. కె పార్టీ, మరోసారి హైదరాబాద్ లో హార్ట్ టాపిక్ గా నిలిచిందని, వచ్చే సంవత్సరం కె పార్టీ మరో ఎడిషన్ కోసం ఆసక్తి ఇప్పటికే ఏర్పాట్లు మొదలైయ్యాయని పేర్కొన్నారు. తన సృజనాత్మకత, వినూత్నతకు ప్రసిద్ధుడైన లయన్ కిరణ్, మరొక విశిష్టమైన, ఉత్సాహభరితమైన థీమ్‌తో తన ఆహ్వానితులను ఆకట్టుకోవడంలో ఎపుడు కొత్త గా ఉంటుంది. వచ్చే సంవత్సరంలో లయన్ కిరణ్ తన విశిష్టమైన పార్టీ ప్రియుల కోసం మరో వినూత్న ఆలోచనలు తీసుకువస్తారో తెలుసుకోవడానికి మరింత ఆసక్తిగా ఉండాలని పేర్కొన్నారు.




# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాజ్యోతి, హైదరాబాద్ :

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా రామగళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మల్లం శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలిగా వేముల పుష్పలత, సంయుక్త కార్యదర్శిగా దీపక్ కులకర్ణి, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధిగా రాసునూరి లక్ష్మణ్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్‌టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన




సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులుగా ఎన్నికైన రామగళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మల్లం శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలుగా వేముల పుష్పలత, సంయుక్త కార్యదర్శిగా దీపక్ కులకర్ణి, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధిగా రాసునూరి లక్ష్మణ్ లు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబంధించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్చందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం



రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వర పరిష్కారానికి చర్యలు



తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఖమ్మం మదీన మసీదు అధ్యక్షుడు ఎం.డి. హకీం ముస్తఫా నగర్ ఏరియాలోని మైనారిటీలకు ఖబరస్తాన్ ఏర్పాటుకు భూమి కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన చింతలపాటి చెన్నారావ్ మన ఊరు మన బడి పథకం క్రింద తల్లాడ మండలం కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 45 లక్షల విలువ గల పనులు చేశానని, అందులో 10 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, త్వరగా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా



విద్యా శాఖ అధికారికు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామానికి చెందిన కృష్ణవేణి వల్లభి గ్రామం నందు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పోస్ట్ ఖాళీ అయినందున ఎస్టి కులస్తురాలైన తనకు అవకాశం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తల్లాడ గ్రామానికి చెందిన ఈలప్రోలు అంజలి ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లాలో కేకే హాస్పటల్ ప్రారంభం

### 43 వ వార్డ్ కౌన్సిలర్ నామ అరుణ.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):

సూర్యాపేట జిల్లాలో కేకే జనరల్ ఈ.ఎన్.టి. నూతన హాస్పిటల్ ప్రారంభం.ఈ సందర్భంగా డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ సత్తుపల్లిలో మొదటి బ్రాంచ్ సూర్యాపేటలో రెండవ బ్రాంచ్ ఏర్పాటు చేయడం హర్షనియమని అన్నారు.సూర్యాపేట సిద్ధార్థ స్కూల్లో చదువుకొని నేను చదువుకున్న స్కూల్ దగ్గరలో నా హాస్పటల్ నిర్మించాలని





అనుకుని నా కల నెరవేరినందుకు సంతోషంగా ఉందని తెలియజేశారు.సూర్యాపేట పట్టణ ప్రజలకు ఎం.డి మరియు ఈ.ఎన్.టి. సేవలు నేటి నుండి వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా సూర్యాపేట పరిసర ప్రాంతాలకు తెలియజేశారు.స్థానిక 43 వ వార్డు కౌన్సిలర్ నామ అరుణ మాట్లాడుతూ మా వార్డులో హాస్పటల్ ప్రారంభించడం అభినందనీయమని పేద ప్రజలకు తక్కువ ధరలకు వైద్య సేవలు అందించే విధంగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కోడిదల కార్తీక్,డాక్టర్ ప్రసిద్దిన్,ఈ ఎన్ టి డాక్టర్,కుంచం రాములు,కుంచం ముత్యాలమ్మ, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 5నుంచి ఇంటర్ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

పరీక్షను ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు జనవరి 1న, సెకండియర్ విద్యార్థులకు ఫిబ్రవరి 1న నిర్వహించనున్నారు. రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు ఒకేసారి ఈ పరీక్షను నిర్వహిస్తారు.ఇంటర్ రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 3, 2025 నుంచి ఫిబ్రవరి 22, 2025 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. రెండు సెషన్లలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల టైమ్ టేబుల్ విడుదలైంది. మార్చి 1నుంచి ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా ప్రకటించారు. ఇంటర్మీడియట్ రెగ్యులర్,ఒకేషనల్ విద్యార్థులకు మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు 9 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతాయి.

తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఇదే..

ఫస్ట్ ఇయర్ పరీక్షల తేదీలు ఇవే

05-03-2025 - పార్ట్-2 సెకండ్ ల్యాంగ్వేజ్

07-03-2025 - పార్ట్-1 ఇంగ్లీష్ పేపర్

11-03-2025 - మాథ్స్ పేపర్ 1%ూ%, బోటని పపెర్-1 , పొలిటికల్ సైన్స్ పేపర్-1

13-03-2025 - మ్యాథ్స్ పేపర్ 1%దీ% , జూలాజి పేపర్ -1, హిస్టరీ పేపర్-1

17-03-2025 - ఫిజిక్స్ , ఎకనామిక్స్

19-03-2025 - కెమిస్ట్రీ , కామర్స్

సెకెండ్ ఇయర్ పరీక్షల తేదీలు ఇవే

06-03-2025 - పార్ట్-2 సెకండ్ ల్యాంగ్వేజ్

10- 03-2025 - పార్ట్-1 ఇంగ్లీష్

12-03-2025 - మాథ్స్ పేపర్ 2%ూ%, బోటని , పొలిటికల్ సైన్స్

15-03-2025 - మ్యాథ్స్ పేపర్ 2%దీ% , జూలాజి, హిస్టరీ

18-03-2025 - ఫిజిక్స్ , ఎకనామిక్స్

20-03-2025 - కెమిస్ట్రీ , కామర్స్

## నేడు లోక్‌సభ ముందుకు

# జమిలి బిల్లు

మొదటిపేజీ తరువాయి..

బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. ఈ క్రమంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. ఎట్టకేలకు పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం లోక్‌సభ లో ప్రవేశపెట్టనుంది. జమిలి ఎన్నికల నిర్వహణపై అనేక అనుమానాలు నెలకొన్నవేళ దీనిపై విస్తృత సంప్రదింపుల కోసం బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (ఏఖఅ)కి పంపించాలని స్పీకర్ ఓం బిర్లాను కేంద్రమంత్రి అభ్యర్థించనున్నారు. అనంతరం దీనిపై ప్యానెల్ కమిటీ ఏర్పాటుకు సభ్యులను ప్రతిపాదించాలని సభాపతి పార్టీలను కోరనున్నారు. సాయంత్రానికి కమిటీ సభ్యులను ప్రకటించే అవకాశం ఉంది. పార్లమెంట్‌లో పార్టీల సంఖ్యాబలం ఆధారంగా కమిటీలో వారికి చోటు దక్కుతుంది. అంటే అతిపెద్ద పార్టీ అయిన భాజపా నుంచి ఒక ఎంపీ కమిటీ ఛైర్మన్‌గా ఉంటారు. తొలుత ఈ ప్రతిపాదిత కమిటీకి 90 రోజుల సమయం కేటాయిస్తారు. అవసరాన్ని బట్టి ఆ తర్వాత దాన్ని పొడిగిస్తారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో జమిలి ప్రణాళికకు ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులను కేంద్ర కేబినెట్ ఈనెల 12న ఆమోదించింది. వీటిని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే లోక్‌సభ ముందుకుతీసుకురావాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది. ప్రస్తుత శీతాకాల సమావేశాలు ఈనెల 20తో ముగియనున్నాయి.

## రాజ్యాంగ పరిక్షణకు తీసుకున్న చర్యలేవీ?

మొదటిపేజీ తరువాయి..

మాకు పాఠాలు చెబుతున్నారు. అవాస్తవాలతో దేశాన్ని తప్పుదోవపట్టిస్తున్నారు. గోబెల్స్ కంటే కూడా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఆహార భద్రత చట్టం కొవిడ్ సమయంలో పేదలను ఆదుకొంది. రాజ్యాంగం బలోపేతానికి ప్రధాని ఏం చర్యలు తీసుకున్నారు? ఏం సాధించామో ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి' అన్నారు. 'మనుస్మృతి ఆధారంగా లేదని రాజ్యాంగాన్ని ఆరెస్సెస్ వ్యతిరేకించింది. రాజ్యాంగాన్ని, జాతీయ జెండాను వారు అంగీకరించలేదు. 2002 జనవరి 26న తొలిసారి ఆరెస్సెస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎగురవేయాల్సిన తప్పనిపరిస్థితి ఎదురైంది. ప్రధాని నరేంద్ర మోదీ అవాస్తవాలు చెబుతున్నారు. ప్రజలకు రూ.15లక్షలు చొప్పున వేస్తానని అవాస్తవాలు చెప్పారు. రాజ్యాంగాన్ని బలోపేతం చేసేందుకు గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేశారు? 1971లో పాకిస్థాన్‌ను భారత్ ఓడించి తూర్పుపాకిస్థాన్‌కు (నేటి బంగ్లాదేశ్) విముక్తి కల్పించిన రోజు (డిసెంబర్ 16న)ను విజయ్ దివస్‌గా చేసుకొంటున్నాం. బంగ్లాదేశ్‌లో మైనార్టీలను ఆదుకోవడంలో ఇందిరా గాంధీని భాజపా నేతలు స్ఫూర్తిగా తీసుకోవాలి' అని సూచించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యసభలో చర్చ మొదలయ్యింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే సోమవారం సభలో ప్రసంగిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'అమిత్ షా పెద్ద వాషింగ్ మిషన్ కొన్నాడు. ఆ మెషిన్‌లోకి ఎవరెళ్లినా.. వారు పరిశుద్ధులై బయటకొస్తారు' అని ఎద్దేవా చేశారు.

## హైదరాబాద్‌లో పడిపోతున్న

# ఉష్ణోగ్రతలు

మొదటిపేజీ తరువాయి..

జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాంద్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహిర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట (జగిత్యాల) 7.3, కెరమెరి (ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.

## పురిటినొప్పులతో గ్రూప్-2 పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

పరీక్ష రాశారు. బల్మూరు మండలం బాణాల గ్రామానికి చెందిన రేవతి నాగర్ కర్నూల్ పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రూప్-2 పరీక్ష రాసేందుకు వెళ్లారు. పరీక్ష రాస్తున్న సమయంలోనే ఆమెకు పురిటి నొప్పులు వచ్చాయి. అప్రమత్తమైన పరీక్ష నిర్వహణ సిబ్బంది.. ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. అందుకు ఆమె అంగీకరించలేదు. పరీక్ష రాస్తానని చెప్పారు. ఆమె కాన్పు తేదీ ఇవాళే కావడంతో అందరూ కాస్త ఆందోళనకు గురయ్యారు. అయినా, ఆమె పట్టు వదలకుండా పరీక్ష రాస్తానని చెప్పడంతో.. అధికారులు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ సంతోష్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం.. పరీక్ష కేంద్రంలో 108 అత్యవసర వాహనాన్ని అందుబాటులో ఉంచారు. ప్రత్యేక వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఆమెకు ఎప్పుడు తీవ్ర నొప్పులు వచ్చినా.. ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు అన్నీ సిద్ధంగా ఉంచారు. రేవతి భర్త, ఆమె తల్లి అందుబాటులో ఉన్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967